7-7Pg1exHMNWJQE.qxd:7-7Pg1exHMNWJQE.qxd 01/01/01 8:02 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 158 పేజీలు: 10+2 వెల: 8.00


## తుపాకితో కాల్చుకొని అగ్నివీర్ ఆత్మహత్య

5లో

## పిడుగుల వాన.. 24 గంటల్లో 9 మంది మృతి

# విభజన సమస్యలపై 3 కమిటీలు

- అధికారులతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీ
- రెండు దశల తర్వాత అవసరమైతే సిఎంల చర్చలు
- డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికోసం అదనపు డిజిలతో సమన్వయ కమిటీ
- చంద్రబాబు, రేవంత్ బృందం మధ్య గంటన్నర పైగా సాగిన చర్చలు
- మీడియాకు వివరాలు వెల్లడించిన భట్టి విక్రమార్క, సత్య ప్రసాద్



శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సమావేశమైన సిఎంలు చంద్రబాబు, రేవంత్, ఎపి మంత్రి అనగాని సత్యప్రసాద్

## హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి: చంద్రబాబు

## ఉన్న స్థిరాస్తులన్నీ తెలంగాణవే: రేవంత్

## ఐదు గ్రామాలపై ఎపి సానుకూల స్పందన!

## ఆసక్తికరంగా సాగిన ఎపి, తెలంగాణ సిఎంల సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమా వేశం ఆసక్తికరంగా సాగింది. గంటా 45 నిమిషాల పాటు సాగింది. నిర్ణీత సమయం 6 గంటలకే సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశ ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా ప్రజాభవన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,సిఎస్ శాంతికుమారి,పలువురు ఐఎఎస్ అధికా రులు వరుసగా చేరుకున్నారు. ఆరు గంటల సమయానికి ఎపి సిఎం చంద్రబాబునాయుడు ప్రజాభవన్‌కు చేరుకోగానే సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి,తెలంగాణ మంత్రులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొకేలు అందజేసి నమస్కారాలు చెప్పి ప్రజాభవన్‌లోకి తీసుకెళ్లారు. సమావేశ మందిరంలో ఇరు ముఖ్యమంత్రులు ఒకరినొకరు శాలువలతో సత్కరించుకుని బహుమతులను >>2



మీడియాతో మాట్లాడుతున్న తెలంగాణ డి.సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ ఆసక్తికరంగా సాగింది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న విభజన అంశాల పరిష్కారం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి సమావేశం కావడం తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఆసక్తిని నెలకొల్పింది. శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో గంటా 45 నిమిషాలపాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. సిఎంల సమావేశం ముగిసిన అనంతరం తెలంగాణ,ఏపీ మంత్రులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహిం చారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అనేక అంశాలపై సిఎంల సమావేశంలో లోతుగా చర్చించినట్లు వెల్లడించారు. కమిటీల ద్వారా విభజన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలిపారు.'గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నాం. ఈ సమావేశంలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించి ఇరు రాష్ట్రాలకు చెందిన అపరిష్కృత అంశాలపై త్వరితగతిన చర్చించుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచనతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలకు ఈ సమావేశంలోనే పరిష్కారం లభిస్తుందని మేం ఆశించలేదు. కాకపోతే వీటికి పరిష్కార మార్గాలు చూపించడానికి విధానపరమైన వ్యవస్థలు ఏర్పాటుకు రెండు రాష్ట్రాల సిఎంలు సహా ప్రతినిధుల బృందాలు కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చామని తెలిపారు. ముందుగా రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం. ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల సిఎస్ స్థాయి అధికారులు,రాష్ట్రానికి ముగ్గురు ఉన్నతాధికారుల చొప్పున సభ్యులు ఉంటారని, ఈ కమిటీ మరో రెండు వారాల్లో సమావేశమై వారి >>2

## 23న కేంద్ర బడ్జెట్



### 22 నుంచి పార్లమెంటు సమావేశాలు ఆరంభం

**న్యూఢిల్లీ,జులై 6:** కొత్తప్రభుత్వం కొలువుదీరినవేళ ఎన్డీయే సర్కారు పూర్తికాలపు బడ్జెట్‌ప్రవేశపెట్టేం దుకు సిద్ధం అవుతోంది. బడ్జెట్ సమావేశాలు ఈనెల 22వ తేదీనుంచి ఆగస్టు 12వ తేదీవరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు ప్రకటించారు. 23వ తేదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడ తారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోడీ ప్రభుత్వంలో తొలి బడ్జెట్ వస్తోంది. గడచిన ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించారు. ఏప్రిల్ జూన్ మధ్యకాలంలో జరిగిన సమావేశా ల్లోనే ఈ బడ్జెట్ ఆమోదం పొందింది. కొత్త బడ్జెట్‌లో ఆర్థికలోటును తగ్గించడంపైనే ఫోకస్ పెట్టాలని ఈసందర్భంగా మంత్రికి ఆర్థికరంగ నిపుణులుసూచించారు.


ఉపాధికల్పన మరింత వృద్ధిసాధించేందుకువీలుగా ప్రభుత్వం అనేక కొత్త పాలసీలను కూడా తీసుకు వస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థికలోటు ఈ సారి బడ్జెట్‌లో మరింత తక్కువగానే ఉంటుందని తెలి పింది. మూలధన వ్యయం పెంచడం, ప్రైవేటు రంగ పెట్టుబడులనుప్రోత్సహించడంతోపాటు వినియోగరంగంలో వృద్ధిని నమోదుచేయాలని సూచించారు అలాగే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని కూడా కార్మిక ప్రత్యక్ష సంబంధం ఉన్న రంగాలకు విస్తరించేందుకు యోచిస్తోంది. టెక్స్ టైల్స్, లేబర్‌వంటి శాఖలకు పిఎల్‌ఐను వర్తింప చేయడంద్వారా ఉపాధి కల్పన మరింతపెరుగుతుం దని తెలుస్తోంది.

ఇప్పటికే ఆర్థికశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో వివిధశాఖల కార్యదర్శులు ఈసమావేశాల్లో తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, ఆర్థికసేవలు, కార్పొరేట్ వ్యవహారాలశాఖల కార్యదర్శులతోపాటు ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా బడ్జెట్ సమా వేశాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈసందర్భంగా పారిశ్రామిక సంఘాలు దేశీయ ఉత్పత్తి రంగానికి 15శాతం రాయితీతో కూడిన పన్నురేటును అమలు చేయాలని సిఫారసుచేసాయి. మేకిన్ ఇండియా కార్యాచరణను మరింత పటిష్టంచేసేందుకు పన్ను రాయితీలు పెంచాలనిసూచించారు.

# రహదారులకు మహర్దశ

## రూ. 25 వేల కోట్ల పెట్టుబడులతో రోడ్ల నిర్మాణం, అనుసంధానం

- అమరావతి-హైదరాబాద్ నడుమ ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే
- ముప్పవరం, అమరావతి మధ్య 90 కి.మీ. రహదారి నిర్మాణం
- అనుమతి ఇచ్చిన కేంద్రం: సిఎం చంద్రబాబు




**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అమరావతి ఔటరు రింగ్‌రోడ్డుతో సహా పలు కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సముఖ తను వ్యక్తం చేసింది. అమరావతి- హైదరాబాద్ మధ్య ఆరు వరసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి అనుమతినిచ్చింది.రాష్ట్రంలో ఔటం రింగ్ రోడ్డుతో సహా పలు కీలక రహదారుల ప్రాజె క్టులకు కేంద్రం అనుమతినిచ్చింది.ఈ అంశాలన్నిం టిపై సిఎం చంద్రబాబు నాయుడు కీలక సమాచారాన్ని తెలిపారు.ఈ సమాచారమంతా మీడియాకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యా లయం అధికార యంత్రాంగం వెల్లడించింది.ఎక్స్ వేదికలో చంద్రబాబు రోడ్లు ప్రాజెక్టులకు, రాష్ట్రంలోని అన్ని కీలక రహదారుల అనుమతి లభించిన విషయాన్ని వెల్లడించారు.

సిఎం చంద్ర బాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధాని నరేంద్రమోడీతో సహా పులువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అబి వృద్ధి సహకరించాలని కోరారు. ఈ క్రమంలోనే ఆయన పలు రహదారుల ప్రాజెక్టులను కేంద్రం ముందు ఉంచినట్లు వెల్లడించారు. జాతీయ రహదా రుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో జరిపిన చర్చల్లో ప్రభుత్వ ప్రతిపాదనలకు అనుమతి లభించింది. సిఎం చంద్రబాబు సమాచారాన్ని అనుసరించి అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్టును భూసేకరణ సహా మొత్తం రూ.20-25వేల కోట్లుకుపైగా నిర్మాణ వ్యయాన్ని భరించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు ప్రతి పాదనకు ఆమోదంతెలిపింది. అమరావతి, హైదరా బాద్ మధ్య మెరుగైన అనుసంధానం కోసం ఇప్పుడున్న జాతీయ రహదారికి ప్రత్యామ్నయంగా 60-70కిమీటర్లు దూరం తగ్గే విధంగా సిక్స్ లైన్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణా >>2



## రేపటి నుంచి ఉచిత ఇసుక

**ప్రభాతవార్త, జులై 6, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** రాష్ట్రంలో ఈ నెల 8వ తేది సోమవారం నుండి నూతన ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లలను ఆదేశించారు.విజయవాడ క్యాంపు కార్యాలయం నుండి ఆయన ఉచిత ఇసుక సరఫరా విధానంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు ఈ సమావేశానికి ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఎస్పీ డి.మేరీ ప్రశాంతి,పశ్చిమ జిల్లా నుండి కలెక్టర్ సి.నాగరాణి, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పాల్గొన్నారు. ఇసుక రీచ్‌లు రాష్ట్రంలో అధికంగా పశ్చిమ,ఏలూరు జిల్లాల్లోనే వున్నాయి.పశ్చిమలో ఆరు ఓపెన్ రీచ్‌లు కలవు ఆచంట మండలం కరుగోరుమిల్లి,కోడేరు,పెనుగొండ మండలంలో సిద్ధాంతం వన్ అండ్ టు నడిపూడి వన్ అండ్ టు ఉన్నాయని తెలిపారు. అబ్బిరాజుపాలెం, మాధ వాయపాలెం, యలమంచిలిలంక, దొడ్డిపట్ల, చించి నాడలో ఐదు డీసిలిటేషన్ పాయింట్లు వున్నాయి. పశ్చిమలో భీమవరం, ఉండి, >>2

# 'వైద్యం, ఆరోగ్యం' ప్రక్షాళన

## గత ప్రభుత్వ విధానాల కారణంగా ఈ రంగంలో పెరిగిన అలసత్వం

## వెంటనే గట్టి చర్యలు తీసుకుంటాం: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,జులై 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా వైద్యఆరోగ్యరంగాల్లో అలసత్వం నెలకుందని తెలిపారు.రోగుల సేవల పట్ల నిర్లక్ష్యం ప్రబలిందన్నారు. ఈ వ్యవస్థను ప్రక్షాళన చేసి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాధిస్తామని ఎపి వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.విజయవాడలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జరిగిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో ఆయన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మతో కలిసి పాల్గొన్నారు. యనమల కుదురులో ఆరోగ్య కేంద్రాన్ని (ఆయు ష్మాన్ సెంటర్) మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయవాడలో మీడియాతో సత్యకుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను నిలబెట్టే ఆస్పత్రులు నిజమైన దేవాలయాలు అన్నారు.అటువంటి దేవాలయాల పవిత్రను కాపాడే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి సహక రించిన వెలగపూడి ట్రస్ దాతృత్వం వెలకట్టలేనిద న్నారు. ఆరోగ్యరంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తామన్నారు.నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డయేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు దృష్టి సారించామని వివరించారు. గ్రామాల్లో కలు షిత నీటితో అతిసార కేసులు ప్రబలుతున్నాయ న్నారు. పరీక్షలు నిర్వహిస్తే 240 చోట్ల కలుషిత నీరు కారణమని తేలిందన్నారు, పరిసరాల పరి శుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాల న్నారు. ఏ నీరు పడితే అది తాగి పాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు.రాష్ట్రంలో గత అయిదేళ్ల ఆర్థిక విధ్వంసం అన్నిరంగాల్లో జరిగిందన్నారు.అన్ని మంత్రిత్వ శాఖలుఈ ఇబ్బందులను ఎదుర్కొంటు న్నాయన్నారు.వైద్యరంగంలో అనేక అక్ర మాలు, అవకతవకలు జరిగాయి. వీటిపై >>2

# మావోయిస్టు దళ కమాండర్ అరెస్టు

## పేలుడు సామాగ్రి స్వాధీనం

## ఓ సానుభూతి పరుని కూడా అరెస్టు చేసిన పోలీసులు

**చింతూరు జూన్ 6 ప్రభాతవార్త:** చింతూరు పోలీసులు సిపిఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన పిపిసియం దళకమాండర్ సోడి బామన్, జడ్డి నాగేశ్వరరావు అనే సానుభూతిపరుడిని శని వారం అరెస్టు చేసి,వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. చింతూరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఒయస్‌డి మాట్లాడుతూ స్పెషల్‌పార్టీ పోలీసులు, సిఆర్‌పియఫ్ బలగాలు కూంబింగ్ నిర్వహి స్తుండగా ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆను కోనిఉన్న మల్లంపేట అటవి ప్రాంతంలో >>2

# డిఆర్ఎం వినీత్‌సింగ్ అరెస్టు

## ద.మ. రైల్వే గుంతకల్లు డివిజన్‌లో భారీ అవినీతి వ్యవహారం

## మరో నలుగురు రైల్వే సిబ్బంది, ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కూడా అరెస్టు చేసిన సిబిఐ



రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్ సహా మరో నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు తీసుకెళ్తున్న సిబిఐ అధికారులు

**గుంతకల్లు రైల్వే, జులై 6 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ చరిత్రలో తొలిసారిగా డిఆర్ఎంగా పని చేస్తున్న డివిజనల్ రైల్వే అత్యు న్నత అధికారి వినీత్‌సింగ్ సహా మరో నలుగురు రైల్వే సిబ్బందిని, లంచం ఇవ్వజూపిన ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కేంద్ర నిఘా సంస్థ సిబిఐ అరెస్టు చేసింది. ఈమేరకు న్యూఢిల్లీకి చెందిన సిబిఐ అవినీతి నిరోధక విభాగం-111, డిప్యూటీ ఎస్పీ జైకుమార్ భర్టియ అదనపు డిఆర్ఎంకు సూచన ప్రాయంగా తెలియజేశారు.

భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 61(2)- బిఎన్ఎస్, అవినీతి నిరోధకచట్టం, 1988 (2018సవరణ) లోని సెక్షన్ 07, 08, 09, 10, 12ప్రకారం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివి జనల్ రైల్వే మేనేజర్గా పనిచేస్తున్న వినీత్‌సింగ్‌తో పాటు సీని యర్ డిఎఫ్ఎంగా పని చేస్తున్న కుందా ప్రదీప్ బాబు, గతంలో గుంతకల్లు సీనియర్ డిఇఎస్ కో-ఆర్డినేషన్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం సికింద్రాబాద్‌లో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ట్రాక్‌గాపని చేస్తున్న యు.అక్కిరెడ్డి, స్థానిక ఇంజినీరింగ్ విభాగంలో ఆఫీస్ సూపరిం టెండెంట్‌గా పని చేస్తున్న ఎం.బాలాజీ, స్థానిక గతిశక్తి విభాగం చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో అకౌంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న డి.లక్ష్మిపతి రాజులతో పాటు రైల్వే అధికారులకు లంచం ఇవ్వజూపిన హైదరాబాద్‌కు చెందిన రహమతుల్లా, బెంగళూరుకు చెందిన రమేష్‌కుమార్‌రెడ్డి అనే రైల్వే కాంట్రాక్టర్లను కూడా అరెస్టుచేసి, కర్నూలు ఎసిబి కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకెళ్లారు. >>2

7-7pg2exHMNWJQE.qxd:7-7pg2exHMNWJQE.qxd 01/01/01 7:53 AM Page 1





హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న తెలంగాణ సిఎం రేవంత్, డి.సిఎం. భట్టి

# రహదారులకు మహర్దశ

>> నికి కేంద్రం ప్రాథమికంగా అనుమతినిచ్చింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కొడికొండ నుంచి మేదర మెట్ల వరకు తలపెట్టిన ఎక్స్‌ప్రెస్‌వేని అమరావతితో అనుసంధానిస్తూ, మేదరమెట్ల-అమరావతి మధ్య 90 కి,మీ పొడవైన గ్రీన్‌ఫీల్డ్ హైవేని నిర్మించాలన్న ప్రతిపాదనపై అనుకూలరీతిలో కేంద్రం స్పందించింది. ఓఆర్ఆర్ సహా ఈ రహదారుల నిర్మాణం ఆరంభమయితే రెండు, మూడు ఏళ్లలోనే పలు మార్పులు వస్తాయి. రాజధాని అమరావతితో పాటు, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో కొత్తదనం శోభిస్తోంది. మౌలిక వసతుల కల్పన కూడా వేగంగా ముందు సాగుతాయి. అభివృద్ధి వేగవంత అవుతుంది. ఆర్థికకార్యకలాపాలు బలీయమై, ముందుకు సాగుతాయి. అమరావతికి మెరుగైన అనుసంధాన ఏర్పడితే, పెట్టుబడిదారులు వరుసలు కడతారని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ఇన్నర్‌రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ విరమించుకుంది. విజయవాడ - హైదారాబాద్ మధ్య ప్రస్తుతం 270.7 కిమీటర్లు పొడవైన జాతీయ రహదారి ఉంది. దాన్ని ఆరు వరుసలకు విస్తరించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. అమరావతి-హైదారాబాద్ మధ్య దూరం తగ్గించేందుకు, నేరుగా కనెక్టివిటీ ఏర్పడేందుకు, గ్రీన్‌పీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దేశంలో ప్రస్తుతం రూ.వేల కోట్ల వ్యయంతో 20కిపైగా ఎక్స్‌ప్రెవేల నిర్మాణం జరుగుతుంది. హైదారాబాద్, అమరావతి మధ్య ఎక్స్‌ప్రెస్ హామీ విభజన చట్టంలోను ఉంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. ఇది కార్యచరణకు నోచుకుంటే ఇప్పుదున్న హైవేపై వత్తిడి తగ్గుతుంది. అమరావతి-హైదారాబాద్ మధ్య దూరం 60-70 కిలో మీటర్లు వరకు తగ్గుతుంది.

విజయవాడ తూర్పు బైపాస్ రహదారి ప్రతిపాదనకు కేంద్రాన్ని అనుమతినివ్వా లని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. విజయ వాడ వెస్ట్‌వైపు నుంచి చిన్న అవుటపల్లి నుంచి కాజా వరకు 47,8 కిలో మీటర్లు ఆరులైన్లు రహ దారి నిర్మాణ దాదాపుగా తుదిదశకు వచ్చింది. ఈ క్రమంలో విజయవాడ ఈస్ట్ బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదంతెలపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ముప్పవరం - అమరావతి మధ్య 90కిలో మీటర్లు రహదారి నిర్మాణ ప్రతిపాదనకు సముఖత వ్యక్తమైంది. వీటిన్నంటికి కేంద్రం అంగీకరించింది. సంబంధింత అంశాలు కార్యచరణకువస్తే రాష్ట్రం పురోగతి దిశలో ముందుకు దూసుకుని పోతుందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# కమాండర్ అరెస్టు

>> వీరు ఇరువురు తారసపడటంతో బలగాలు వెంబడించి పట్టుకున్నాయని, వారి వద్ద ఉన్న సంచులను తనిఖీచేయగా ప్రెజర్‌కుక్కర్, గ్రేనేడ్లు 2, వైర్లు, ఇనుపముక్కలు, బ్యాటరీ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సోడె భామన్ దాదాపు 24 ఘటనల్లో పాల్గొన్నట్టు విచారణలో వెల్లడి అయ్యిందని ఆయన తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో చింతూరు సిఐ గజేంద్ర, యస్.ఐ.శ్రీనివాస్ ,సిఆర్‌పియఫ్ ఎసి యం.రాధ పాల్గొన్నారు.




చంద్రబాబుకు జ్ఞాపికను బహూకరిస్తున్న రేవంత్, భట్టి

# సమస్యలపై 3 కమిటీలు

>> స్థాయిలో పరిష్కారం లభించే అంశాలపై చర్చిస్తుందన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో కూడిన కమిటీ ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. ఈ ఉన్నత స్థాయి అధికారుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలు ఏమైనా ఉంటే రెండు రాష్ట్రాల మంత్రులతో కూడిన మరో కమిటీని వేయాలని నిర్ణయించామని తెలిపారు. అపరిష్కృత అంశాలపై ఈ మంత్రుల కమిటీ సమావేశమై చర్చిస్తుందని, మంత్రుల కమిటీలో పరిష్కారమైన అంశాలను ముఖ్యమంత్రుల స్థాయిలో అంగీకరించడం జరుగుతుందన్నారు. ఒకవేళ మంత్రుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ పరిష్కారమార్గం కనుగొనాలని నిర్ణయించామని వివరించారు. ఈ విధంగా మొత్తం మూడు దశల్లో సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ సిద్ధం చేశామని, సిఎంల సమావేశంలో ప్రాథమికంగా తీసుకున్న నిర్ణయం ఇదేనన్నారు.

ఇక, ఇదే సమావేశంలో మరో అతి ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యాంటీ నార్కోటిక్స్ డ్రైవ్ చేపడుతోందని, అడిషనల్ డిజి స్థాయి అధికారి నేతృత్వంలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకున్నామని, సైబర్ క్రైమ్ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్‌ను, సైబర్ నేరాలను అరికట్టేందుకు అదనపు డిజిపిస్థాయి అధికారులతో రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఒక సమన్వయ కమిటీని వేసుకొని సమర్థవంతంగతా పనిచేయగలిగితే సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నామన్నారు. ఈ మేరకు సమావేశంలో విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని, ఇవే సమావేశానికి చెందిన అంశాలు అని భట్టి వివరించారు.

తర్వాత ఎపి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సిఎంలు ముందుకు రావడం శుభ పరిణామ మన్నారు. విభజన సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులు, మంత్రుల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎపిలో గంజాయిని అరికట్టడానికి మంత్రులతో కూడిన సబ్‌కమిటీని వేశామన్నారు. ఎపి నుంచే గంజాయి తెలంగాణకు వస్తుందని ఇక్కడి సిఎం అంటున్నారని, అందుకని రెండు రాష్ట్రాల్లో ఈ సమస్యను అరికట్టేందుకు సమన్వయ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండు వారాల్లో అధికారుల కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. విభజన చట్టంలోని అన్ని అంశాలను అధికారుల కమిటీ చర్చిస్తుందన్నారు. మీడియా సమావేశంలో తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రబాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ఉన్నతస్థాయి భేటీకోసం వచ్చిన ఎపి సిఎం చంద్రబాబుకు కాళోజీ పుస్తకం 'నా గొడవ'ను బహూకరిస్తున్న సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి

>> అందజేసుకున్నారు. ఎపి నుంచి సిఎం చంద్రబాబునాయుడుతో పాటు మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బిసి జనార్దన్‌రెడ్డి, సిఎస్ నీరబ్‌కుమార్, అధికారులు కార్తికేయ మిశ్రా, రవిచంద్ర పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. ప్రజాభవన్‌లో జరిగిన భేటీలో విభజన సమస్యలను చర్చించారు. విభజన అంశాలపై లోతుగా చర్చ జరిగింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కలువబడ్డ 7 మండలాలు తిరిగి తెలంగాణలో చేర్చాలని తెలంగాణ సిఎం రేవంత్ ప్రతినిధి బృందం ఎపిని కోరినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1000 కి.మీ. మేర విస్తారమైన తీర ప్రాంతంలో తెలంగాణకు భాగం కావాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. తెలంగాణకు కూడా టిటిడిలో భాగం కావాలని, తెలంగాణకు 558 టిఎంసీ నీటిని కేటాయింపు చేయాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. విద్యుత్ బకాయిలపై ఏపీ ప్రస్తావించగా బకాయిలు చెల్లించేది లేదని తెలంగాణ వెల్లడించినట్లు సమాచారం. పైగా తెలంగాణ విద్యుత్ సంస్థలకు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు రూ. 24,000 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నట్లు సమాచారం. విద్యుత్ బకాయి లెక్కలు ఇరు రాష్ట్రాల అధికారులు సిఎంల ముందుంచారని తెలిసింది. తెలంగాణకు ఓడ రేవులు లేవు. అందువల్ల విభజనలో భాగంగా ఆంధ్రాలోని కృష్ణపట్నం, మచిలీపట్నం, గంగవరం పోర్ట్స్‌లో భాగం కావాలంటూ ప్రస్తావన చేసినట్లు సమాచారం. విభజన చట్టంలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చించినముఖ్యమంత్రులు హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు ఎపికి ఇవ్వాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే... హైదరాబాద్‌లో ఉన్నస్థిరాస్థులు మొత్తంతెలంగాణకు చెందుతాయని చెప్పిన రేవంత్ స్థిరాస్తులు ఎపికి ఇవ్వడానికి నిరాకరించినట్లు సమాచారం. అవసరమైతే ఢిల్లీలోని ఎపి భవన్ తరహాలో హైదరాబాద్‌లో భవనం కట్టుకోవడానికి అనుమతి ఇస్తామని రేవంత్ చెప్పారని సమాచారం. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఐదు గ్రామాలను తమకుఇవ్వాలని సిఎం రేవంత్ కోరారు. ఈ విజ్ఞప్తికి చంద్రబాబు నుంచి సానుకూలస్పందన వచ్చినట్లు తెలుస్తోంది. లేని పక్షంలో ఈ వ్యవహారంపై కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం షెడ్యూల్ 9,1లో పేర్కొన్న ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో పేర్కొన్న సంస్థల పంపకాలు, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, ఉమ్మడి సంస్థలు చేసిన అప్పులు, చెల్లింపులపై చర్చించరాని సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND

Results of 06/07/2024

M.R.P. ₹.10/-

DrawDate on:06/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NE 847173
2nd Prize Rs.1000000/- 755344
3rd Prize Rs.7000/- 05814
4th Prize Rs.3500/-
01497 15569 21110 25598 43545
44069 45109 45196 75879 79879
5th Prize Rs.200/-
2187 2524 2942 4490 5068
6323 7235 8056 8359 8533
6th Prize Rs.100/-
1032 1039 1479 5768 6380
6741 8065 9205 9299 9655
7th Prize Rs.50/-
094 131 217 354 488
599 663 737 842 995
8st Prize Rs.100000/- 847173
9st Prize Rs. 50000/- 47173
10st Prize Rs. 30000/- 7173
11st Prize Rs. 1000/- 173
12st Prize Rs. 100/- 73
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SL 724431
2nd Prize Rs.1000000/- 178923
3rd Prize Rs.7000/- 08920
4th Prize Rs.3500/-
04180 13742 28585 33096 49237
55408 68516 71935 76043 84269
5th Prize Rs.200/-
1312 2751 4028 5098 5115
5692 7910 8114 8168 9045
6th Prize Rs.100/-
3310 4676 5011 5268 5320
5382 5714 5793 9694 9832
7th Prize Rs.50/-
078 148 241 318 426
515 641 766 801 934
8st Prize Rs.100000/- 724431
9st Prize Rs. 50000/- 24431
10st Prize Rs. 30000/- 4431
11st Prize Rs. 1000/- 431
12st Prize Rs. 100/- 31
13st Prize Rs. 10/- 1

DrawDate on:06/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KL 135718
2nd Prize Rs.1000000/- 945993
3rd Prize Rs.7000/- 74691
4th Prize Rs.3500/-
02405 25871 39917 44268 57370
60669 61674 71409 74788 90827
5th Prize Rs.200/-
0342 3384 4038 5275 5399
5515 6267 7511 8544 9193
6th Prize Rs.100/-
0649 1009 1020 2282 2508
2756 3192 7703 7846 9063
7th Prize Rs.50/-
085 176 219 389 426
562 653 759 812 922
8st Prize Rs.100000/- 135718
9st Prize Rs. 50000/- 35718
10st Prize Rs. 30000/- 5718
11st Prize Rs. 1000/- 718
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- SH 606814
2nd Prize Rs.1000000/- 766967
3rd Prize Rs.7000/- 65333
4th Prize Rs.3500/-
03737 13614 24790 30514 34496
39369 52166 86620 94557 96630
5th Prize Rs.200/-
0327 0527 2617 5024 5687
5820 5882 6915 8706 9640
6th Prize Rs.100/-
0997 2312 4886 5455 6133
7302 8518 8635 9181 9229
7th Prize Rs.50/-
022 111 224 345 474
541 665 753 824 977
8st Prize Rs.100000/- 606814
9st Prize Rs. 50000/- 06814
10st Prize Rs. 30000/- 6814
11st Prize Rs. 1000/- 814
12st Prize Rs. 100/- 14
13st Prize Rs. 10/- 4

DrawDate on:06/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CC 243292
2nd Prize Rs.1000000/- 511812
3rd Prize Rs.7000/- 24475
4th Prize Rs.3500/-
07387 35059 47340 53854 64622
65295 68297 78690 92314 98767
5th Prize Rs.200/-
0293 0350 0933 1692 3238
3741 4172 6716 7037 9263
6th Prize Rs.100/-
0696 1067 3768 4686 4831
4970 5031 8259 9408 9969
7th Prize Rs.50/-
041 117 275 397 403
587 685 786 864 982
8st Prize Rs.100000/- 243292
9st Prize Rs. 50000/- 43292
10st Prize Rs. 30000/- 3292
11st Prize Rs. 1000/- 292
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- BD 817995
2nd Prize Rs.1000000/- 782971
3rd Prize Rs.7000/- 77106
4th Prize Rs.3500/-
12303 20648 40534 44260 56062
56597 56944 65273 74165 93726
5th Prize Rs.200/-
1672 1765 2643 3766 4600
4646 5843 7436 9085 9951
6th Prize Rs.100/-
0908 1137 1711 2942 4650
4662 5082 5151 8657 9513
7th Prize Rs.50/-
021 166 294 330 438
598 674 740 852 965
8st Prize Rs.100000/- 817995
9st Prize Rs. 50000/- 17995
10st Prize Rs. 30000/- 7995
11st Prize Rs. 1000/- 995
12st Prize Rs. 100/- 95
13st Prize Rs. 10/- 5

THE GOVERNMENT OF BODOLAND

Results of 06/07/2024

M.R.P. ₹.2/-

DrawDate on:06/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 468408
2nd Prize Rs.7000/- 11485
3rd Prize Rs.3500/-
17979 39361 40617 51758 54513
62146 64888 70671 78566 98138
4th Prize Rs.200/-
0365 4674 5235 5427 5913
6528 6850 7368 9267 9636
5th Prize Rs.100/-
1469 2133 2168 2733 3460
3979 4898 5990 6597 7622
6th Prize Rs.50/-
051 104 292 308 471
511 690 744 832 963

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 279437
2nd Prize Rs.7000/- 75148
3rd Prize Rs.3500/-
04368 17765 31900 33489 44562
57257 80768 81644 81713 83298
4th Prize Rs.200/-
0839 1195 1435 2329 5562
5801 6085 6148 8647 9707
5th Prize Rs.100/-
0907 1310 1783 3697 4217
5058 5173 7016 7809 8872
6th Prize Rs.50/-
014 101 214 390 470
529 682 770 845 968

DrawDate on:06/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 966536
2nd Prize Rs.7000/- 79475
3rd Prize Rs.3500/-
08545 09692 35629 36436 50896
52757 66766 70009 84292 92933
4th Prize Rs.200/-
0186 0506 0873 2223 3256
4358 4498 5527 5708 8369
5th Prize Rs.100/-
2137 2303 2939 3486 4367
5386 7851 8227 8360 8932
6th Prize Rs.50/-
085 145 238 359 409
562 613 714 808 902

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 743425
2nd Prize Rs.7000/- 36847
3rd Prize Rs.3500/-
08003 10361 15989 34526 40802
40939 56067 69671 81644 85246
4th Prize Rs.200/-
0464 0522 2872 3015 3708
3967 5027 6790 7832 8281
5th Prize Rs.100/-
0129 0642 0869 4461 5344
5900 6485 6602 7508 7581
6th Prize Rs.50/-
062 142 291 341 432
513 634 747 854 949

DrawDate on:06/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 527614
2nd Prize Rs.7000/- 73241
3rd Prize Rs.3500/-
16846 38339 38558 38999 49546
51270 73760 84661 84940 95127
4th Prize Rs.200/-
0771 1559 2963 3753 4956
5392 7172 7919 8542 9345
5th Prize Rs.100/-
0419 1587 3235 3567 4740
5960 6684 7766 7789 8094
6th Prize Rs.50/-
043 134 215 358 495
514 628 727 803 938

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 859966
2nd Prize Rs.7000/- 94348
3rd Prize Rs.3500/-
15406 26488 37374 48904 59830
61314 61816 72503 83315 83718
4th Prize Rs.200/-
0513 2246 2254 3168 4008
4036 6367 7563 9301 9381
5th Prize Rs.100/-
1319 1367 2898 2996 3518
4117 4400 6992 7414 9203
6th Prize Rs.50/-
026 173 297 347 492
531 648 740 836 984

# పెండింగ్ అంశాలపై చర్చించాం

## తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

## ఈ భేటీ ద్వారా నమ్మకం కలిగింది: ఎపి సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జులై6:** హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఎపి సిఎం చంద్రబాబుతో సమావేశమయ్యామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రుల సమావేశం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. ఆ తర్వాత చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు జూబ్లీహిల్స్‌లోని తమ తమ నివాసాలకు చేరుకున్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఏపీ సిఎం చంద్రబాబు, ఆ రాష్ట్ర మంత్రులు, అధికారులతో సమావేశమైనట్లు తెలిపారు. విభజన తర్వాత సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అంశాలపై పరిష్కారం కోసం చర్చించినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశం అనంతరం ఎపి సిఎం చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లో మంత్రివర్గ సహచరులతో కలిసి సమావేశమై విభజన సమస్యలపై చర్చలు జరిపాను. చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఇరు రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా ఉండే పరిష్కారాలపై ఈ సమావేశంలో చర్చించాం. ఎపి, తెలంగాణ రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేవిధంగా చర్చలు సాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు మేలు జరుగుతుందనే నమ్మకం ఈ సమావేశం ద్వారా కలిగింది' అని చంద్రబాబు వివరించారు. ఈ సమావేశం తాలూకు ఫోటోలను కూడా చంద్రబాబు ట్వీట్ చేశారు.

**మంచి వాతావరణంలో సమావేశం జరిగింది: శ్రీధర్‌బాబు**

మంచి వాతావరణంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విభజన అంశాలపై అధికారుల కమిటీని వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు మరోసారి కూర్చొని చర్చిస్తారని తెలిపారు. ఏడు మండలాలు, విద్యుత్ బకాయిలు ఇలా ప్రతి అంశంపై అధికారుల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. అప్పిటికీ పరిష్కారం కాకుంటే కేంద్రం వద్దకు వెళతామన్నారు.

# డిఆర్ఎం వినీత్‌సింగ్ అరెస్టు

>> **డిఆర్ఎం ప్రభృతులకు 14 రోజుల రిమాండ్**

దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో రైల్వే టెండర్ల విషయంలో అవినీతికి పాల్పడి సిబిఐ వలలో చిక్కిన గుంతకల్లు రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్‌తోపాటు సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, సికింద్రాబాద్‌లోని జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాక్ విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న అక్కిరెడ్డి ప్రభుతులకు కర్నూలులోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులపాటు రిమాండ్ విధించింది. డిఆర్ఎం వినీత్ సింగ్‌తోపాటు, ప్రదీప్ బాబు, అక్కిరెడ్డి, ఇంజినీరింగ్ విభాగం కార్యాలయం సూపరింటెండెంట్ బాలాజీ, గతి శక్తి సిపిఎం కార్యాలయంలో అకౌంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న లక్ష్మీపతి రాజు, సిఎస్ఆర్‌ప్రాజెక్టు కాంట్రాక్టర్లు రహమతుల్లా, రమేష్‌కుమార్‌రెడ్డిలను సిబిఐ అధికారులు అరెస్టు చేసి శనివారం సాయంత్రం కర్నూలు సిబిఐ న్యాయస్థానం ఇన్‌చార్జ్ న్యాయమూర్తి పాండురంగారెడ్డి ఎదుట హాజరు పరిచారు. న్యాయ మూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

# రేపటి నుంచి ఉచిత ఇసుక

>> తాడేపల్లిగూడెం, తణుకు, సిద్దాంత, కొడమంచిలిలో ఆరు ఇసుక స్టాక్ యార్డ్ పాయింట్లు వున్నాయి. ఈ సందర్భంగా డీసిలిటేషన్ పాయింట్లకు గోదావరి హెడ్‌వర్క్స్ కాశీ విశ్వేశ్వరరావును కస్టోడియన్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు గుర్తింపు పొందిన బోట్స్‌మెన్ సొసైటిల జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. థర్డ్ ఆర్డర్ స్ట్రీములకు పంచాయితీ సెక్రటేరియన్‌లను కస్టోడియన్‌లుగా నియమించడానికి చర్చలు చేపట్టాలని తెలిపారు.

అదనపు డీసిలిటేషన్ పాయింట్లను కూడా ఏర్పాటు చేయడానికి జాబితా తయారు చేయమన్నారు. స్టాక్ పాయింట్‌లకు కస్టోడియన్ అధికారులుగా పోలీస్, రెవెన్యూ అధికారులను నియమించడానికి అవసరమైన చర్చలు చేపట్టమని సీఎస్ ఆదేశించారు. ఉచిత ఇసుక సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ధరల నియంత్రణకు చర్యలు.**

ఏలూరు జిల్లాలో ధరల నియంత్రణకు సంబంధించి చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆదేశించారు ఈ మేరకు అధికారులతో వ్యాపారులతో ఆమె సమీక్ష నిర్వహించారు రైస్ మిల్లర్లు హోల్‌సేల్ బియ్యం వ్యాపారులు పప్పు దినుసులు పంచదార వర్తకులుతో సమావేశం అయ్యారు.

రైతు బజారులలో సూపర్ ఫైన్ వెరైటీ బియ్యం, కందిపప్పు కౌంటర్లను ప్రారంభించి కంట్రోల్ చేయడం మంచిదన్నారు. తక్కువ ధరకు సరుకులను దిగుమతి చేసుకున్నప్పుడు ప్రజలకు కూడా ఆ రేట్లను అమలుచేయడం మంచిదన్నారు సమావేశానికి అధికారులు ఎస్ఎస్.సత్యనారాయణ రాజు, వై.ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రక్షాళన

>> విచారణ చేసి త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కుడా నిధులు లేకుండా చేసారన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా మన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో మాట్లాడుతూ ఆయన స్వాతంత్ర సమరయోధుడు, దార్శనీకుడు, విద్యారంగంలో సంస్కరణలు తెచ్చిన మహానీయుడని కొనియాడారు.

## వారం - వర్జ్యం

తేది : 07-07-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
విదియ తె.5.00
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.12-2.53
దు.సా.5.05-5.58
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.50-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** రుణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం:** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. వాహనయోగం. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల నుండి సహాయసహాకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** రుణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

7-7Pg3exHMNWJQE.qxd:7-7Pg3exHMNWJQE.qxd 01/01/01 6:48 AM Page 1



## తెలుగు రాష్ట్రాల మీదుగా గోవాకు బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు

**గుంతకల్లు రైల్వే, జులై 6 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లే ప్రయాణికుల /యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రస్తుతం నడుపుతున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌పై రైలు సర్వీసుగా నడిపేందుకు రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 17039 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి బుధ శుక్ర వారాల్లో సికింద్రాబాద్ నుంచి ఉదయం 10-05 గంటలకు బయల్దేరి డోన్‌కు మధ్యాహ్నం 03:20/25, బళ్లారి 06:35/40, వాస్కోడి గామాకు తెల్లవారు జామున 05:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వాస్కోడిగామా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17040 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి గురు, శనివారాల్లో ఉదయం 7:00 గంటలకు వాస్కోడిగామా నుంచి బయల్దేరి బళ్లారి సాయంత్రం 7:25/30, డోన్ రాత్రి 10:40/55, సికింద్రాబాద్‌కు ఉదయం 6:20 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుంతకల్లు, బళ్లారి, హొస్పేట్, కొప్పల్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, లోండా, క్యాసిల్‌రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ స్టేషన్లలో నిలుస్తోంది.



## వ్యర్థాలను వృధాగా వృద్ధిచేయకండి.. వాటిని శాస్త్రీయంగా వినియోగించండి

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యర్థాలను వృధాగా వృద్ధి చేయడం సరికాదని, వాటిని వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలని ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అధికారులకు సూచించారు. వీటిపై అవగాహన కోసం గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్‌షాప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెత్తాచెదారం వృధాగా పడేసి గార్బేజ్ పెంచడం సరికాదన్నారు. వాటి నుంచి విద్యుత్తు. ఎరువుల తయారీ విధానాలను ప్రోత్సహించాలన్నారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఘన, ద్రవ, వ్యర్థాల నిర్వహణపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన పరిశీలించారు. వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి పునర్వినియోగిస్తే పారిశుద్ధ్య అధిగమించవచ్చన్నారు. గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాల్సిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చన్న అంశాలపై సాలిడ్ లిక్విడ్ రిసోర్సు మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టు గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. చెట్ల నుంచి రాలే ఆకులను, పోడి చెత్తను ఊడ్చిన తరువాత తగలబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలు తగిన రీతిలో చర్యలు చేపట్టాలన్నారు. రీ సైకిల్‌గాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు. స్థానిక సంస్థలకు వ్యర్థాలు, పారిశుద్ధ్య నిర్వహణ ఒక సవాల్‌గా మారుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ, వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు.

పరిసరాల పరిస్థితుల్లో కాలుష్యాన్ని పెంచే చర్యలను నిరోధించడంలో ప్రజలు స్థానిక సంస్థలకు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ తదితరాల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం మంచిదన్నారు.

వాతవరణ కలుషితంగా కాపాడుకోవాల్సిన కనీస పౌర బాధ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.

## డిజిపిని కలిసిన బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం డిజిపి ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిజిపికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో బిసి కులాల వారిపై జరిగిన దౌర్జన్యాలు, హత్యలు, మాన భంగాలు తిరిగి పునరావృతం కాకుండా, శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరైన తిరుమలరావు డిజిపిగా నియమించటం పట్ల సిఎం చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. గత ఐదేళ్లుగా కుల, మత, వర్గ బేధం లేకుండా అసాంఘిక శక్తులు, అరాచక పరిస్థితులు కల్పించారని, ఇలాంటి వారిపై ఉక్కుపాదంతో అణచివేయాలని శాంతి భద్రతలకు ఆటంకం కల్గిస్తున్న వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు. చట్టం ఎవరి చుట్టం కాదని, వారి సర్వీసులో రాజకీయ జోక్యం కల్గించరాదని పేర్కొన్నారు.



శనివారం సాయంత్రం డిజిపిని కలిసి అభినందనలు తెలియజేస్తున్న కేసన శంకరావు, క్రాంతికుమార్ ,బిసి నాయకులు



## పారదర్శకత గురించి మీరు మాట్లాడొద్దు

### - వైఎస్సార్సీ నేత 'బొత్స'కు మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై టిడిపి సీనియర్ నేత, మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్ ఇచ్చారు. భలే జోకులేస్తున్నారు.. బొత్స.. పారదర్శకత గురించి మీరు, జగన్ మాట్లాడితే నవ్విపోతారు అని వ్యాఖ్యానించారు. పారదర్శకతకు పాతరేసింది మీరు అని అన్నారు. మీ పార్టీ, ప్రెస్‌మీట్‌లు కూడా లైవ్ కాకుండా ఎడిట్ చేసి ఇవ్వాలని ఆదేశించే నాయకత్వంలో మీరు పనిచేస్తున్నారు. అంటూ వ్యాఖ్యానించారు. దయచేసి పారదర్శకత, వాస్తవాలు వంటి పెద్దపెద్ద పదాలు మీరు వాడొద్దు.. అని పేర్కొన్నార. ప్రజలకు అన్ని విషయాలు తెలుసునని, సమావేశమయ్యాక అన్నీ తెలుస్తాయని తెలిపారు.

## నన్నయవర్సిటీపై సిఐడి న్యాయ విచారణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న నన్నయ యూనివర్సిటీలో జరిగిన అవినీతిపై సీఐడీ విచారణ చేయిస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో విలేఖరులతో మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని ప్రతీ విభాగంలోనూ అక్రమాలకు పాల్పడి పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులను బోర్డు సభ్యులుగా వేసి అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి నన్నయ యూనివర్సిటీ ప్రతిష్టను కాపాడతామన్నారు. జరిగిన అక్రమాలపై అంటే ఉద్యోగ నియమాకాలు, డీడీలు విచారణ చేపట్టి అవినీతిని బయటకు తీస్తామని అన్నారు. ఈరోజు యూనివర్సిటీలో వివరాలను సేకరించి రిజిస్ట్రర్ వద్దకు వెళ్లగా అందుబాటులో లేరని, ఆ వివరాలను కోరినట్లు తెలిపారు. పూర్తి సమాచారం సేకరించి నివేదిక తయారు చేస్తున్నామని అన్నారు.



## శనీశ్వరస్వామికి తైలాభిషేకం విశేష అలంకరణ

**శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీత మైంది. అంతేకాక శనివారం ఆలయంలో నిలువెత్తుగా దర్శనమిస్తున్న అభయవెంకటేశ్వర స్వామికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఇక ఇక్కడి ఆలయంలో వెలసిన వెంకన్న స్వామి వచ్చిన భక్తులకు అభయమిస్తున్నట్లు చేయి నిలువుగా ఉంటూ అభయమిస్తున్నట్లు మలచి ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకొని వచ్చిన వెంటనే శనీశ్వరాలయానికి ముందు అభయ వెంకటేశ్వరస్వామి దర్శనమిస్తారు. ఆయనకు అర్చకులు విశేషాభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. శనివారం శనీశ్వరునికి విశేష పూజలు, షోడషాభిషేకాలు జరిపించారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. శనివారం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరరాభిషేకం జరిపించుకున్నారు.

## భక్తులను మోసగిస్తే జరిమానా !

### అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌రద్దు: ఇఒ



**తిరుమల, జులై 6ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు అధిక ధరలకు మంచినీళ్ళ సీసా, ఇతర తిను బండారాలు విక్రయిస్తే దుకాణాల లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందని టిటిడి ఈఓ జె.శ్యామలరావు హెచ్చరించారు. అంతేగాక ఆ దుకాణంనుండి 25వేల రూపాయలు వరకు జరిమానా వసూలుచేయడం జరుగు తుందన్నారు. నిర్ణీత ధరలు, టిటిడి నిర్ధేశించిన ధరలకే ఆహార పదార్థాలు, మంచినీటి సీసాలు విక్రయించాలన్నారు. ఇటీవల శ్రీవారిమెట్టుమార్గంలో షాపు నంబర్ 3లో మంచినీళ్ళసీసాను 50 రూపాయలు విక్రయించడం, ఖాళీసీసా ఇస్తే 20రూపాయలు మాత్రమే భక్తులకు వెనక్కు ఇచ్చారని ఫిర్యాదు అందింది. ఈఓ శ్యామలరావు విచారణకు ఆదేశించారు. జెఈఓ వీరబ్రహ్మం రెవెన్యూఅధికారులతో తనిఖీల్లో అధిక ధరలకు విక్రయించినట్లు తేల్చారు. దీంతో 25 వేల రూపాయలు జరిమానా విధించామన్నారు.

## పారదర్శకంగా ఇసుక! - తేడా వస్తే చర్యలు: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈనెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు అధికారులు కృషిచేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. అమలాపురం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8వతేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో 7 ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా కేంద్రాలకు సంబంధించి ఎంత ఇసుక అందుబాటులో ఉందో ఆదివారం లోపు అధికారులు తిరిగి అంచనా వేయాలన్నారు. ఈ ఏడు స్టాక్ పాయింట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని స్టాక్ పాయింట్లకు ఇంచార్జిలను నియమిస్తామన్నారు. నిల్వ కేంద్రాల వద్ద రెవెన్యూ పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక సరఫరా చేస్తామన్నారు. ఆయా ఇసుక నిల్వ కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. మండల తహసీల్దారు నిల్వ కేంద్రం ఇంచార్జిగా వ్యవహరిస్తాయన్నారు. ఏ స్టాక్ పాయింట్లలో ఇసుక ఎంత క్వాంటీటీలో నిల్వ ఉందో భూగర్భ గనుల శాఖ వెబ్‌సైట్లో సమాచారం ఉంటుందన్నారు. భవన నిర్మాణాలకు ఇసుక కావాల్సిన వారు సొంతగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొదట వచ్చిన వారికి మొదటగా ఇసుక కేటాయిస్తారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజు మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తామన్నారు.

ఈ ఛార్జీలు ఎంత మొత్తంలో వసూలు చేస్తారో ఆదివారానికి నిర్ణయిస్తామన్నారు. ఈ మొత్తం నేరుగా జిల్లా , మండల పరిషత్‌లు, పంచాయతీలకు వెళ్తుందన్నారు.



## అక్కడుంది జగన్ కాదు... చంద్రబాబు

### - ఆవేశపడొద్దు 'బొత్స': టిడిపి ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై టిడిపి ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి మండిపడ్డారు. ఈమేరకు శనివారం సాయంత్రం ట్వీట్ చేశారు. మీ జగన్ రాగానే.. ఏ చర్చలు లేకుండా.. అప్పనంగా ఎపి భవనాలు అప్పగించింది మర్చిపోలేదన్నారు. ఢిల్లీలో ఎపి భవన్ ఇచ్చేస్తాం, అని చెప్పిన మాటలు మర్చిపోలేదన్నారు. బందరు పోర్టులో వాటా ఇస్తాం అని చెప్పిన విషయాన్ని కూడా మర్చిపోలేదన్నారు. తాళాలు పగులగొట్టి ఎపి ఆయుష్ భవనాన్ని స్వాధీనం చేసుకుంటే నోరు మూసుకున్న విషయం ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పోలవరం నీళ్లు కెసిఆర్ తీసుకుని వెళ్తాం అని చెప్పిన మాట మర్చిపోలేదన్నారు. పోలవరం ఎత్తు తగ్గించమని జగన్‌కు చెప్పానని, కెసిఆర్ చెప్పింది మర్చిపోలేదన్నారు. కెసిఆర్ కాళ్ల మీద విజయసాయిరెడ్డి పడిన విషయం ఎపి ప్రజలు మర్చిపోలేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఎపి సిఎంగా ఎపి ప్రయోజనాల కోసమే పనిచేస్తారని, సీనియర్ నేతగా రెండు తెలుగు రాష్ట్రాల బాగు కోసమే పనిచేస్తారని చెప్పారు.

## తీర్థయాత్రలకు వస్తూ అనంతలోకాలకు..

### - ప్రైవేటు టూరిస్టు బస్సుబోల్తా -ఇద్దరు దుర్మరణం, మరో 21మందికి గాయాలు - బసవరాజుకండ్రిగ వద్ద ఘటన

**పెద్దపంజాణి, జూలై 6 ప్రభాతవార్త :** దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు బయలుదేరిన భక్తుల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో బోల్తాపడటంతో ఇద్దరు మృతి చెందగా, మరో 21మంది గాయపడిన సంఘటన చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం బసవరాజుకండ్రిగవద్ద పుంగనూరు- పలమనేరు జాతీయరహదారిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం తుముకూరుజిల్లా పావగడతాల్లూకాకు చెందిన బాబు అనేవ్యక్తి ప్రయివేటు టూరిస్టు ఏజెంటుగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతని ఆధ్వర్యంలో దక్షణాది రాష్ట్రాల్లోఉన్న పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకుచెందిన భక్తులు సుమారు 50మందితో పేరూరు నుంచి శుక్రవారంరాత్రి పదిగంటలకు బస్సులో బయలుదేరారు. అనంతపురంకు చెందిన రఫీక్ అనేవ్యక్తి ప్రయివేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సులో ఏజెంట్ బాబు, అతని అసిస్టెంట్ చలమారెడ్డి డ్రైవర్, బస్సు ఓనర్ అన్సర్‌ఖన్‌లతో సహా బయలుదేరిన ప్రయివేటుబస్సు శనివారం ఉదయం కాణిపాకం వెళ్ళాలని నిర్ణయించుకుని వేకువజామున సుమారు4.30గంటల ప్రాంతంలో పుంగనూరు- పలమనేరు జాతీయ రహదారిలో ఉన్న బసవరాజుకండ్రిగ వద్ద వస్తుండగా బస్సు డ్రైవర్ వేగంగా నిద్రమత్తులో అజాగ్రత్తగా బస్సు నడపడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు ప్రక్కనేవున్న ఉన్న కరెంటు స్తంబాన్ని ఢీకొని ఒక్కసారిగా బోల్తాపడింది. ఏమిజరుగుందో తెలుసుకునే లోపలే బస్సులోఉన్న సత్యసాయి జిల్లా రొద్దం పంచాయతీ చిన్నగువ్వలపల్లికి చెందిన రామంజమ్మ(58), కర్ణాటక రాష్ట్రం, తుముకూరు జిల్లా, పావగడ తాల్లూక మురరాయనిహళ్ళికి చెందిన నరసింహారెడ్డి(68) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే 21మంది భక్తులకు తీవ్రగాయాలైయ్యాయి. జాతీయ రహదారిలో ప్రమాదం జరిగిన విషయం గుర్తించిన ఇతర ప్రయాణీకులు, స్థానికులు 108కు సమాచారం అందించడంతో 108 వాహనంలో క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అన్వర్‌ఖాన్‌కు సైతం గాయాలు కాగా ఆసుపత్రిపాలయ్యాడు. సమాచారం అందుకున్న సిఐ క్రిష్ణమోహన్ ఆయన సిబ్బంది సంఘటనాస్థలం చేరుకుని సంఘటన జరిగిన తీరుపై భక్తులను, ఏజెంట్ బాబును విచారించారు.



బోల్తాపడిన బస్సు

# తిరుపతి సమాచారం

## 'లడ్డూ' నాణ్యతపై ఇఒ శ్యామలరావు విక్రమార్కుడిలా పోరాటం

### - పోటు పై పూర్తిస్థాయి అవగాహన

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదం భక్తులు కోరినట్లు నాణ్యత పెంచేందుకు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటం సాగి స్తున్నాడు. ఇప్పటికే ఆయన లడ్డూప్రసాదం తయారీలో విని యోగిస్తున్న దిట్టంతో బాటు ముడిసరుకులు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలని మార్కెటింగ్ అధికారు లను ఆదేశించారు. ఇప్పటికే పలు దపాలుగా పోటు కార్మికులతో బాటు ఆలయ అధికా రులతో సమీక్షలు చేశారు. లడ్డూ నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక కారణాలను అన్వేషించారు. ప్రధానంగా లడ్డూ ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యితోబాటు జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు, చక్కెర శాతం కలపడాన్ని తెలుసుకున్నారు. ఈ పదార్థాలు నాణ్యత లేనివి ఉండటం వల్లే లడ్డూరుచి నాణ్యత తగ్గిపోయిందని పోటు కార్మికులు ఇఒకు విన్నవించారు. దీంతో లడ్డూప్రసాదం నాణ్యత పెంపుపై ఆయన శుక్రవారం పోటు కార్మికులతో సమీక్షించి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఏఇఒ శ్రీనివాసులుకు పలు కీలక సూచనలు చేశారు. పోటులో బూందీ తయారీ నుండి లడ్డూల తయారీ చేసే విధానంపై ఆయన పూర్తిస్థాయి అవగాహన కల్గించుకున్నారు. ఇప్పుడు మరో వారం రోజుల్లో లడ్డూప్రసాదాల నాణ్యత మెరుగ్గా ఉండేలా చూస్తున్నారు. నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న ముడిసరుకులు నెయ్యి, శనగపిండి, జీడిపప్పు, ఎండు ద్రాక్ష, యాలకులు తెప్పించి నాణ్యత పరీక్షించ నున్నారు. ప్రస్తుతం తయారవుతున్న 50 రూపాయలు లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైంది. చక్కెరశాతం ఎక్కువగా ఉందని అధికశాతంమంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. నాణ్యత ఉన్న నెయ్యి.శనగపిండి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు తెప్పించి లడ్డూలకు వాడాలని పోటు అధికారులకు సూచించారు.



అనాది కాలం నుండి ఏడుకొండలస్వామి దర్శనం తరువాత తిరుమల లడ్డూప్రసాదాలను పోటు కార్మికులు ఎంతో భక్తిభావంతో, రుచిగా శుచిగా తయారుచేస్తుంటారు. ప్రస్తుతం లడ్డూ ధర 50రూపాయలు ఉంది.

నాణ్యత ఉన్న వాటితో రుచికరమైన నమూనా లడ్డూలను(శాంపిల్స్) తయారుచేసే దిశగా చర్యలు తీసుకుం టున్నారు. ప్రస్తుతం భక్తుల అవసరాలకు ప్రతిరోజూ 4లక్షల లడ్డూల వరకు తయారవు తున్నాయి. 3.50లక్షల వరకు 50 రూపా యలు లడ్డూలు విక్రయాలు జరుగు తున్నాయి. ప్రతిరోజూ సరాసరి 4.50లక్షల నుండి 5లక్షల వరకు లడ్డూలు అవసరమ వుతున్నాయి. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి.

రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో నూతన విధానంలో నాణ్యతతో కూడిన లడ్డూలు భక్తులకు అందనున్నాయనేది అందరిలోనూ సంతోషం వ్యక్తమవుతోంది.

## ఎల్లుండి విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆణివార ఆస్థానం పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 16వతేదీ మంగళవారం ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుండటంతో 9వతేదీ మంగళవారం ఆలయంలో ఉదయం మహా యజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు ఆనంద నిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు.

ఈ సందర్భంగా 9వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 8వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## వెంకన్న సేవలో హంపి మఠం పీఠాధిపతి విద్యారణ్యభారతిస్వామి

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని శనివారం ఉదయం హంపి మఠం పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతిస్వామి దర్శించు కున్నారు. ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న స్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అందుకున్నారు. జెఇఒ వీరబ్రహ్మం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భారతీయ జ్ఞానపరంపర కొనసాగించాలి

### - జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి ఆచార్య కృష్ణమూర్తి



**తిరుమల, జులై 6 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరభక్తిచానల్‌ద్వారా బారతీయ విజ్ఞాన పరంపర కొనసాగించాలని, మన పూర్వీకులు మనకు అందించిన జ్ఞానాన్ని ప్రచారంలోకి తీసుకురావాలని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఎస్వీబిసి 16వ వార్షికోత్సవం తిరుపతిలోని కార్యాలయంలో జరిగింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఎస్వీబిసి ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలు, సేవలు, పూజలు ప్రపంచంలోని భారతీయులందరికీ ప్రత్యక్షప్రసారం చేసి స్వామివారి ఖ్యాతిని ఇనుమడింపజేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను రూపొందించి భక్తులకు ప్రసారం చేస్తుందని తెలిపారు.

## పెరిగిన వారాంతపు భక్తజనం!


**తిరుమల, జులై 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఉదయం 6గంటల సమయానికి వైకుంఠం-2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు గోవిందుని దర్శనానికి ఐదుగంటలకుపైగా సమయం పడుతుంది. ఇక సాధారణ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు ఏకంగా 20గంటలు దర్శనానికి వేచి వుండాల్సిన అవసరం వుంది. వైకుంఠం-1 క్యాకాంప్లెక్స్ సమీపంలోని ఏటిసి క్యూలైన్ వద్ద 300 రూపాయలు ఆన్‌లైన్ టిక్కెట్ భక్తులను ప్రత్యేకంగా, 300రూపాయలు ప్రత్యేక కోటా సుపథం ప్రవేశ క్యూలైన్లు, వర్చువల్ సేవల టిక్కెట్ భక్తులను అందరినీ ఇక్కడ నుంచే ఆలయంలోనికి అనుమ తిస్తుండటంతో అంతా గందరగోళంగా మారింది. శనివారం ఉదయం తిరుమలలో సుమారు లక్షమంది భక్తులు ఉంటారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్న దర్శనం కల్పించారు.



7-7pg4.qxd:7-7pg4.qxd 01/01/01 6:28 AM Page 1



కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సైతం నీట్ పరీక్ష నిర్వహణపై.. జరిగిన అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చించాలని పట్టుబట్టాయి. అయితే కేసు సుప్రీంకోర్టులో ఉన్న నేపథ్యంలో గ్రేస్ మార్కులు ఇచ్చిన 1363 మంది విద్యార్థులకి తిరిగి పరీక్షను నిర్వహిస్తామని ఎన్‌టీఏ సుప్రీంకోర్టుకి తెలిపింది. వారికి జూన్ 16న పరీక్షను నిర్వహించి జూన్ 23 ఫలితాలను ప్రకటించారు. వారికి పరీక్షలను నిర్వహించిన అనంతరం తిరిగిఅందరికీ ర్యాంకులను మార్చుతూ ఎన్‌టీఏ ర్యాంకులను ప్రకటించింది. అయితే నీట్ యూజీ-2024 పరీక్షను మే5న నిర్వహించగా మే 4న ప్రశ్నాపత్రం కొందరు లీక్ చేసి తమ వారితో పరీక్షను రాయించినట్టు వెల్లడయింది.



లీక్ చేసిన వారు ఒక్కొక్కరి దగ్గర రూ. 30 లక్షల నుంచి రూ. 32 లక్షల వరకు డబ్బులు తీసుకొని వాటిని వేరేవారికి ఇచ్చినట్టు బీహార్ పోలీసుల విచారణలో తేలింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్‌లోఇప్పటికే కొందరినీ అరెస్టు చేశారు.నీట్-2024 నిర్వహణలో అవకతవకలు జరిగిన నేపథ్యంలో నీట్‌ను తిరిగి నిర్వహించాలని సుప్రీంకోర్టులో కేసుకొనసాగుతోంది. పరీక్షను నిర్వహించడంపై ఈనెల8సుప్రీంకోర్టు విచారణ నిర్వహించనుంది. అంతకంటే ముందు ఈనెల 6నుంచి ప్రారంభంకానున్న నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని విద్యార్థులు కోరినప్పటికీ సుప్రీంకోర్టు అందుకుఅంగీకరించలేదు. దీంతో ఈ నెల8న జరిగే విచారణలో నీట్-2024 పరీక్ష తిరిగి నిర్వహిస్తారా? లేదా?

# సమస్యల సుడిగుండంలో విద్యార్థులు

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే జూన్ 1 నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకి తరగతులు ప్రారంభమయ్యాయి. ఇక జూన్ 12 నుంచి రాష్ట్రంలోని పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం 20 శాతానికి మించి రక్షిత త్రాగునీరు అందుబాటులో లేని పాఠశాలలున్నాయి. ఇక మరుగుదొడ్లు లేని పాఠశాలలు కూడా రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలోని 28,606 ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో సుమారు 25,26,907 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఇక 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో సుమారు 31లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కాగా జూన్ 12నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు కూడా ప్రారంభమయ్యాయి.అయితే విద్యా సంవత్సరం ప్రారంభంకాగానే విద్యాసంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు,స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా చూశాము.ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేశాయి. దీంతో చేసేది లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులో కొంత మేరకు చెల్లించి మిగిలిన ఫీజు తరువాత చెల్లిస్తామని బ్రతిమిలాడుకుంటే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను కాలేజీలకు అనుమతిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన యాజమాన్యాలైతే ఏకంగా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశాయి. విద్యార్థులయినా ఫీజులు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వంనుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినాచేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే వారి సంపాదనలో 90శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది.



హైదరాబాద్‌లోని ప్రైవేటుపాఠశాలల్లో ఫీజులు దేశ రాజధాని ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే ఫీజులు పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టం ప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరి మితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడుసార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫీజు నియంత్రణపై ఇప్పటివరకు ఎలాంటినిర్ణయం తీసుకోలేదు.దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటైన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతిఏడాది కనీసం 10శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈ ఏడాది 2024-25విద్యాసంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంత వసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీలేవు. కానీ ట్యూషన్ ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ. 1940.ద్వితీయ సంవత్సరం వారికి రూ. 1980 వసూలు చేయాలని మాత్రం ఉత్తర్వులున్నాయి.వాటికితోడు ప్రతిఏడాది ఈఫీజును 10 శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు 10 శాతం పెంపును ఇంటర్ బోర్డు అమలు చేయలేదు. ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.30,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. ఇక కార్పొరేట్ కాలేజీలు అయితే రెసిడెన్షియల్ పేరుతో రూ.2లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని కాలేజీలు ఏసీ పేరుతో రూ. 5లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటుస్కూల్స్ అన్నికలిపి సుమారు 40వేల వరకు ఉంటాయి. వాటిలో 62 లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీల్లో కలిపి సుమారు 9.60లక్షల మంది వరకు ఉంటారు. రాష్ట్రంలోమొత్తంగా 1వ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్,మెడికల్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల విద్యార్థులు సుమారు 85 లక్షల నుంచి 90 లక్షల మంది వరకు ఉంటారు. దేశంలోని వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నీట్-2024ను మే 5న నిర్వహించారు.ఈ పరీక్షకి దేశంలో సుమారు 24 లక్షల మంది హాజరయ్యారు.పరీక్షల ఫలితాలను జూన్ 4న ప్రకటించారు.అందులో 99.99పర్సంటైల్ మార్కులతో 67మందికి ఆలిండియా మొదటి ర్యాంక్‌వచ్చింది.దీంతో పేపర్ లీకైందంటూవిద్యార్థులు కోర్టును ఆశ్రయించారు.అలాగే 67మందిలో ఒకేసెంటర్‌లో పరీక్షను రాసిన 8మంది విద్యార్థులకి కూడా 99.99 పర్సంటైల్ మార్కులు వచ్చాయని వాటిలో అనుమానం ఉందని పేర్కొన్నారు.పరీక్షను నిర్వహించిన నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సమాధానం ఇచ్చుకోవల్సివచ్చింది. కొన్నిపరీక్ష కేంద్రాల్లో ప్రశ్నాపత్రం ఇవ్వడానికి ఆలస్యమైందని దాంతోవారికి గ్రేస్ మార్కులను ఇచ్చామని ఎన్‌టీఏ ప్రకటించింది.అలా గ్రేస్‌మార్కులుఇచ్చిన 720మార్కులకి గానూ715వచ్చే అవకాశంలేదని విద్యార్థులు చెబుతున్నారు.అయినప్పటికీ 715 మార్కులు వచ్చినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.పేపర్‌లీకైందని పరీక్షను తిరిగి నిర్వహించాలని దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

రాష్ట్రం
బీహార్

# మళ్లీ 'హోదా' రొద!

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికల ముందు రాజకీయం వేరు. అయిన తర్వాత రాజకీయ వేరు. బీహార్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలంటూ జనతాదళ్(యు)జాతీయ కార్యవర్గం తాజాగాచేసిన డిమాండ్ ఎన్నికల అనంతర రాజకీయంలో భాగమే. నిజానికి బీహార్ ఎప్పటి నుంచో ప్రత్యేకహోదా కోసం డిమాండ్ చేస్తోంది. గతంలో అసెంబ్లీలో కూడా తీర్మానం ఆమోదించారు. అటువంటిదే ప్రత్యేక హోదాడిమాండ్ నవ్యాంధ్రనుంచి కూడా రావడంతో మొత్తం అన్ని డిమాండ్లను కేంద్రం పక్కన పెట్టింది.17వ లోక్‌సభలో కేంద్రం ఈ డిమాండ్ల పైస్పష్టమైన సమాధానమే ఇచ్చిందికూడా.ప్రత్యేక హోదా అనేది ఒక ముగిసిన అధ్యాయమనీ, ఏ రాష్ట్రానికి కూడా ఇక ప్రత్యేకహోదా ఇచ్చే అవకాశం లేదనీ తెలియచేసింది.దానికి బదులుగా అవసరమైతే ప్రత్యేకప్యాకేజీ ఇస్తామని చెప్పింది. ప్రత్యేకహోదా కింద ఏ రాష్ట్రానికైనా చాలారకాల అదనపు సౌకర్యాలు,రాయితీలే లభిస్తాయి గనుక దానికోసమే ఎక్కువ డిమాండ్లువచ్చేవి. ఆంధ్ర-తెలంగాణ విభజన తర్వాత గత పదేళ్లుగా ఏపి కూడా పలుమార్లు ప్రత్యేకహోదా కోసం డిమాండ్‌చేసింది. కానీ కేంద్రం అంగీకరించకపోవడంతో ఆ డిమాండ్ చాలావరకు తెరమరుగైనట్లే కనిపించింది.అయితే18వ లోక్‌సభలో ఫలితాలు బిజెపి కంటె దాని మిత్రపక్షాలకు ఎక్కువ ఆశాజనకం కావడంతో కొత్తకొత్త డిమాండ్లు మళ్లీ తెరపైకి రావడం ఆరంభించాయి.జెడియు అధినేత అయిన నితీష్‌కుమార్ అలవాటుగా అనేక పార్టీలు మార్చినా, ఈసారి బిజెపికి ఇచ్చిన మద్దతును శాశ్వతంగా కొనసాగిస్తామని ప్రకటించడంతో ఆపార్టీపై బిజెపి అధికంగా ఆధారపడింది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో జెడియుకు వచ్చిన సీట్లు పన్నెండు మాత్రమే. బిజెపి మరో మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి 16సీట్లున్నాయి. జనసేనకు ఉన్న నాలుగుసీట్లతో కలిపి ఏపి నుంచి బిజెపికి 20సీట్ల మద్దతు లభిస్తోంది.అందువల్ల బీహార్‌లో జెడియు,ఏపిలో టిడిపి, జనసేనల మద్దతు బిజెపికి చాలా అవసరమైంది.ఎన్డీయెలోని ఈ రెండు భాగస్వామ్యపక్షాల మద్దతుతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సీట్ల బలాన్ని బిజెపి సాధించగలిగింది.తమ మద్దతుతో బిజెపికేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది గనుక, రాష్ట్రంలో తమ పార్టీకి లబ్ధి చేకూరేట్లుగా జెడియు వెంటనే ప్రత్యేకహోదా డిమాండ్‌చేసింది.ఇప్పుడు ఈ డిమాండ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఏదో ఒక ప్రకటన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.టిడిపి అధినేత, ఏపి సిఎం చంద్రబాబు కూడా తాము ఇస్తున్నమద్దతుకు ప్రతిఫలంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్ చేయడంతో కేంద్రంలోని ఎన్డీయె ప్రభుత్వానికి ఇది మరో గడ్డుసమస్యలా మారింది. సంకీర్ణ ప్రభుత్వంలో జెడియుకు రెండు మంత్రి పదవులు లభించాయి.అయితే అవి సరిపోవనీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఇవ్వాలనీ గత శనివారం (జూన్,29) జెడియు జాతీయ కార్యవర్గం డిమాండ్ చేసిన తర్వాత రాష్ట్రంలోని మరి కొన్నిపార్టీల నుంచి కూడా అదే డిమాండ్ వినిపించింది. కేంద్రప్రభుత్వంలో పార్టీ భాగస్వామ్యం నేపథ్యంలో తమపార్టీ బాధ్యతతోపాటు ప్రజల అంచనాలు కూడా బాగా పెరిగిపోయాయనీ, ఏ కారణంగానైనా ప్రత్యేక హోదా ఇవ్వలేకపోతే ప్రత్యేక ప్యాకేజీ అయినా ఇవ్వాలనీ జెడియు డిమాండ్ చేస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ గత యేడాది బీహార్ కేబినెట్ తీర్మానాన్ని ఆమోదించింది.అయితేమోడీ ప్రభుత్వానికి జెడియు మద్దతు చాలా అవసరం గనుక ప్రత్యేకహోదా డిమాండ్‌ను పునఃపరిశీలించగలదనే అభిప్రాయం వినిపిస్తోంది. బీహార్‌కు ప్రత్యేకహోదాఇస్తే ఏపికి కూడా ఇవ్వవలసి ఉంటుంది. రెండురాష్ట్రాలకు ఒకేసారి ఇస్తే మరికొన్ని రాష్ట్రాల నుంచి కూడా అటువంటి డిమాండ్లు రావొచ్చు.అది మరింత తలనొప్పికలిగించే విషయం గనుక కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేయడం వెనుక జెడియు ఎంత చిత్తశుద్ధితో ఉన్నదనే అంశంకూడా వినిపిస్తోంది.టిడిపి ఇప్పుడు బలమైన పార్టీగా అవతరించింది గనుక ఆ పార్టీఏపికి ప్రత్యేక హోదా కోరడానికి ముందుగా బీహార్ నుంచి డిమాండ్‌వస్తే దానిని కేంద్రం తిరస్కరించగానే టిడిపి డిమాండ్ చేయడం మానేస్తుందనీ, ఆవిధంగా టిడిపికి కూడా సమాధానం చెప్పినట్లవుతుందనీ బిజెపి భావిస్తోంది. అయితే గత గురువారం (4,జులై) చంద్రబాబు ప్రధాని మోడీని ఢిల్లీలో కలిసి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని అనడంతో వ్యవహారం కొత్తమలుపు తిరిగినట్లుగా కనిపిస్తోంది.నిజానికి తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అటు జెడియు, ఇటు బిజెపి కూడా బీహార్‌లో ఎక్కువే నష్టపోయాయి. 2019నాటి ఎన్నికలకంటె కూడా చాలా తక్కువ ఫలితాలు వచ్చాయి.గతఎన్నికల్లో బిజెపి17సీట్లలో విజయం సాధించగా, ఈ దఫా 12 సీట్లకే పరిమితమైంది. 2014లో బిజెపి 22 ఎంపి సీట్లు గెలుపొందడం గమనించవలసిన అంశం. అదే విధంగా జెడియు 2019లో 16 సీట్లు గెలుపొందగా, తాజాగా 12సీట్లు మాత్రమే సాధించగలిగింది.మరో మిత్రపక్షం 'లోక్ జనశక్తి' పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్)పోటీచేసిన 5 సీట్లలో విజయంసాధించింది.దానితో రాష్ట్రంనుంచిఎన్డీయె ఖాతాలోకి మొత్తం 30సీట్లు చేరాయి.విపక్ష ఇండియా కూటమిలోని ఆర్జేడికి 4,కాంగ్రెస్-3, సిపిఐ ఎంఎమ్‌కు 4సీట్లు వచ్చాయి.ఇవి ఎన్డీయె కంటె చాలా తక్కువే అయినా కాంగ్రెస్, ఆర్జేడి కలిస్తే అది బలమైన కూటమిగానే ఏర్పడుతుంది. వాటిలో ఆర్‌జెడి కూడా ఇప్పటికే బీహార్‌కు ప్రత్యేకహోదాను డిమాండ్ చేసింది. అధికార, విపక్ష సభ్యులు ఒకే డిమాండ్ చేయడంతో కేంద్రం ఇక దిగిరాక తప్పదనే అనుకుంటున్నారు. వచ్చే సంవత్సరం బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో, హోదా డిమాండ్ రాబోయే రోజుల్లో కీలకం కాగలదనే భావిస్తున్నారు. ఇటువంటి ఎత్తుగడలు నితీష్‌కు కొన్ని దశాబ్దాలుగా అలవాటేననీ, కేంద్రంలో బలహీనంగా ఉన్న బిజెపి ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో చూడాలనీ పరిశీలకులు భావిస్తున్నారు.



నితీష్‌కుమార్

దేశం
ఇరాన్

# సంస్కరణలవాదికే ఇరాన్ పట్టం

గన్ని మోహన్

ఆంక్షలతో సతమతం అవుతున్న మధ్యప్రాచ్య దేశం ఇరాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అగ్రరాజ్యాలకు ఆసక్తిని రేకెత్తించాయి. ఏడుదేశాలతో సరిహద్దులు కలిగిఉన్న ఆసియా దేశం ఇరాన్‌లో సంస్కరణల వాదిగా ముద్రపడిన మసౌద్ పెజెష్కియాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో తొలివిడత ఓటింగ్ శాతం తగ్గినప్పటికీ రెండో విడత జరిగిన ఎన్నికల్లో పెజెష్కియాన్‌కు 54శాతం ఓట్లు లభించాయి. ప్రత్యర్థిగా నిలిచిన సాంప్రదాయవాది సయీద్‌జలీలీపై విజయం సాధించారు. మొత్తం మూడుకోట్ల ఓట్లు పోల్ కాగా డాక్టర్ పెజెష్కియాన్‌కు అనుకూలంగా 53.3శాతం ఓట్లు వస్తే జలీలీకి 44.3శాతం ఓట్లు లభించాయి. దీనితో హృద్రోగ నిపుణుడు పెజెష్కియాన్ ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే గత నెల 28న జరిగిన తొలి విడతఎన్నికల్లో కేవలం 40శాతం పోలింగ్ మాత్రమే నమోదుకాగా ఏఅభ్యర్థికి సైతం మెజార్టీ రాలేదు. ఇరాన్‌లో మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మేనెలలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అకాలమరణం పాలవడంతో ఈ ఎన్నికలు అనివార్యం అయ్యాయి. సంస్కరణల వాదిగా ముద్రపడిన పెజెష్కియాన్ ఇరాన్‌లో మోరల్ పోలీసింగ్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. దీనికితోడు ఇరాన్‌పై అగ్రరాజ్యాల ఆంక్షలు పెరిగిపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. ఆర్థికవృద్ధి క్షీణించింది. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. ఇరాన్ కరెన్సీ గణనీయంగా పతనం చెందింది. ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చే ప్రణాళికలు అమలుకు రాకపోతుండటంతో ఇరాన్ యువత సాంప్రదాయ వాదులకు చెక్‌పెట్టారు. ఆంక్షలతో ఏకాకిగా మారుతున్న ఇరాన్‌ను మళ్లీ ప్రపంచంతో కలుపుతానని ఎన్నికల్లో ప్రచారంచేసిన పెజెష్కియాన్‌కు భారీస్థాయిలోనే మద్దతు లభించిందని చెప్పాలి. పాశ్చాత్యదేశాలు ప్రకటించిన ఆంక్షలు సడలిస్తే తన అణుకార్యక్రమం అదుపులో ఉంచడానికి అంగీకరిస్తూ 2015లో ఇరాన్‌చేసుకున్న అణు ఒప్పందాన్ని మళ్లీ సవరించుకునే దిశగా అగ్రరాజ్యాలతో చర్చలు జరుపుతామని పెజెష్కియాన్ చేసిన హామీలు ఇరాన్ యువప్రజానీకాన్ని అమితంగా ఆకర్షించాయి. ప్రత్యర్థి జలీలీ పాశ్చాత్య దేశాలకు బద్ధవిరోధి. అణుఒప్పంద పునరుద్ధరణకు తీవ్ర వ్యతిరేకి. మొదటిరౌండ్‌లో ఓటు వేయనివారిని జలీలీ అధ్యక్షుడు కాకుండా చూడటానికే ఈసారి పెజెష్కియాన్‌కు ఓటువేసారని అంచనా. ప్రత్యర్థి కరుడుగట్టిన సాంప్రదాయవాది అయిన జలీలీ విజయం సాధిస్తేబాహ్య ప్రపంచంతో మరింత ఘర్షణ పడేలా ఇరాన్‌ను నడిపిస్తారని, దేశానికి ఆయన తీసుకువచ్చేదిఏమీ లేకపోగా మరిన్ని ఆంక్షలతో ఇరాన్‌ని ఎక్కువ ఏకాకిని చేస్తారని ప్రజలు ముఖ్యంగా యువత భయపడ్డారు. ఇరాన్‌లో అత్యంతశక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్ 12 మంది సభ్యులతో పనిచేస్తుంది. మతపెద్దలు న్యాయనిపుణులు ఉన్న ఈకౌన్సిల్ ఇరాన్ రాజకీయాలపై ఎక్కువ పట్టుతో ఉంటుంది. ఆ కౌన్సిల్ పరిశీలనలోనే 70 మంది పేర్లలో పెజెష్కియాన్, జలీలీ పేర్లుఎంపికయ్యాయి. ఏళ్ల తరబడి ఉన్న అశాంతి ప్రభుత్వ వ్యతిరేకతగా మారి దేశాన్ని రెండేళ్లక్రితం కుదిపేసింది. అనేక మధ్యతరగతి,యువ ఇరాన్‌ప్రజానీకం అపనమ్మకం పెంచుకుని ఓటువేసేందుకే రాలేదు. అయితే రెండోవిడత జరిగిన పోలింగ్‌లోమాత్రం సంస్కరణల వాదానికే ప్రజలు పట్టంకట్టారు. పైగా పెజెష్కియాన్ అభ్యర్థిత్వానికి మాజీఅధ్యక్షులు హసన్ రౌహని, మహ్మద్ ఖ్వాతామిల మద్దతుకూడా ఉంది. అందువల్లనే ఇరాన్‌ప్రజలు సంస్కరణలు రావాలని కోరుకున్నారు. ఆంక్షల చట్రం నుంచి అభివృద్ధి పథంలోకి ఇరాన్‌ను పయనింపచేయాలన్నదే వారి ప్రగాఢ ఆకాంక్షగా నిలిచింది. అందుకే ఈ సంస్కరణల వాది, హృద్రోగ నిపుణుడికి పట్టం కట్టారని స్పష్టం అయింది. పైగా సరిహద్దుల్లో ఉన్నఉద్రిక్తతలను కూడా సడలించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇజ్రాయిల్‌నుంచి తరచూ తమకు ముప్పు ఎదురవుతూనే ఉంది. ఇటీవలి కాలంలోనే ఇరుదేశాలు ఒకరిపై ఒకరు క్షిపణులు, డ్రోన్లు కూడా ప్రయోగించుకున్నారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అగ్రరాజ్యాల జోక్యంతో తాత్కాలికంగా దాడులను ఉపసంహరించుకున్నారు.ఇదేపరిస్థితి ఎదురైతే మళ్లీ అశాంతి తప్పదన్న భావన ప్రజల్లో నెలకొంది. సాంప్రదాయ వాదుల కారణంగా ప్రపంచదేశాల్లో ఇరాన్ మరింతగా ఏకాకి అవుతుందన్న ఆందోళన ప్రజలను సంస్కరణల వాదులవైపు మళ్లించిందని ఈఎన్నికలు రుజువుచేసాయి. గాజా యుద్ధంతో ఘర్షణలు, అణ్వాయుధ కార్యక్రమంపై పశ్చిమ దేశాలతో విభేధాలు, దేశీయంగా ప్రజల్లో పెరిగిపోయిన అసంతృప్తివంటివే మార్పును కోరుకున్నాయి. మొత్తం 6.1కోట్లమంది ఓటర్లకు గానుతొలివిడత 40శాతంమంది మాత్రమే పోలింగ్‌లో పాల్గొన్నారు.1979 ఇరాన్ విప్లవం తర్వాత అతితక్కువ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే మొదటిసారి. అలాగే రెండేళ్లక్రితం హిజాబ్ ధరించలేదన్న కారణంతో అరెస్టు చేసిన మాషాఅమేని అనేయువత పోలీస్ కస్టడీలో చనిపోయిన సంఘటన ఇరాన్‌ను కుదిపేసింది. మోరల్ పోలీసింగ్‌కు వ్యతిరేకంగా యువత దేశవ్యాప్త నిరసనలు నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన ఈ సంఘటన ఇరాన్‌లోని యువతలో నెలకొన్న వ్యతిరేక భావాన్ని రుజువు చేసాయి. 8.28 కోట్ల జనాభా ఉన్న ఈదేశంలో వ్యవసాయం, హైడ్రోకార్బన్, ముడిచమురు, గ్యాస్ నిక్షేపాలు అత్యధికంగా ఉన్న దేశం. అభివృద్ధికి అపారమైన వనరులున్నా సాంప్రదాయ పిడివాదంతో దేశం వెనుకబడిందన్న వాదన ఉంది. ఇప్పుడు కొత్తగా ఎన్నికైన సంస్కరణల వాది నేతృత్వంలో అయినా ఇరాన్ ప్రపంచానికి చేరువ అవుతుందన్న విశ్వాసం అక్కడి యువతలో పెరిగింది. అందుకు అనుగుణంగా దేశాన్ని ప్రగతిపథంలో నడిపించే విధంగా అటు దౌత్యనీతిని, ఇటు ఆర్థిక స్వావలంబనను సాధించగలనన్న నమ్మకాన్ని ఇప్పుడు పెజెష్కియాన్ ఇరాన్ ప్రజలకు కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది.




పెజెష్కియాన్

# వ్యవస్థల పటిష్టతే ప్రజాస్వామ్యానికి రక్ష

బి. లలితానంద ప్రసాద్

అటు కేంద్రంలోనూ ఇటు కొన్ని రాష్ట్రాల్లోనూ తాజాగా నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గత అనుభవాల దృష్ట్యా ఇవి అన్నివిధాల ప్రజాస్వామ్యబద్ధంగా స్వచ్ఛమైన ఆదర్శపాలన ఇస్తాయని ఆశాభావంతో ఉండడం సహజం. గత ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో అది కొత్త వారి సానుకూలత కన్నా ఇంతకుముందున్న వారికి ప్రతికూలంగా ఉండటం సర్వసాధారణమైంది. ఎంతో ఆశాభావంతో మార్చిన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ప్రజలకు నిరాశనే మిగల్చడం పరిపాటిగా పరిణమించింది. కనీసం ఇక ముందు అయినా మంచి మార్పురావాలని కోరడం అత్యాశకాదు. ఏది దానంతట అదిరాదు. అందుకు సంబంధితులంతా బాధ్యత వహించాలి. గత దశాబ్దంగా ప్రజాస్వామ్య మూలస్తంభాలైన పార్లమెంటు, ఎన్నికల వ్యవస్థ, న్యాయవ్యవస్థ, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, యంత్రాంగం, మీడియా లాంటివి నిర్వీర్యమై అనేక సందర్భాల్లో పరాధీనమై స్వతంత్ర కోల్పోయినట్లు నిష్పాక్షిక, నిష్కర్ష ఆలోచనాపరుల అంచనా. ఇవన్నీ విడివిడిగాను, సమిష్టిగాను. ఎన్నడూ లేని రీతిలో ఇటీవల సమస్తం ఏకవ్యక్తి చుట్టూ పరిభ్రమించు పరిణామం ప్రపంచానికి అంతా పారదర్శకం. ఇవి ఎవరి కారణాలతో వారికి దేశీయంగా మీడియాలో రాకున్నా అంతర్జాతీయ మీడియాకళ్లు కప్పలేదనటం స్పష్టం. ఇందుకు ఎన్నికల ఫలితాలు అనంతరం ఆయా దేశాల్లో అందునా అమెరికా లాంటి అగ్రరాజ్య పత్రికల్లోని స్పందనలే తార్కాణం. వ్యక్తులెంతటి వారైనా వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కారు,కాలేరు. వారి కోసం కాకపోయినా దేశం, పౌరుల, వర్తమానం, భవిష్యత్తు దృష్ట్యా అయినా తప్పనిసరిగా గత దశాబ్దపు పాలనలో ఆయా మౌలిక రాజ్యాంగ వ్యవస్థల పరిస్థితి పునర్ వివేచన చేసుకుంటే గాని సరిదిద్దడానికి అవకాశం ఉండదు. యావత్తు దేశానికి శాసన నిర్మాణ వ్యవస్థ అయిన పార్లమెంటు పనితీరు ఎంతటి అధమ స్థితిలో ఉందో చెప్పనలవి కాదు. సమావేశాలు జరిగింది అతి తక్కువ కాలం. అందులో ప్రధాని లాంటి వారు హాజరైంది మరీ తక్కువ. ఇక ప్రతి బిల్లు ఇంచుమించుగా ఎలాంటి చర్చలు లేకుండా చట్టాలు అయినాయి. అత్యధిక మెజార్టీ పేరుతో ప్రతిపక్షాన్ని నామమశిష్టం చేసేశారు.ఆఖరికి కీలక నేతలను అనర్హులు గావించడానికి వెనుకాడలేదు. అధమస్థాయి అవహేళనతో ప్రజల ముందు చౌకబారుగా మిగిలారు. గత పదిసంవత్సరాలుగా బిల్లులు చట్టాలుగా రూపొందించాల్సిన ప్రతి విధాన నిర్ణయాల ప్రక్రియ పిఎంఒకే పరిమితమైంది.అనేక విషయాల్లో మంత్రి వర్గాన్ని, పార్లమెంటును పూర్తిగా విస్మరించింది. ప్రత్యర్థులమీద వాచాలతతోదాడులు నిత్యకృత్యాలు అయినాయి. అసమ్మతి స్వరాల్ని నలిపివేశారు. ఆర్థిక నేరస్తులు చెంత చేరగానే పవిత్రులు అయ్యారు. నిశ్శబ్ధంగా దేశాన్ని దాటించారు. ఎన్నోఆశలతో ఆకాంక్షలతో మార్పుకోరి ఎంపిక చేసుకున్నవారి పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు ఉంటే ఇక వారికి దిక్కెవరు?అసంఖ్యాక అట్టడుగు వారి బతుకులు బాగుపడేది ఎప్పుడు? కనీసం ఏనాడైనా ఆలోచిస్తున్నారా ఈ కుబేర ప్రజాప్రతినిధులు. వారి బతుకులని, జీవనాన్ని ఏ కొంతైనా మెరుగుపరచకపోగా భావోద్వేగాలు రెచ్చగొట్టి, పరస్పర విద్వేషాలు రెచ్చగొట్టేది స్వలాభం పంటలు పండించుకోవడానికా?అన్యోన్యంగా ఉండే సభ్య సమాజాన్ని నిట్టనిలువుగా చీల్చడానికా? గతంలో 2016లో డిమానిటైజేషన్, 2017లో జిఎస్టీ, అనంతరం రైతుచట్టాలు లాంటివి ఎన్నో ఎలాంటి సమగ్ర చర్చలు లేకుండానే బిల్లులు చట్టాలైనాయి. మొదటి దానివల్ల నల్లధనం అంతా తెల్లధనం అయింది. రెండో దాని వల్ల రాష్ట్రాల ఆదాయాలు కోల్పోవడంతోపాటు ప్రతిదాని ధరలు ఆకాశాన్నంటాయి. మూడోది ఉద్యమానికి దారితీసి ఉపసంహరణ తప్పనిసరి అయింది. ఇలాంటి దాఖలాలు అనేకం. లక్షలాది ఓటర్లచే ఎన్నికకాబడిన వారు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చకుంటే ఇక ఆ పౌరులకు దిక్కెవరు? శాసన నిర్మాణ వ్యవస్థ ఇలాఉంటే ఇక మిగతావాటి మాటేమిటి? అన్ని పక్షాలకు చెందినవారు ప్రతి బిల్లువిషయంలో సమగ్ర చర్చల్లో భాగస్వాములు కావాలి. అధికారపక్షం వారిని భాగస్వాములు చేయాలి. తద్వారా వారి మేధా సంపత్తి ప్రజానీకానికి శ్రేయస్కరం కాగలదు. అందుకు తగిన కృషి, అధ్యయనం, ప్రజల ప్రయోజనం పట్ల పూర్తి నిబద్ధత, అంకితభావం, పరస్పర విరుద్ధ అంశాలలో విధానాల సమన్వయ, సంయమనం దృష్టి ఉంటే గాని సాధ్యపడదు. ఇవి ఉన్నవారు సైతం వాటిని నిరంతరం పెంపొందించుకుంటూనే ఉండాలి. లేనివారు అందుకు ఉపక్రమించాలి.అప్పుడే వారు బాధ్యతల్ని, ప్రజలపట్ల విద్యుక్తధర్మాన్ని, కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించగలరు.ఈ 18వ పార్లమెంటులో ఉన్న 90శాతంపైగా కోటీశ్వరులు ఎంతగా ఈపని చేయగలరనేది రాగలకాలం తెలుపుతుంది. రాజ్యాంగం ప్రసాదించిన మరో అత్యున్నత వ్యవస్థ న్యాయవ్యవస్థ. ఇది అనేక సందర్భాలలో కేంద్రం అధికార కనుసన్నలలో మెలుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఆయా రాష్ట్రాల్లో అందునా గుజరాత్ లాంటిచోట్ల జరిగిన మారణహోమం, మతపర విధ్వంసాల తీర్పులపై వాటి నిష్పాక్షికతపై అనేక వర్గాల్లో పలు విధాల అనుమానాలు ఉన్నాయి.అంతేగాక కొందరు ఉన్నత స్థానాల్లో వారు సైతం అత్యున్నత న్యాయస్థానాల తీర్పులు తప్పుపట్టడం, వాటికి వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం, పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు రాజకీయ పదవుల స్వీకరించడం లాంటివి అనేకం ప్రజల కలవరానికి కారణం అవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్రత, నిష్పాక్షికత, ప్రతిష్ట, పనితీరు మిగతా వ్యవస్థలను సరిచేయడానికి కాక ప్రజాస్వామ్య పరిరక్షణకు, పరిఢవిల్లడానికి కారణమవుతుంది. ఈవ్యవస్థ అలా ఉండాల్సిన, ఉంచాల్సిన నైతిక బాధ్యత కూడా ఎన్నికైన ప్రభుత్వాలపైన, అందులో శాసన నిర్మాణ కేంద్రమైన పార్లమెంటుపైన అత్యధికంగా ఉంది.లేకుంటే దాని దుష్ఫలితాలు దీర్ఘకాలంగా బహురూపాల్లో యావత్తు సమాజం భరింపక తప్పదు. ఇదిఅన్ని వ్యవస్థలకు వర్తిస్తుంది. ఇందుకు సుప్రీంలో, రాష్ట్ర హైకోర్టులోను సంవత్సరాల తరబడి ఉన్న వేలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. వారికి కావాల్సిన సమస్త మౌలికసదుపాయాలు అదనంగా కల్పించాలి. ఉన్నవాటిని మెరుగుపరచాలి. తద్వారానైనా సర్వత్ర పేరుకుపోయి ఉన్న లక్షలాది పెండింగ్ కేసులను పరిష్కరించవచ్చు. గత దశాబ్దంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో గణనీయమైన గుణాత్మక మార్పులు వచ్చాయి. జిఎస్టీతో రాష్ట్రాల ఆదాయాలకు గండిపడింది.ఉమ్మడి జాబితాలో కొన్నింటిని కేంద్రం కబళించింది. ఇలాంటి వాటితో రాష్ట్రాల స్వేచ్ఛను హరించే కేంద్రం గుత్తాధిపత్యం చెలాయించడం ప్రజాస్వామ్యంలో, ఫెడరల్ వ్యవస్థలో సరైంది కాదు. దీని కారణంగా రాష్ట్రాలు తమ స్వతంత్రతను కోల్పోతున్నాయి. పరస్పర ఆరోపణలకు తావిస్తున్నాయి.అనేక అంశాలపై కేంద్రంపై ఆధారపడాల్సివస్తుంది. వీటి పరిధి విస్తరించే కొలదీ సమస్యలు సంక్లిష్టం అవుతున్నాయి.ఇందుకు తాజా ఉదాహరణ 'నీట్' పరీక్షల ఉదంతం.సంక్లిష్టత తగ్గితే సమస్య ఉధృతి విస్తృతి తగ్గుతుంది. ఇవన్నీ ఒకఎత్తయితే గతదశాబ్దంగా దేశవ్యాప్తంగా విపక్షాలు అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో ప్రతిచోట గవర్నర్ వ్యవస్థపాత్ర పరమ జుగుప్సాకరంగా తయారైంది. ఒక రాష్ట్ర రాజ్యాంగ అధినేత ఇంతలా దారుణంగా దయనీయంగా ప్రవర్తిస్తారనినాటి రాజ్యాంగ నిర్మాతలు ఎవరు కనీసంఊహించిఉండరు. ఈ వ్యవస్థలో వారు ఎవరైనా వారి ఆలోచనాసరళి, పనితీరు మార్చుకుని సరైన పంథా అవలంబించకుంటే అదిప్రజల్ని,ప్రజాస్వామ్యాన్ని తమస్థాయిని కించపరుచుకున్నట్లు.రాజ్యాంగరీత్యా ప్రతివ్యవస్థకు దాని హక్కులు,బాధ్యతలు దానికిఉంటాయి. వ్యక్తిలేకుండా వ్యవస్థలుండవు.వ్యవస్థ పటిష్టతకు సక్రమవర్తనకు అందరుపూర్తి బాధ్యులు. వారివ్యక్తిత్వం, విజ్ఞత,వివేకం,వివేచన, నిబద్ధత, సమర్థత,అంకితభావం,లాంటి సమస్త లక్షణాలు వారి పని తీరుపై ప్రతిఫలిస్తాయి. వీటిలో ఏకొంతైనా మార్పువస్తేనే అధికార మార్పిడికి అర్థంపరమార్థం. లేకుంటే ఎప్పటిలా పేరుమార్పు, సంవత్సరాల్లో మార్పు తప్పపరిస్థితులు అన్ని ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్నట్లుఉంటాయి.ఇదివ్యవస్థల పటిష్టత ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ద్వారానే సాధ్యం. ఇందుకు



july 7MN 5 PG -BZZZZ.qxd:july 7MN 5 PG -BZZZZ.qxd 01/01/01 7:48 AM Page 1



# అవినీతి సామ్రాట్ బిరుదును సార్థకం చేసుకున్న జగన్ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: రాష్ట్రం రాజకీయాల్లోనే అవినీతి సామ్రాట్ అన్న బిరుదును మాజీ ముఖ్యమంత్రి, అతడి పార్టీ వైకాపా సార్థకం చేసుకున్నారని మాజీమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. తండ్రి చాటు బిడ్డగానే లక్ష కోట్లు కొట్టేసిన ఆ ఘనుడు గడిచిన ఐదేండ్లుగా దోపిడివిశ్వరూపమే చూపించారని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం పోయి ప్రజాప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి తవ్వుతున్న కొద్ది వెలుగుచూస్తున్న జగన్, వైకాపా నేతల అవినీతి, అక్రమాలు అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి తెలిపారు అడ్డు అదుపులేని అవినీతి కారణంగానే ఇప్పుడు ఆధారాల ధ్వంసానికి తెగపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వైకాపా తీరుపై ప్రత్తిపాటి నిప్పులు చెరిగారు. మాజీమంత్రి జగన్ సర్కారులో జరిగిన అవినీతి వరస పేపర్ల దహనం ఘటనలే సాక్ష్యమన్నారు. వాళ్లు ఏ తప్పు చేయకుంటే ఇంతగా ఎందుకు బరితెగించి ప్రవర్తిస్తున్నారని ప్రశ్నించారు. మరీముఖ్యంగా మాజీమంత్రి పెద్దిరెడ్డి అరాచకాలకు ఇక కాలం చెల్లిందని, రేపోమాపో అతడి పాపం పండి జైలుకు పోవడం ఖాయమన్నారు. ఐదేండ్ల పెద్దిరెడ్డి కనుసన్నల్లో జరిగిన వేలకోట్ల రూపాయిల ఇసుక దోపిడి, పర్యావరణం విధ్వంసంపై నిజాలు సమాధి చేయాలనే పిసిబీఆఫీసు దస్త్రాలు, హార్డ్‌డిస్క్‌లు నాశనం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రస్తుతం జాతీయ హరిత ట్రెబ్యునల్ సుప్రీం కోర్టులో నడుస్తున్న కేసులలో కీలకమైన ఆధారాలు లభిస్తే పీకల్లోతు ఇరుక్కుపోతామనే భయంతోనే ఇంత దురాగతానికి ఒడిగట్టారన్నారు. కానీ ఎన్ని కుయుక్తులు పన్నినా ఏ ఒక్కరూ తప్పించుకునే పోయే అవకాశమే లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

ఎ కొండూరు, జులై 6, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు వెంటనే బకాయిలు చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పానెం ఆనందరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు ఎండివో ఆఫీసు వద్ద మాట్లాడుతూ ఎ కొండూరు మండంలో ఉపాధి కూలీలకు మే నెల నుండి ఇప్పటివరకు 7వారాల వేతనాలు చెల్లించాల్సి ఉండగా వెంటనే ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించి మండలంలో రూ.4కోట్ల 50లక్షల కూలీ వేతనాలు చెల్లించాల్సి ఉందని, వెంటనే బకాయిలు చెల్లించి ఆదుకోవాలని ఆనందరావు డిమాండ్ చేశారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక ఉపాధి



కూలీలు ఇళ్లవద్దనే ఉంటున్నారని,వారికి వెంటనే ఉపాధి కల్పించి ఆదుకోవాలని అలాగే ప్రమాధ భీమా ఒక జాబుకార్డుకు 100 రోజుల పనిదినాలు సరిపోవడం లేదని ఒకే కుటుంబంలో ముగ్గురు ఉంటే 30రోజులకే పనిదినాలు అయిపోతున్నాయని, జాబుకార్డుకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడి మెమోరాండాన్ని ఎంపిడివో కార్యాలయం వద్ద అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విష్ణుకు అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు రైతుసంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, వ్య.సా.కా. సంఘం నాయకురాలు భూక్యా జమలమ్మ, సోనికి, ఎస్ ఆనందరావు, గోపి, కృష్ణవేణి, ఉదయ్, మరియమ్మ, దుర్గారావు, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**
రీజనల్ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB బ్రాంచ్, విజయవాడ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSARB బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీత/హామీదారు వివరములు : ఋణగ్రహీత: శ్రీ నందూరి నాగ సందీప్,** తండ్రి : నందూరి వీర వెంకట ప్రసాద్, డి.నెం.16/202, యస్ఆర్‌యమ్‌టి రోడ్డు, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **సహ- ఋణగ్రహీతలు : 1) శ్రీ దుర్గం అనిల్ కుమార్** తండ్రి: దుర్గం మోహనరావు, బొమ్ములూరు పోస్ట్, హెచ్ నెం.2/15, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **2) శ్రీ కొర్ర రాజేష్ కుమార్ ఆనంద్,** తండ్రి: కొర్ర సత్యనారాయణ, డి.నెం. 16/236, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **3) శ్రీ నందూరి వీర వెంకట ప్రసాద్,** తండ్రి: నందూరి స్వాములు, డి.నెం.16/202, ఎస్ఆర్ఎమ్‌టి రోడ్డు, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. **హామీదారు: శ్రీ దుర్గం శ్రీనివాసరావు,** తండ్రి : దుర్గం మోహన రావు, డి.నెం.2-15, బొమ్ములూరు పోస్ట్, గుడివాడ మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. **(ఖాతా నెం.: 25840600005299 (Hsg Loan), 25840500000126 (BKCC Fish Tank), 25840600005558 (Education Loan-Scholar)**

| డిమాండ్ నోటీసు తేదీ: | స్వాధీనత నోటీసు తేదీ: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేదీ: | రూల్ 8(6) నోటీసు |
|---|---|---|---|
| 13.12.2018 | 20.03.2019 | 21-03-2019 | తేది:01-07-2024 |

**చెల్లించవలసిన మొత్తం: రూ.1,13,43,659/-** (అక్షరాల ఒక కోటి పదమూడు లక్షల నలభై మూడు వేల ఆరు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వర్తింపచేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

**ఆస్తి నెం.1:** కృష్ణాజిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, వలివర్తిపాడు గ్రామం, వలివర్తిపాడు, అర్.ఎస్.నెం.69 లోని ఎ.2.00 సెంట్ల పడమర వైపు విస్తీర్ణం మొత్తంలో 1220 చ॥గ॥ల ఖాళీ నివాస స్థలంలో నిర్మించిన ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** అమ్మకందారుని భూమి - 62', **దక్షిణం :** షెడ్యూలు ఆస్తిలో వదిలిన దారి మరియు తరువాత గల దుర్గం శ్రీనివాసరావు గారి భూమి - 32'0", **పడమర :** అమ్మకందారుని భూమి - 62', **ఉత్తరం :** సాయిన వెంకట సుబ్బారావు మరియు ఇతరుల భూమి - 32'. **ఈ ఆస్తి శ్రీ నందూరి నాగ సందీప్, తండ్రి: నందూరి వీర వెంకట ప్రసాద్ గారికి చెందినది.**

**ఆస్తి నెం-2:** పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు సబ్ రిజిస్ట్రీ, పెదపాడు మండలం, ఈపూరు గ్రామపంచాయితీ ఏరియా, అర్‌యస్ నెం.132/1,2లోని 482 చ॥గ॥ల ఖాళీ నివాస స్థలంలోని మూడు ఐటమ్‌లు. **ఐటమ్ నెం-1: అర్‌యస్ నెం.132/1లోని 211 చ॥గ॥లకు హద్దులు: తూర్పు:** నాదురి ప్రసాద్ మొదలగు వారి స్థలం-76'-0", **దక్షిణం:** ఐటమ్ నెం.2లోని స్థలం-25'-6", **పడమర:** ఐటమ్ నెం.3లోని స్థలం-76'-0", **ఉత్తరం:** నల్లూరి రామారావు మొదలగు వారి స్థలం-24'-5". **ఐటమ్ నెం-2: అర్‌యస్ నెం.132/1లోని ప్లాట్ నెం.17 (58.6 చ॥గ॥లు), అర్‌యస్ నెం.132/2లోని 112 చ॥గ॥లు మొత్తం 170.6 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు: తూర్పు:** ఐటమ్ నెం.1 & 3లోని స్థలం-31'-6", **దక్షిణం:** ప్లాట్ నెం.18లోని స్థలం-48'-0", **పడమర:** 18'-0" వెడల్పు బజార్-32'-0",**ఉత్తరం:** ప్లాట్ నెం.16లోని స్థలం-48'-0". **ఐటమ్ నెం-3: అర్‌యస్ నెం.132/2లోని ప్లాట్ నెంలు.21 & 22లోని 100.6 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు: తూర్పు:** నాదురి ప్రసాద్ మొదలగు వారి స్థలం-37'-0", **దక్షిణం:** కేతినీడి సునీత గారి స్థలం-24'-6", **పడమర:** ఐటమ్ నెం.2లోని స్థలం-35'-6", **ఉత్తరం:** ఐటమ్ నెం.1లోని స్థలం-25'-6".

అర్‌యస్ నెం.132/1లోని 269.6 చ॥గ॥లు, అర్‌యస్ నెం.132/2లోని 212.6 చ॥గ॥లు మొత్తం 482.2 చ॥గ॥ల విస్తీర్ణం శ్రీ నందూరి నాగ సందీప్, తండ్రి: నందూరి వీర వెంకట ప్రసాద్ గారికి చెందిన ఆస్తి.

**ఆస్తి నెం-3:** కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ రూరల్ మండలం, వలివర్తిపాడు గ్రామ పంచాయితీ ఏరియా, అర్‌యస్ నెం.101లోని మొత్తం ఎ.0.96 సెంట్లు లేదా 2323.20 చ॥గ॥లు లేదా 1542.42 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఎ.0.48 సెంట్ల (రెక్టిఫికేషన్ డీడ్ అనగా ఎస్‌ఐ. డాక్యుమెంట్ నెం.7 ప్రకారం దక్షిణం వైపు) ఆస్తి. **హద్దులు: తూర్పు:** చింతల కలువ, పంట బోదె, **దక్షిణం:** కొర్ర రాజేష్ కుమార్ ఆనంద్ గారి భూమి, **పడమర:** సయాని మహంకాళిరావు మొదలగు వారి భూమి, **ఉత్తరం:** పసుపులేటి దానమ్మ గారి భూమి. **ఈ ఆస్తి శ్రీ దుర్గం అనిల్ కుమార్, తండ్రి: దుర్గం మోహనరావు గారికి చెందినది.**

**ఆస్తి నెం-4:** కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ రూరల్ మండలం, వలివర్తిపాడు గ్రామపంచాయితీ ఏరియా, అర్‌యస్ నెం.101లోని మొత్తం ఎ.0.96 సెంట్లు లేదా 2323.20 చ॥గ॥లు లేదా 1542.42 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఎ.0.48 సెంట్ల (రెక్టిఫికేషన్ డీడ్ అనగా ఎస్‌ఐ. డాక్యుమెంట్ నెం.7 ప్రకారం దక్షిణం వైపు) ఆస్తి. **హద్దులు: తూర్పు:** చింతల కలువ, పంట బోదె, **దక్షిణం:** పంట బోదె మొదలుగునవి, **పడమర:** సయాని మహంకాళిరావు మొదలగు వారి భూమి, **ఉత్తరం:** దుర్గం అనిల్ కుమార్ గారి భూమి. **ఈ ఆస్తి శ్రీ కొర్ర రాజేష్ కుమార్ ఆనంద్, తండ్రి: కొర్ర సత్యనారాయణ గారికి చెందినది.**

**ఆస్తి నెం-5:** కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ రూరల్ మండలం, వలివర్తిపాడు గ్రామ పంచాయితీ ఏరియా, అర్‌యస్ నెం.69లోని మొత్తం ఎ.2.00 సెంట్లు విస్తీర్ణంలో ఎ.0.50 సెంట్ల విస్తీర్ణం గల ఆస్తి. **హద్దులు: తూర్పు:** దుర్గం ఫణి కుమార్ గారి భూమి, **దక్షిణం:** సయనాయి బ్రహ్మయ్య మరియు ఇతరుల భూమి, **పడమర:** పంటబోదె తరువాత రోడ్డు మార్జిన్, **ఉత్తరం:** చెన్నూరి భాస్కరమ్మ గారి భూమి. **ఈ ఆస్తి శ్రీ దుర్గం శ్రీనివాసరావు, తండ్రి: దుర్గం మోహనరావు గారికి చెందినది.**

తేది : 06-07-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ బ్యాంక్ ఆఫ్ బరోడా



# విజయవాడ వార్త



## 'సాల్వ్ ఫర్ ఇండియా'కు 100 టీంల తొలిజాబితా

విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త :దేశంలో ఆవిష్కరణ వాతావరణం, ప్రోత్సహించడానికి రూపొందించిన సిఎస్ఆర్ కార్యక్రమం సాల్వ్ ఫర్ టుమారో 100 టీంల మొదటి జాబితా విడుదల చేసినట్లు శాంసంగ్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈషార్ట్‌లిస్ట్‌లో స్కూల్, యూత్‌ట్రాక్ నుండి ఒక్కో చోట 50 జట్లు న్నాయన్నారు. వీరిప్పుడు జాతీయ విద్య, ఆవిష్కరణ ప్లాట్‌లలో మరింతగా పోటీపడతారనా న్నారు.

## తెలుగు రాష్ట్రాల సిఎంల భేటీ ...



శనివారం హైదరాబాద్‌లో ఏపి సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)





# కిడ్నీ రోగుల మృత్యు ఘంటికలు!

## మృతుల మట్టిఖర్చుల మంజూరులోనూ వివక్ష!

ఎ కొండూరు, జులై 6, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో కిడ్నీ రక్కసి కోరల్లో చిక్కుకుని వందలాది ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా బాధితుల పక్షాన న్యాయ పోరాటాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా లేదని, వ్యాధి నివారణకు శాశ్విత నివారణ చర్యలు చేపట్టి ఉండే ఈ వందల మరణాలు జరిగి ఉండేవి కాదని సిపిఐ



మండల కార్యదర్శి మేకల డేవిడ్ విమర్శించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుని జీవించే అనేకమంది ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు తమకు ఉన్న కొద్దిపాటి ఆస్తులను అమ్ముకుని వైద్యం చేయించుకుంటున్నా లక్షలాది రూపాయలు ఆసుపత్రుల్లో ఖర్చుపెడుతున్నా రోగుల ప్రాణాలు ఆసుపత్రుల్లో హారీ అంటున్నాయని, చీమలపాడుకు చెందిన కొంగల రవికుమార్ అనే యువకుడికి కిడ్నీ జబ్బు సోకడంతో రూ.8లక్షలు ఆ కుటుంబం ఖర్చుపెట్టినా శుక్రవారం రాత్రి గుంటూరు ఆసుపత్రిలో కిడ్నీ వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ మృతి చెందాడు ఈ కిడ్నీ మృతుల విషయంలో ప్రభుత్వం గిరిజనులకు మట్టి ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబాలకు రూ.10వేలు అందచేస్తుందని, కాని మిగతా ఎస్సీ బిసి మైనార్టీ వర్గాల రోగులు చనిపోతే ఈ మట్టి ఖర్చులు మంజూరు చేయకుండా ఈ వర్గాలపట్ల వివక్ష చూపుతున్నారని కిడ్నీ రోగం ఏ కులం మతం అయినవారికైనా ఒకటేనని ప్రతి ఒక్క కిడ్నీ మృతులకు వివక్ష చూపకుండా రూ.10వేలు మట్టిఖర్చులు అందించి బాధిత పేద కుటుంబాలను ఆదుకోవాలని డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా ఈ తిరువూరు నియోజకవర్గానికి ఫెర్రీ నుండి కృష్ణాజలాల పైప్‌లైన్ ఏర్పాటు చేసి కృష్ణాజలాలు సరఫరా చేసి కిడ్నీ శాశ్విత నివారణ చర్యలు చేపట్టాలని, సింటెక్ ట్యాంకులకు నిలిచిపోయిన వాటర్‌ను ట్రాక్టర్ ట్యాంకర్లతో వెంటనే సరఫరా చేసి ఆదుకోవాలని వీరు డిమాండ్ చేశారు. పంబి మోహన్‌రావు, బోడా రాములు పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
# 27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002, ఫోన్ : 98312 00669, E-Mail: cs8332@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **మెస్సర్స్ సాయి వైష్ణవి ట్రేడింగ్స్, (అకౌంట్ నెం.4242008700001107 & 424200IL00000036)** ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, పార్టనర్: శ్రీమతి దాకరపు పార్వతి, హామీదారు: శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి దాకరపు పార్వతి, శ్రీమతి నిమ్మగడ్డ భూలక్ష్మి, శ్రీ నలకుర్తి ఇమ్మాన్యుయేలు బాబు, శ్రీ ఇవటూరి జయరామ్, శ్రీ మల్పూరి శ్రీనివాస్, శ్రీమతి మల్పూరి రాజేశ్వరి, శ్రీమతి కట్టా స్వరాజ్యం, బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, శ్రీనగర్ కాలనీ-424200, విజయవాడ. **డిమాండ్ నోటీసు తేది.29-09-2021,** ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం **తేది.30.06.2024** నాటికి **బకాయి రూ.1,74,57,766.51 పై.** (అక్షరాల ఒక కోటి డెబ్బై నాలుగు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల అరవై ఆరు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) + **తేది.01-07-2024** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 07-12-2021, భౌతిక స్వాధీనతా తేది : 23.05.2023 వ.నెం.1 ఆస్తి కొరకు**

**ఇ -వేలం తేది మరియు సమయం : 23-07-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 22-07-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 50,000/- |
|---|---|

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు

**1) శ్రీ మల్పూరి శ్రీనివాస్ మరియు శ్రీమతి మల్పూరి రాజేశ్వరి గార్ల పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.8692/2014, తేది:21.11.2014): ఐటమ్ నెం.1:** ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు, ద్వారకా రోడ్డు, రెవెన్యూ వార్డు నెం.25, సమీప డి.నెం.25-117, కొత్త డి.నెం.25-229/1, అర్‌యస్ నెం.450/1, ప్రస్తుత సబ్ డివిజన్ అర్‌యస్ నెం.450/6లోని మొత్తం 3767.80 చ॥గ॥ల విస్తీర్ణంలో 52.95 చ॥గ॥లు సమానమైన 44.22 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు ఉమ్మడి వాటాతో గల ఆస్తి. **హద్దులు: తూర్పు:** శ్రీ మాదినేని నరసింహరావు గారు అమ్మిన ఆస్తి, **దక్షిణం:** 30.00 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్డు కొంతమేర మరియు ఇంతియాజ్ బేగం గారి ఆస్తి కొంతమేర, **పడమర:** ఎస్.ఎస్.పికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** శ్రీ యనమదల వెంకట నరసింహరావు గారి ఆస్తి.

**ఐటమ్ నెం.2:** ఐటమ్ నెం.1లో తెలిపిన విధంగా 3767.80 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన గంధర్వ అపార్ట్‌మెంట్స్, బి-బ్లాకు, మూడవ అంతస్తు నందు 1025 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల కామన్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ నందు పార్కింగ్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.409 అన్ని ఈజిమెంట్రీ హక్కులతో కలదు. **(సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.8692/2014, తేది:21-11-2014 ప్రకారం). హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.410, **ఉత్తరం:** శ్రీ యనమదల వెంకట నరసింహరావు గారి ఆస్తి. **Latitude and Longitude:16.789356,80.851826**

| రిజర్వు ధర : రూ.21.00 లక్షలు, | బయానా (ఇఎమ్‌డి) : రూ.2.10 లక్షలు |
|---|---|

ఇ-వేలం నియమ నిబంధనలు:

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధికృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధికృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.
5. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.23.07.2024న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
6. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి **www.ibapi.in, www.tender.gov.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app** వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 05-07-2024 **SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ పంజాబ్ నేషనల్ బ్యాంక్



**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**
రీజనల్ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB బ్రాంచ్, విజయవాడ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSARB బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీత/హామీదారు వివరములు : శ్రీ తలారి సుమన్,** తండ్రి : వర ప్రసాదరావు, డి.నెం.6-50, బాపులపాడు, హనుమాన్ జంక్షన్, కృష్ణాజిల్లా - 521105. **(ఖాతా నెం.: (Housing Loan) - 25840600005298.**

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు |
|---|---|---|---|
| 01.08.2018 | 03.11.2018 | 04-11-2018 | తేది:01-07-2024 |

**చెల్లించవలసిన మొత్తం: తేది.22-08-2022** నాటికి **రూ.4,89,430.24 పై** (అక్షరాల నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.31-08-2018** నుండి వర్తింపచేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

**శ్రీ తలారి సుమన్ గారికి చెందిన ఆస్తి :** కృష్ణాజిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, వలివర్తిపాడు గ్రామం, వలివర్తిపాడు, అర్.ఎస్.నెం.69 లోని తూర్పు వైపున గల ఎ.2.00 సెంట్ల ఖాళీ నివాస స్థలం మొత్తంలో 500 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** చెన్నూరి భాస్కరమ్మ గారి భూమి - 62', **దక్షిణం :** ఈ షెడ్యూలు ఆస్తిలో వదిలిన దారి మరియు అక్కడి తరువాత దుర్గం శ్రీనివాసరావు గారి భూమి - 72'.50", **పడమర:** ఈ రోజున పుప్పాల గీత గారికి అమ్మిన స్థలం - 62", **ఉత్తరం :** శాయని వెంకట సుబ్బారావు గారి భూమి మరియు ఇతరులు - 72'.50".

తేది : 06-07-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ బ్యాంక్ ఆఫ్ బరోడా



**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**
రీజనల్ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB బ్రాంచ్, విజయవాడ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSARB బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSARB బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీత/హామీదారు వివరములు : ఋణగ్రహీత: శ్రీ నందూరి సాంబ శివరావు,** తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం.16/202, యస్ఆర్‌యమ్‌టి రోడ్డు, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. **హామీదారు: శ్రీ నందూరి వీర వెంకట ప్రసాద్,** తండ్రి: స్వాములు, డి.నెం. 16/202, ఎస్ఆర్ఎమ్‌టి రోడ్డు, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. **(ఖాతా నెం.: (Fish Tank) - 25840500000121.**

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు |
|---|---|---|---|
| 05.12.2019 | 12.02.2020 | 16-02-2020 | తేది:01-07-2024 |

**చెల్లించవలసిన మొత్తం: తేది.22-08-2022** నాటికి **రూ.1,07,89,671/-** (అక్షరాల ఒక కోటి ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.30-09-2019** నుండి వర్తింపచేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

**హామీదారు - నందూరి వీర వెంకట ప్రసాద్ గారి పేరున గల నివాస ఖాళీ స్థలం :** కృష్ణాజిల్లా, కౌతారం సబ్ రిజిస్ట్రీ, గుడ్లవల్లేరు మండలం, కూరాడ గ్రామం, గ్రామ పంచాయితీ ఏరియా, అర్.ఎస్.నెం.41/5 లోని మొత్తం ఎ.0.38 3/4 సెంట్ల విస్తీర్ణం గల మాగాణి భూమి నందూరి వీర వెంకట ప్రసాద్ గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** శేషం జనార్ధనరావు గారి భూమి, **దక్షిణం :** రోడ్డు దాటిన తదుపరి ఇరిగేషన్ బోదె, **పడమర:** చింతమనేని చలపతిరావు గారి భూమి, **ఉత్తరం :** ఇరిగేషన్ బోదె.

తేది : 06-07-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ బ్యాంక్ ఆఫ్ బరోడా

july 7MN 6 PG-GNT.qxd:july 7MN 6 PG-GNT.qxd 01/01/01 7:05 AM Page 1



# పల్నాడు జిల్లా వార్త



## పెంపుడు జంతువులకు ఉచిత టీకాలు



యడ్లపాడు, జులై 6, ప్రభాతవార్త : జ్యూరోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత టీకా పంపిణీ కార్యక్రమం చేపట్టటం జరిగిందని యడ్లపాడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ప్రతి సంవత్సరం పెంపుడు జంతువులకు సంబంధించి జ్యూరోసిస్ దినోత్సవం జరుపుకుంటామని, ఇందులో భాగంగా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వాటికి ప్రభుత్వం ఉచిత టీకాలందిస్తుందని, కావున పెంపుడు జంతువుల పెంపకం దారులు విధిగా తమ జంతువులకు టీకాలను వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో ఇరువురికి గాయాలు



యడ్లపాడు, జులై 6, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామం వద్ద జాతీయ రహదారి 16వ నంబర్ సర్వీసు రోడ్డులో జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసుల కథనం ప్రకారం యడ్లపాడుకు చెందిన పి సుతీష్‌బాబు, షేక్ చాన్‌షా శనివారం ద్విచక్ర వాహనంపై యడ్లపాడు వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పటంతో అదే మార్గంలో వెళుతున్న టాటాఏస్ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టిందని, ప్రమాదంలో సతీష్‌బాబు, చాన్‌షా గాయపడ్డారు. రోడ్డు భద్రతా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో రోడ్డుపై పడ్డ బాధితులకు చెందిన 35వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. క్షతగాత్రులను చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు.

## 'చట్టాలపై అవగాహన కలిగియుండాలి'

యడ్లపాడు, జులై 6, ప్రభాతవార్త : భారతీయ న్యాయవ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయసంహితలోని శిక్షలు, చట్టాలపై పిల్లలందరూ అవగాహన పెంచుకోవాలని సిడిపివో జి శాంతకుమారి పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమంలో



అమె పాల్గొని ప్రసంగించారు. తదుపరి డిసిపివో ఎమ్ శౌరి మాట్లాడుతూ బాలల హక్కుల గురించి తెల్సుకోవాలని, ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వాటి పరిష్కారం కొరకు 1098కి కాల్‌చేయాలని తెలిపారు. న్యాయవాది ప్రశాంతి మాట్లాడుతూ బాల్యవివాహాల వలన కలిగే నష్టాలు వాటికి సంబంధించిన శిక్షలు, న్యాయ సలహాల గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపివో నిర్మల రావి, సెక్టార్ సూపర్‌వైజర్ జోజమ్మ, కె వెంకటరమణ, జిఎమ్ఎస్‌కె సావిత్రి, ఎడబ్లూ టి పున న్నమ్మ, బి సుధారాణి, అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా డిప్యూటీ రిజిస్ట్రార్ యు.నాగ శ్రీనివాస్ వ్యవహరించారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి డి.శ్రీనివాస్, ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎం.రామ్మోహన్, మేనేజర్ నాగేశ్వరరావు, సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ స్వర్ణ చిన్నరామిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సభ్యులు సహకార ప్రతిజ్ఞ చేశారు. మొత్తం 54 అంశాలను ఎంచుకొని కేంద్ర ప్రభుత్వం 17 లక్ష్యాలతో ముందుకు వెళ్తుందన్నారు. ఉద్యోగ భద్రత, నైపుణ్యాల అభివృద్ధి, సామాజిక రక్షణ తదితర అంశాలు ప్రధానమైనవని తెలిపారు. కార్యక్రమంలో జిడిసిసి బ్యాంక్ సిబ్బంది, సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత

మాచర్ల, జూలై 6 ప్రభాతవార్తః మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు రాంసా సంస్థ ఆధ్వర్యాన మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే ప్లేట్లను అందజేశారు.



ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో అల్లి సురేష్ వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. పల్నాడు ప్రాంతంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధికి రాంసా సంస్థ కృషి చేస్తోందని కొనియాడారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. సంస్థ గౌరవాధ్యక్షురాలు బైరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామిరెడ్డి విజయకుమారి, అమరలింగారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ వైద్యశాలలో సిబ్బంది కొరత తీర్చాలి

### - మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసిన బీజేపీ నేతలు



మాచర్ల, జూలై 6 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాలలో సిబ్బంది కొరతను తీర్చాలని ఆర్యోగ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మాచర్ల బీజేపీ నేతలు కోరారు. శనివారం మంత్రిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారని బీజేపీ నేతలు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో అసెంబ్లీ కన్వీనర్ నాసరయ్య, విజయ్‌కుమార్, అమర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు మిస్టరీని చేధించిన పోలీసులు

### వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్య: -గురజాల డీఎస్పీ శ్రీనివాసరావు

మాచర్ల, జూలై 6 ప్రభాతవార్తః వివాహేతర సంబంధం స్నేహితుల మధ్య చిచ్చుపెట్టింది. తన స్నేహితుడిని దారుణంగా గొడ్డలితో నరికి చంపేలా చేసింది. వెల్దుర్తి మండలం మిట్టమీదపల్లెలో ఈనెల 4వ తేదీన జరిగిన చిన వెంకటరెడ్డి హత్య కేసును పోలీసులు చేధించారు. అతని స్నేహితుడు పోలిరెడ్డి హత్యగావించినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పట్టణంలోని రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్లో గురజాల



డీఎస్పీ శ్రీనివాసరావు హత్య కేసు వివరాలను శనివారం వెల్లడించారు. మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన పులి చిన వెంకటరెడ్డి, జింకల పోలిరెడ్డిలు స్నేహితులు. వీరువురు పద్మ అనే మహిళతో సహజీవనం చేస్తున్నారు. దీనిపై చిన వెంకటరెడ్డి, పద్మలను పోలిరెడ్డి మందలించారు కూడా. అయితే పోలిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ తనకు చికిత్స చేయించాలని చిన వెంకటరెడ్డికి రూ. 3 లక్షల దాకా ఇచ్చాడు. చికిత్స చేయించుకున్న అనంతరం తన చికిత్సకు రూ. 60 దాకా మాత్రమే ఖర్చు అవుతుందని, మిగిలిన డబ్బు ఇవ్వాలని చిన వెంకటరెడ్డిని కోరడంతో ఈ విషయంలో స్నేహితులిరువురికి ఘర్షణ జరిగింది. ఈనెల 4వ తేదీన గ్రామంలోని పొలాలకు వెళ్లి వారివురు మద్యం సేవించారు. చిన వెంకటరెడ్డి మద్యం మత్తులో ఉన్న సమయంలో పోలిరెడ్డి గొడ్డలితో చినవెంకటరెడ్డి మెడపై విచక్షణా రహితంగా నరికి చంపి పరారయ్యాడు. కాగా నిందితుడు పోలిరెడ్డిని పోలీసులు వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు చెక్‌పోస్టు వద్ద అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

## చంద్రబాబు హయాంలోనే విద్యకు పునర్వైభవం

రెంటచింతల, జూలై 6 ప్రభాతవార్తః ప్రతి విద్యార్థి ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉండాలని, పేదవానిగా పుట్టడం తప్పు కాదని, మనం చదువుకున్న విద్య ఎదుగుదలతోపాటు సమాజంలో గుర్తింపు



తీసుకొస్తుందని టీడీపీ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక గిరిజన సంక్షేమ గురుకులంలో ఐదు నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న 240 మంది విద్యార్థులకు విద్యాకిట్లు అందించారు. ఈ సందర్భంగా సుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. గురువును గౌరవించిన వారు సమాజంలో ఉన్నతమైన జీవితం అనుభవిస్తారన్నారు. అందరూ బాగా చదువుకొని ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ మోహన్‌రావు, టౌన్ అధ్యక్షుడు రాజారెడ్డి, రామకృష్ణ, రాజ్‌కుమార్, మల్లయ్య, సిద్ధయ్య, థామస్, సామేలు, రవి, శ్రీను, శౌరీనాయక్, మునినాయక్, రామకోటేశ్వరరావు, బేగం, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## అజాగ్రత్తగా ఉంటే ప్రమాదం.. టీకాలతోనే రక్ష



రెంటచింతల, జూలై 6 ప్రభాతవార్తః జంతువులను పెంచుకునే సంస్కృతి సమాజంలో బాగా పెరిగిందని, ఈ నేపథ్యంలో వాటికి సకాలంలో టీకాలు వేయించకపోవడం, పరిశుభ్రంగా లేకపోవడం వలన వ్యాధులు భారిన పడి యజమానులు సైతం అస్వస్థతకు గురవుతారని పశువైద్యాధికారి బషీర్ చెప్పారు. శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని రెంటచింతల పశువైద్యశాలలో నిర్వహించారు. జూలై 6న జరుపుకునే ఈ దినోత్సవం రోజున ఉచితంగా రేబీస్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. 42 పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు.

## ఇసుక ఉచిత పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలి : కలెక్టర్

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ అమలుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 1న సామాజిక



పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. రానున్న మూడు నెలల కాలంలో ఉచిత ఇసుక పాలసీ అమలుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. జిల్లా కలెక్టర్లు, గనులు, భూగర్భశాఖ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళాలనే ఆదేశాలు ప్రభుత్వం నుండి వచ్చాయన్నారు. పల్నాడు జిల్లాలో ఆరు ఇసుక రీచ్‌లలో రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఆరు ఇసుక రీచ్‌లలో రెవిన్యూ అధికారులు పంచనామా నిర్వహించి లిఖితపూర్వకంగా ఇసుక నిల్వలు తీసుకోవాలన్నారు. ఇసుక రీచ్‌లలో ఇన్‌చార్జిలను నియమించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వినాయకం, గనులు, భూగర్భశాఖ అధికారిణి నాగిణి తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ సేవలు అమూల్యం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలు అమూల్యమైనవని, అన్ని వర్గాలకు మంచి చేసే అనేక కార్యక్రమాలను ఆయన ఆనాడే చేశారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాబు



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ఉద్ధరణకు ఆయన విశేషమైన కృషి చేశారన్నారు. జాతి హక్కుల కోసం నిరంతరం శ్రమించారన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో చేసిన కృషి గొప్పదన్నారు. సామాజిక సమానత్వంపై అందరిని చైతన్యపరిచేందుకు ఎన్నో ఉద్యమాలను నడిపారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత శ్రామికునిగా చరిత్రలో బాబు జగ్జీవన్‌రామ్ నిలిచారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో ప్రజారోగ్యానికి ఎంతో మేలు

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : క్రీడలతో ప్రజా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణాన్ని ఆయన వివిధశాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.



వసతులను క్రీడాకారులకు సంబంధించి మరింత మెరుగుపరచాలన్నారు. అదే విధంగా ప్రజలు స్టేడియాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద స్టేడియం నరసరావుపేటలో ఉండటం ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమన్నారు. శారీరకంగా, మానసికంగా, ఉత్సాహంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు ఉదాశీనంగా వ్యవహరించవద్దన్నారు. ప్రతి రోజూ స్టేడియంలో వసతుల గురించి పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజా అవసరాలను తీర్చే బాధ్యత మనపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.

## సిపిఎం ఎప్పటికీ ప్రజల పక్షమే : ప్రజా సంఘాలు

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : సిపిఎం ఎప్పటికీ ప్రజలపక్షమేనని పేదవర్గాల గొంతుక వినిపిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు డిఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ 70 సంవత్సరాల వయస్సు ఉన్న రామారావుపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆయన తల్లికి 90 సంవత్సరాలు ఉంటాయని ఆమెను సైతం గాయపరడం అన్యాయమన్నారు. దాడి జరిగిన తీరు దుర్మార్గమన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. అదనపు ఎస్పీ లక్ష్మీపతికి ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, నాయకులు హరిబాబు, విజయ్‌కుమార్, రాధాకృష్ణ, గద్దె చలమయ్య, డి.శివకుమారి, శిలార్‌మసూద్, కూరపాటి కృష్ణ, కంభాల ఏడుకొండలు, జక్కా బ్రహ్మయ్య, సాంబయ్య, నల్లపాటి రామారావు, వై.వెంకటేశ్వరరావు, ఎస్.కె.జిలానీమాలిక్ లు వినతిపత్రం అందజేశారు.

## వైఎస్సార్ జయంతిని విజయవంతం చేయండి : గోపిరెడ్డి

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : దివంగత సిఎం వైఎస్సార్ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం



స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు, ఉమ్మడి రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ సేవా కార్యక్రమాలను వై.ఎస్.రాజశేఖరరెడ్డి అందించారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, మాజీ సిఎం వై.ఎస్.జగన మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అద్భుతమైన పాలన, సంక్షేమం అందించిందన్నారు. ఒంటరిగా పోటీ చేయడం, అబద్దపు హామీలను ప్రజలు నమ్మడం వంటి కారణాలతో ఓటమిపాలు కావాల్సి వచ్చిందన్నారు. 2029లో ఖచ్చితంగా ప్రజలు తిరిగి వైకాపా వెంట నడుస్తారని, అధికారంలోకి వచ్చి తీరుతామన్నారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య చికిత్స విధానాలపై అవగాహన

నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త : ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య చికిత్స విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా శకుంతల హాస్పటల్స్ వైద్యులు డాక్టర్ ఐలా శ్రీనివాస్, శ్రీదత్త హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ పాల్గొని మాట్లాడారు.



ప్రధానంగా హార్ట్ ఫెయిల్యూర్, కామెర్లు తదితర అంశాలపై సమీక్ష, హాజరైన సభ్యులకు అవగాహన వారు కల్పించారు. గతంలో ఆయా విభాగాలకు సంబంధించి నిర్వహిస్తున్న చికిత్సలు, ప్రస్తుతం చికిత్సా విధానంలో వచ్చిన అడ్వాన్స్‌డ్ పద్ధతులను వారు వివరించారు. వైద్యులు ఎప్పటికప్పుడు నూతన పద్ధతులపై అవగాహనతో ముందుకు వెళ్తే మంచి ఫలితాలను వైద్యరంగంలో సాధిస్తామని డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ ఐలా శ్రీనివాస్ లు అన్నారు.

## తొండెపి వీరయ్యకు ఘననివాళి

నాదెండ్ల,జులై6,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు తొండెపు వీరయ్య శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గణపవరంలోని వారి నివాసంలో ఉన్న తొండెపు వీరయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యడవల్లి భూముల సమస్య పరిష్కరించాలని ప్రత్తిపాటికి వినతి



చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వ హయంలో భూములను పోగొట్టుకున్న యడవల్లి దళిత, గిరిజన రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలని కోరుతూ శనివారం శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కలుసుకొని వినతిపత్రం అందచేశారు. నష్టపోయిన దళిత గిరిజన రైతులకు న్యాయం చేయాలని, లేదా తిరిగి వారి భూములను వారికి అప్పచెప్పాలని వారు కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను పునరుద్ధరించి భూములను అప్పచెప్పాలని కోరారు. 20మంది దళిత, గిరిజన రైతులపై అన్యాయంగా పెట్టిన కేసులను కూడా తీసివేయించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు సాతులూరి లూథర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు యం విల్సన్, దళిత రైతులు కాకాని రోశయ్య, తాళ్లూరి వెంకట్రావు, తంగిరాల వెంకటస్వామి, వేల్పుల శ్యాం, కె శివ, సుందరరావు, దయామణి, సునీత, సంపత్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సుభాని మేస్త్రిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: పట్టణంలోని 18వ వార్డుకు చెందిన యంబిటి సుభాని మేస్త్రి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయన ఆరోగ్య నిమిత్తం ఇంటివద్ద చికిత్స పొందుతున్నారు. శనివారం మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి యంబిటి సుభాని మేస్త్రి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, ఎస్ఎస్ సుభాని, ఆరికట్ల కోటేశ్వరరావు, మద్దూరి వీరారెడ్డి, గట్టినేని రమేష్, షేక్ రఫీ,ముల్లా కరిముల్లా తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## జవ్వాజి బుచ్చిబాబుకు మాతృవియోగం



చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: టిడిపి సీనియర్ నాయకుడు జవ్వాజి బుచ్చిబాబు తల్లి అన్నపూర్ణమ్మ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి వారి స్వగ్రామమైన నకరికల్లు మండలం చల్లగుండ్ల వెళ్లి అన్నపూర్ణమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పొలం కబ్జా చేశారంటూ మాజీ మంత్రి రజనీపై ఫిర్యాదు



చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: మాజీమంత్రి రజిని, తన అనుచరులతో కలసి పసుమర్రు గ్రామ శివారులో ఉన్న తనకు చెందిన ఒక ఎకరం పొలాన్ని కబ్జా చేసిందని, తిరిగి తనకు ఇప్పించమని శనివారం పసుమర్రు గ్రామానికి చెందిన బాధితుడు శ్రీరామ్ వెంకటేశ్వరరావు చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావుకు, రూరల్ సిఐకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు శ్రీరామ్ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 1987వ సంవత్సరంలో పసుమర్తి గ్రామ శివారులో ఒక ఎకరం పొలం తాను కొన్నానని, అప్పటినుంచి ఆ పోలం తన ఆధినంలోనే ఉన్నదని పేర్కొన్నారు. ఆ పొలం అప్పటినుంచి నేటివరకు యూనియన్ బ్యాంక్ తనఖాలో ఉన్నదని వివరించారు. అయితేమాజీమంత్రి విడదల రజిని మద్దినగర్‌లో ఒక కంపెనీ కొనుగోలు చేసిందని, ఆ కంపెనీ ముందు 34 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారిని వారు ఖాళీ చేయకపోవడంతో తన పొలంలో ఒక్కొక్కరికి 1.25 సెంట్లు చొప్పున తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించిందని వివరించారు. దీని తాలూకా తనకు ఎటువంటి డబ్బులు చెల్లించలేదని తెలిపారు.అంతేకాక ఈ విషయం బైటకు చెపితే చంపుతామని మంత్రి కుటుంబసభ్యులు బెదిరించారని వివరించారు. తన పట్టాదారు పాస్ పుస్తకాలు రద్దు చేయకుండా తాను హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నానని వివరించారు. అయితే తన గ్రామంలో రైతుల వద్ద మాజీమంత్రి లంచంగా తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వడంతో తాను కూడా స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, యంపి శ్రీకృష్ణదేవరాయలను కలువగా చిలకలూరిపేట రూరల్ సిఐకి పిర్యాదు చేయమని తెలపడంతో ఈ రోజున రూరల్ సిఐకి ఈ విషయంపై పిర్యాదు చేశానని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ తనకు న్యాయం చేస్తానని తెలిపారని వెంకటేశ్వరరావు తెలిపారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘననివాళి



చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు డాక్టర్ ముఖర్జీ చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ టి జయరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పి బ్రహ్మానందం, పార్టీ నాయకులు టి సత్యనారాయణ, కస్తూరి వెంకటేశ్వర్లు, మల్లెల శివనాగేశ్వర రావు, టి మహేష్, బి నాగరాజు, వంకాయలపాటి వంశీ, ఉప్పాల బాస్కరరావు, డాక్టర్ జాన్, ఐతా ప్రసాద్, కొప్పురావూరి నాగేశ్వరరావు, ఫణీ, నాగేంద్రం, నందిగం రాజు, శ్రీనివాసరావులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, అన్నపరెడ్డి లక్ష్మణ్, కుప్పం కళ్యాణదుర్గారావు, పోతవరం సుభాని, నాగేశ్వరరావు, రాయుడు, గుమ్మా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో పురుషోత్తమపట్నం మంచినీటి పైపునకు మరమ్మతులు



చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: పురపాలక సంఘ పరిధిలోని పురుషోత్తమపట్నం వద్ద ప్రధాన మంచినీటి పైప్‌లైన్‌కు లీకు ఏర్పడి నీరు వృధాగా పోతున్నవి. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వెంటనే ఆ లీకులను అరికట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడమని మున్సిపల్ కమీషనర్ గోవిందరావు, డిఈ తోట వెంకటరమణలను ఆదేశించారు. కాగా అక్కడకు సిబ్బందితో పాటు శనివారం కమీషనర్, డిఈలు వెళ్లి ఆ లీకులను సరిచేయించి నీరు వృధా కాకుండా తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ప్రాంతాలలో తాగునీటి పైప్‌లైన్లకు ఏమైనా లీకులు ఏర్పడినచో వెంటనే తెలియచేయవలసినదిగా ప్రజలకు తెలియచేశారు.

## భారతీయ ధర్మ పరిరక్షకుడు రాహుల్‌గాంధీ : రాధాకృష్ణ



చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: భిన్నమతాలు, భిన్న సంస్కృతులు, భిన్న ధర్మాల సమ్మిళితమైన భారతీయ ధర్మ పరిరక్షకుడు రాహుల్‌గాంధియని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. భారతీయ విశిష్ట ధర్మమైన భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతానికి రాహుల్ గాంధి ప్రతీక అని అన్నారు. అన్నిమతాల మూల సూత్రం శాంతి, సహనం, సత్యం, అహింసలేనని రాహుల్ గాంధి పేర్కొన్న దాంట్లో తప్పేమిటో చెప్పాలని బిజెపి నాయకులను, పాలకులను రాధాకృష్ణ ప్రశ్నించారు. హిందువుల ఆరాధ్యదైవమైన పరమశివుడు ప్రభోదించిన, ఇస్లాం సిద్ధాంత కర్త మహ్మద్ ప్రవక్త ప్రవచించిన, జీసస్ క్రీస్తు భోదించిన, సిక్కుమతానికి చెందిన గురునానక్ వివరించి చెప్పిన శాంతి, సత్యం, సహనం, సౌశీల్యం, అహింసల గురించేనని రాహుల్‌గాంధి చెప్పింది కూడా అదే అయినప్పుడు ఎందుకు విమర్శిస్తున్నారో చెప్పాలని రాధాకృష్ణ ప్రశ్నించారు. రాహుల్‌గాంధి పార్లమెంట్‌లో మాట్లాడుతున్నప్పుడు ప్రధాని మోడీ ఎదురుగా ఉండికూడా తప్పులుంటే ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపినప్పుడు కూడా ప్రధాని మోడీ కేవలం తాను చేసిన అభివృద్ధి గురించి మాత్రమే చెప్పారు అంటే రాహుల్‌గాంధి మాటలను అంగీకరించినట్లే కదా అని అన్నారు. వివాదాలు, విభేదాలు సృష్టించడం మాని ప్రజలందరికి ప్రధాని తండ్రి వలే వివక్షలేని ప్రేమను పంచాలని రాధాకృష్ణ సూచించారు.

## బాబూ జగజ్జీవన్‌రాంకు ఘననివాళి

చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త: భారతదేశ మాజీ ఉప ప్రధాని, సంఘసంస్కర్త, రాజకీయవేత్త బాబు జగజ్జీవన్‌రాం వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎస్‌సి సెల్



అధ్యక్షుడు కొండా వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బాబు జగజ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్‌ఖాన్, టిడిపి నాయకులు మద్దుమాల రవి, గట్టుపల్లి మాణిక్యారావు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని జగజ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

july 7MN 7 PG - GNT.qxd:july 7MN 7 PG - GNT.qxd 01/01/01 7:02 AM Page 1



## జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి: నరేంద్ర

పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త: డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక రేపల్లె బస్టాండ్ సెంటర్‌లోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద 38వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన ఘనత జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుందన్నారు తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరె వరప్రసాద్, షేక్ బాజిసాహెబ్, అహ్మద్‌ఖాన్, ఎద్దు సోంబాబు తదితరులున్నారు.



## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి: 'అంబటి'

పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త: భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు కృషి చేసిన మహనీయుల త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం జరిగిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్‌రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని చెప్పారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ 50సంవత్సరాలపాటు నిరంతరాయంగా పార్లమెంట్ సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారన్నారు. 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారన్నారు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్‌రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారన్నారు. ఎంపిపి భవనం పద్మలీల, ఆకుల వెంకటేశ్వరరావు, గేరా సంజీవ్, మల్లెలరాజు, బొనిగల నాగమల్లేశ్వరరావు, జాలాది యానాదిరావు, చింతలపూడి మురళీకృష్ణ, దేవరకొండ గోపి, సిరిల్ తదితరులున్నారు.



## విధ్వంసాన్ని సృష్టిస్తున్న 'కూటమి' ప్రభుత్వం

పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో,నియోజకవర్గంలో అనుకోని రీతిగా ఓటమి చెందాక మొట్టమొదటిసారిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు ముఖ్య అతిథిగా, నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ నియోజకవర్గస్థాయి ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ఎంపిటీసిలు, సర్పంచ్‌లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలపై విధ్వంసాన్ని సృష్టిస్తుందన్నారు. గతంలో ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చి పరిపాలన చేసినప్పటికీ ఎన్నడూ లేని విధంగా కొత్త ఒరవడికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విధానం ప్రజాస్వామ్యంలో సరైనది కాదన్నారు. వైకాపా కార్యకర్తలు, నాయకులు ఓటమి చెందామని నిరుత్సాహ పడకుండా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తే 2029లో తప్పకుండా మనం విజయం సాధిస్తామన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, దళితుల అభ్యున్నతికి దళితేతరుడైన జగన్మోహనరెడ్డి కృషి చేశాడన్నారు. దేశ రాజకీయాల్లో దళితుల అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు దళితేతరుడు కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తల సూచనలను, మనోభావాలను ఎప్పటికప్పుడు పార్టీ హైకమాండ్‌కు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోటములు సహజమని, అయితే తాను కార్యకర్తల మనోభావాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేయలేకపోవడం, వారితో పూర్తిస్థాయిలో ఇంట్రాక్టు అయ్యేందుకు సమయం లేకపోవడం వల్లే ఓటమి చెందినట్లు భావిస్తున్నానన్నారు. తనతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు కృజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చాలాకాలం పాలన చేయలేదన్నారు. సమావేశంలో పొన్నూరు, పెదకాకాని ఎంపిపిలు భవనం పద్మలీల, తుల్లిమిల్లి శ్రీనివాస్, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ, మన్నెం వేణుగోపాలరావు, పెదకాకాని ఎంపిటిసి షానాజ్, చాగంటి మురళీమోహనరెడ్డి, పల్లెపాటి కోటేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, లంకపోతు పిచ్చిరెడ్డి, జాలాది యానాదిరావు, బొనిగల నాగమల్లేశ్వరరావు, వీరయ్య, తిరుపతయ్య, ముక్కాల విజయబాబు,మల్లెలరాజు, సోమన్నదొర, చింతలపూడి మురళీకృష్ణ, పెరవలి మస్తాన్‌రావు, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



## విజ్ఞాన్స్‌లో ఘనంగా భారత్ పిచథాన్ 3.0

పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆఫీస్ ఆఫ్ డీన్ ప్రమోషన్స్ కొలాబరేషన్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్, విజ్ఞాన్ టీబీఐ, ఈసెల్, హెడ్‌స్టార్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో భారత్ పిచథాన్ 3.0కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలతో సంభాషించి వారిని ప్రోత్సహిస్తూ, పారిశ్రామిక వేత్తలకు విజ్ఞాన్ అందిస్తున్న సహకారం గురించి మాట్లాడారు. స్టార్టప్‌లు అభివృద్ధి చెందడానికి, పరిశ్రమ నిపుణులు పెట్టుబడిదారులతో కనెక్ట్ అవ్వడానికి ప్లాట్‌ఫారమ్‌లను అందించడం ఈ ఈవెంట్ ప్రధాన ఉద్దేశ్యమని తెలియజేశారు. మరోముఖ్య అతిథి రాజోర్‌పే కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్స్ లీడ్ ఈషిత మహేశ్వరి మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి కావలసిన ఆర్థిక తోడ్పాటును కూడా అందిస్తామన్నారు. ఎవరికైనా కొత్త ఐడియాలు ఉన్నట్లయితే వాటిని వెంటనే అభివృద్ధి చేసి మార్కెట్‌లోకి విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జెల్ప బమాక్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జరన్ భగ్వాగర్, ఏజీఆర్ కార్పోరేట్ కన్సల్టంట్స్ సీఈవో వరుణ్ ఏజీరెడ్డి, నాంది వెంచర్స్ కోఫౌండర్ వికాస్ కాట్రగడ్డ, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వామివారి సేవలు విస్తృతం: శాంతి ఋషి కుమార్ నంబూద్రి

పొన్నూరు, జూలై 6,ప్రభాతవార్త: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ పేరుతో దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సంఘాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు కేరళలోని శబరిమల మాలికాపుర దేవస్థానం మేలు శాంతి ఋషికుమార్ నంబూద్రి తెలిపారు. చేబ్రోలులో బ్రహ్మ దేవాలయం ఉన్నట్లు తెలుసుకొని స్వామివారి విశిష్టతను దర్శించుకునేందుకు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప భక్తులు ఏబిఏపీ కమిటి సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శత్రుముఖ బ్రహ్మలింగేశ్వర స్వామి, నాగేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యప్ప దాస్ మాట్లాడుతూ నెలకల్ ప్రాంతంలో కేటాయించాలని ఇప్పటికే కేరళ ప్రభుత్వాన్ని ట్రావెల్‌కోర్ సంస్థానాన్ని కోరడం జరిగిందన్నారు. త్వరలోనే తెలుగు ప్రజల కోసం విడిది భోజన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శంకరాచార్యులు, స్థానిక అయ్యప్పభక్తులు ముక్కాల శ్రీనివాసరెడ్డి, తిరుపతయ్య, శ్రీనివాసరావు తదితరులున్నారు.



## బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

మంగళగిరి, జూలై 6,ప్రభాతవార్త : అణగారిన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని గుంటూరుపార్లమెంట్ టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు వేమూరి మైనర్‌బాబు అన్నారు. మంగళగిరి టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళగిరి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. నాయకులు,కార్యకర్తలు,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తబస్టాండ్ కూడలి ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఎర్రగుంట్ల భాగ్యరావు, వెలగపాటి విలియం,దిడ్ల సత్యానందం,పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ ,నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఇబ్రహీం, మోహనరావు, కట్టెపోగు వెంకయ్య,సుందరయ్య,కట్టెపోగు ఉదయ్‌భాస్కర్,లక్ష్మీ,చావలి ఉల్లయ్య పాల్గొన్నారు.



## ఉచిత ఇసుక నూతన విధానం అమలు : కలెక్టర్

బాపట్ల,జులై6,ప్రభాతవార్త: ఉచిత ఇసుక నూతన విదానాన్నిరాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇసుక నూతన విధానంపై జిల్లా స్థాయి కమిటి సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటమురళీ మాట్లాడుతూ ఇసుక వనరులు ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఇసుక పాత విధానం లోబిష్టంగా ఉందని ప్రభుత్వం గుర్తించి ఇసుక కొరకు ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన విదానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఉచిత ఇసుక విదానంలో ప్రజలందరికి ఇసుకను అందుబాటులోకి తెచ్చిందన్నారు. జి సి కె ఎస్ ఏజన్సీల నుంచి ఇసుక స్టాక్ పాయింట్లను స్వాదీనం చేసుకోవాలని ఆర్‌డివోలు ,తహశీల్దార్‌లను అదేశించారు.మండల స్థాయిలో ప్రత్యేక టీమ్‌లు నియమిస్తామన్నారు. ప్రజలు స్వేచ్చగా ఇసుకతీసుకు వెళ్ళడానికి ప్రభుత్వం అమోదించిందన్నారు. ఈ నెల 8వ తేది నుంచి ఉదయం 6 గంటల నుంచి ఇసుక వినియోగదారులకు ఉచితంగా ఇవ్వనుందన్నారు.రేవలు వదనద వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు ప్రయాణం ఖర్చులు మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు.ప్రజల కోరిక మేరకు మైన్స్ అండన జియలజి వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు ఉంచామన్నారు. వినియోగదారులు తమ అదార్ ఇతర ధ్రువీకరణ పత్రాలను చూపి ఇసుక తీసుకోవచ్చునన్నారు. జిల్లాలోని ఆరు ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద 72.736 మెట్రిక్ టన్నులు ఇసుక విక్రయానికి సిద్దంగా ఉందన్నారు. వినియోగదారుడి నుంచి డిజిట్ పేమెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఒక వ్యక్తికి ఒక రోజులో కేవలం 20 టన్నులు మాత్రమే తీసుకువెళ్ళడానికి అనుమతినిస్తారన్నారు. వినియోగదారులకు ఎటువంటి సమస్యలు రాకుండా భవన నిర్మాణదారులకు భారం లేకుండా ఉచిత ఇసుక విదానం అమలులోకి వచ్చినందున అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే అధికారులే బాధ్యులవుతారన్నారు. ఉచిత ఇసుక విధానం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇసుక నిరంతరం అందుబాటులో ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు.స్టాక్ పాయింట్ల వద్ద ప్లెక్సీలు ,బ్యానర్లు ఏర్పాటు చేయాని సూచించారు.సచివాలయం సిబ్బందిలో ఒకరిని స్టాక్ పాయింట్ల వద్ద నియమించాలన్నారు. ప్రస్తుతం బాపట్ల మండలం మార్కెట్‌యార్డులోని ఇసుక స్టాక్ పాయింట్ లో 15వేల450 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. వేటపాలెం జాతీయ రహదారి వద్ద స్టాక్ పాయింట్‌లో 4,053మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. అద్దంకిమండలం అనమనమూరు స్టాక్ లో 10374 మెట్రిక్ టన్నులు,అద్దంకి తిమ్మాయపాలెం స్టాక్ పాయింట్‌లో 5,103 మెట్రిక్ టన్నుల మార్టూరు స్టాక్ పాయింట్ 2.897 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక స్టాకన పాయింట్ల వద్ద దస్త్రాలు పక్కాగా ఉండాలని సూచించారు.వాహనదారు నిబందనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వితలేశ్వరరావు,జిల్లా రెవిన్యూ అదికారి సిహెచ్ సత్తిబాబు,గనులశాఖ ఏడి రాజేష్,డిపివో సురేష్,డిపవో రవికుమార్,ఆర్డీవోలు,డిఎస్‌పిలో లు తహశీల్దార్,తదితరులు పాల్గొన్నారు.



## భారత సైన్యంలో చేరడానికి అన్‌లైన్ ద్వారా దరఖాస్తులు

బాపట్ల,జులై6,ప్రభాతవార్త: ఆగ్నివీర్ వాయు భారత సైన్యంలోకి చేరడానికి అన్‌లైన్ ద్వారా దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు భారత వైమానిక దళం నాన్ కమీషన్ అఫీసర్ ఎన్ సందీప్ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆగ్నివీర్ వాయు పై అనుభంద శాఖల అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ సందీప్ మాట్లాడుతూ భారత సైన్యంలోకి యువకులు చేరడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిదన్నారు. ఈ నెల 8వ తేది నుంచి 28 తేది వరకు అన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకో వచ్చునన్నారు. 2004 జులై మూడు నుంచి 2008 జనవరి 3వ తేది మద్యలో జన్మించిన వారే అర్హులన్నారు. భారత సైన్యంలో చేరాలనుకునే యువకులు వెబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆక్టోబరన 18వ తేదిన రాత పరిక్ష ఉంటుందని పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపర్చటం జరగిందన్నారు. బాపట్ల జిల్లాలోని 149 కళాశాలలో యువతకు అవగాహన కారనయక్రమాలు నిర్వహిస్తామనాన నరు. నాలుగు సంవత్సరాల పాటు సైన్యంలో పనిచేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను యువతకు వివరించాలన్నారు. ఈసమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు అర్ఐఒ ఎర్రయ్య,ఎస్సీసంక్షేమ సాధికారిత అధికారి రాజదిబోరా,కలెక్టరేట్ బి.సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరీ,అనుభంద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ జునోసిస్ దినోత్సవం

కర్లపాలెం,జులై6,ప్రభాతవార్త: కర్లపాలెం పశువైద్యసాలలో జునోసిస్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు.ప్రపంచ జునో సిస్ దినోత్సవం కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఎం.రేచల్ దివ్య మాట్లాడుతూ పెంపుడు కుక్క యాజమానులు జునొటిక్ వ్యాదుల పట్ల అవగాహన కల్గి ఉండాలని ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో 30 పైగా పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా కర్లపాలెం మండల జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి,కర్లపాలెం తెలుగుదేశం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ల వసంత రెడ్డి,బాపట్లనియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యాక్షులు అట్ల బాలశంకర్‌రెడ్డి,గణపవరం పశువైద్యాధికారి ఎం.మహేష్ ,బి.రాజేష్,బి.మోహన్ కృష్ణరెడ్డి,ఎస్‌కే రహంతున్నీషా,ఎస్‌కె అబ్దుల్ .కె.శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

పిట్టలవానిపాలెం,జులై6,ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు రైతు సేవా కేంద్రం పరిదిలో అలకాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ కేజి కి రూ 5 సబ్సీడీపై అందిస్తున్న బిపిటి5204 ,ఎంటియూ 1224,ఎంటియూ1061 వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి జివి శేషమ్మ తెలిపారు.2024 25 సంవత్సరానికి గానూ పంట సాగుదారుల హక్కు పత్రాలు ను రెవిన్యూ శాఖ అందిస్తున్నారని,ఈ పత్రాలు ఈ పంట లోనుప్రకృతి వైపరిత్యాల సమయంలో నూ దాన్యం అమ్మకాల సమయంలోనూ ఎంతో ఉపయుక్తంగా ఉంగాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి అలకాపురం గ్రామ సర్పంచ్‌మంతెన గంగరాజు,బేతాళం అచ్యుతరామరాజు,పెనుమత్స మూర్తిరాజు,గాదిరాజుమురళీరాజు,వేగేరాజు శివ,దండు రామకృష్ణరాజు,గ్రామ వ్యవసాయ సహాయకురాలుఏ.దీప్తి,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## దేశం గర్వపడే వ్యక్తి జగ్జీవన్‌రామ్

కారంపూడి, జులై 6 ప్రభాతవార్త: దేశం గర్వపడే వ్యక్తి డా॥ బాబు జగ్జీవన్‌రామ్ అని జనసేన మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలేపోగు బాబు అన్నారు. కారంపూడిలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మూఢనమ్మకాలు, సామాజిక వివక్ష, అసమానతలు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్‌రామ్ దార్శనికతలో రూపుదిద్దుకుందన్నారు. స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు, అణగారిన వర్గాల హక్కుల మహానాయకుడు, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ నాగార్జున, కోట దాసు, సామేలు, కాల్వ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ సచివాలయానికి ఫొటోల బహూకరణ

రాజుపాలెం, జులై 6 ప్రభాతవార్త : రాజుపాలెం మండలం కోటనెమలిపురి గ్రామ సచివాలయానికి, పంచాయితీ కార్యాలయానికి ఫోటోలను కెఎన్ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్ కోనేటి నరసింహా రావు, బి.మస్తాన్‌రావులు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యేకన్నా లక్ష్మీనారాయణ ఫోటోలను అందించారు. పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసరావు, కెఎన్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లను అభినందించారు.



## నిస్వార్థ సేవాతత్పరుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ: వెంకయ్యనాయుడు

తెనాలి,జూలై 6,ప్రభాతవార్త: జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ సమాజానికి అందించిన నిస్వార్థ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాజుల వెంకయ్యనాయుడు అన్నారు. పట్టణ బిజెపి కార్యాలయంలో శనివారం పట్టణ పార్టీ అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు సి.హెచ్.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని నివాళులర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు మాట్లాడుతూ ఆర్టికల్ 370రద్దు చేసి, జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ప్రధాని నరేంద్రమోదీ నిజమైన నివాళి అర్పించారని అన్నారు. తొలుత శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అన్నవరపు వేణు, దారాసాయి గుప్త, శిఖా రవీంద్ర, పి.వెంకటేశ్వరరావు, పి.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాబూ జగజ్జీవన్‌రామ్‌కు 'భారతరత్న' ఇవ్వాలి: దిలీప్‌రాజా

తెనాలి,జూలై 6,ప్రభాతవార్త: స్వాతంత్రోద్యమంలో రెండు పర్యాయాలు బ్రిటీష్ చరసాలలో ఉండి ప్రపంచంలో సీనియర్ పార్లమెంటేరియన్‌గా రికార్డు నెలకొల్పి దేశ ఉప ప్రధానిగా అసాధర సేవలు అందించిన స్వర్గీయ బాబు జగజ్జీవన్‌రామ్‌ను భారతరత్న పురస్కారానికి మరణా అనంతరం కూడా నోచుకోకపోవడం అత్యంత బాధాకరమని బాపూజీ భారతరత్నకు అనర్హుడా అని సినీ దర్శకులు దిలీప్‌రాజా ప్రశ్నించారు. 1954నుండి 2024వరకు భారతరత్నకు ఎంపికైన జాబితాలో జగజ్జీవన్‌రామ్ పేరు లేకపోవడం శోచనీయమన్నారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహం సెంటర్‌లో ఆయన 38వ వర్ధంతి సందర్భంగా దిలీప్‌రాజా జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా దిలీప్‌రాజా చిత్రీకరిస్తున్న బాపూజీ సినిమాలో జగజ్జీవన్‌రామ్‌గా నటిస్తున్న నటుడు మిల్టరీ ప్రసాద్ మాట్లాడుతూ ఓ మహనీయుడు లెజండ్రీ నాయకుడు జగజ్జీవన్‌రామ్ పాత్రను పోషించే అవకాశం తనకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పలువురు మా ఎపి సభ్యులు జగజ్జీవన్‌రావుకు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.



## డయేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలి

తెనాలి,జూలై 6,ప్రభాతవార్త: అతిసాధర వ్యాధి కలుషిత నీరు, కలుషిత ఆహారం వలన నిల్వ ఉన్న మూతలు లేని ఆహారం భుజించడం వలన, క్రిమికీటకాలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన వ్యాధి కారక క్రిములు శరీరంలోకి ప్రవేశించి వాంతులు, విరోచనాలు అవ్వడానికి కారణం అవుతాయని, ప్రజలు డెంగ్యూ, డయేరియా అతిసాధర వ్యాధుల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ హెల్త్ అధికారి డాక్టర్ హెలెన్ నిర్మల అన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఆదేశాల మేరకు పట్టణంలోని ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ నందు ఆరోగ్య వైద్యాధికారిణి డాక్టర్ వట్టెప్రోలు మౌనికా కుమార్ మలేరియా, ఫైలేరియా విభాగాల సిబ్బంది, పాఠశాల సిబ్బంది సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు డయేరియా, డెంగ్యూ, తదితర సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన ఆహారం, పరిశుభ్రమైన నీరు తీసుకోవడమే కాక ఆహారం తీసుకునే ముందు కూడా తరువాత కూడా చేతులను తప్పని సరిగా శుభ్రపరుచుకోవాలన్నారు. గంగానమ్మపేట ప్రాథమిక వైద్యాధికారి మైనిక కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ కాటు వలన ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని అన్నారు. నీటి నిల్వలు ఉండే చోట దోమలు గ్రుడ్లు పెట్టి తమ సంతతను పెంచుకుంటామని తద్వారా వ్యాధిని ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చేస్తాయన్నారు. ప్రజలు దోమకాటు నుండి తగు రక్షణ చర్యలు పాటించాలన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు మలేరియా, ఫైలేరియా సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఫైలేరియా విభాగం సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లి రాజకిషోర్, ఎన్‌సిసి విభాగం అధికారి బెల్లంకొండ వెంకట్, తదితర ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ సెక్రటరీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## వైకాపా ఆధ్వర్యంలో రూ.లక్ష ఆర్థికసాయం

తెనాలి,జూలై 6,ప్రభాతవార్త: స్థానిక 16వ వార్డులో నివాసం ఉండే కాళిదాసు సత్యంకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆయన నివాసానికి వెళ్ళి పార్టీ నాయకులు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రూ.50వేలు చెక్కును విడుదల చేయగా, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మరో రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మందపాటి శేషగిరి, కౌన్సిలర్లు అహ్మద్, దుబాయ్‌బాబు, మాతాటి అనీల్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చినపాటి అనీల్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షుడు అక్కిదాసు కిరణ్, బాల, షేక్ ఖాదర్ తదితర వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆలయంలో చోరీ

చెరుకుపల్లి,జూలై 6,ప్రభాతవార్త: మండలంలోని కస్తూరివారిపేటలో గల ఆంజనేయ స్వామి గుడిలో శుక్రవారం చోరి జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయంలోని హుండీని అపహరించారని, వాటిలో కానుకల రూపంలో వచ్చిన నగదు రూ.30వేలు ఉంటుందని నిర్వాహకులు ఈ మేరకు పోలీసులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.



## కుక్క కాటుతో వచ్చే ర్యాబీస్ వ్యాధికి చికిత్స లేదు

తెనాలి,జూలై 6,ప్రభాతవార్త: కుక్కల పెంపకం ద్వారా విధిగా ప్రతి సంవత్సరం యాంటి రెబీస్ వ్యాధి నిరోధక టీకాలను వారి కుక్కలకు వేయించాలని స్థానిక పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగిరెడ్డి పేర్కొన్నారు. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పశువైద్యశాలలో కుక్కలకు రెబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. జంతువుల నుండి మనుషులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధుల్లో ముఖ్యమైనది రెబీస్ వ్యాధి అని ఇది కుక్కల నుండి సంక్రమించే వ్యాధి అని తెలిపారు. పెంపుడు కుక్కలకు ప్రతి సంవత్సరం జులై 6వ తేదిన రెబీస్ వ్యాధి నిరోదక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. పెదరావూరు పశువైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ వై.పద్మావతి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఇంటిలోను కుక్కలను పెంచుకోవడం ఒక అలవాటుగా ఏర్పడినా వాటిని పెంచే విషయంలో సరైన అవగాహన లేదని కుక్కల పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జూనోసిస్ జబ్బులు ఏడు రకాలు ఉన్నాయని వీటికి తీసుకోవాల్సిన వ్యాక్సిన్ డోసెజ్ వివరాలను వెల్లడించారు. కుక్కల పెంపకం పట్ల అవగాహన కల్పించారు.



## జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి: షాలేంరాజు

అమృతలూరు, జూలై 6, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి డా.బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదని టిడిపి నాయకులు, గ్రేస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కైతేపల్లి షాలేంరాజు కొనియాడారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భారత తొలి ఉపప్రధాని డా.బాబూ జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన వర్ధంతి సందర్భంగా మూల్పూరు గ్రామంలో డా.బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి షాలేంరాజు, ,టిడిపి నాయకులు ఐమళ్ల ప్రమోద్‌కుమార్, ఆళ్లమూడి బసవయ్య, పెరవలి మస్తాన్, కిషోర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## భార్యను కడతేర్చిన భర్త

దుర్గి, జులై 6, ప్రభాతవార్త :అనుమానం పెనుభూతమై కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త సంఘటన పోలేపల్లిలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామానికిచెందిన షేక్.ఖాదర్‌వలి తన భార్య సిలార్‌బి(42) ప్రవర్తన పట్ల అనుమానంతో తరుచూ భార్యభర్తల మద్య వివాదం చోటుచేసుకుంటుంది. శుక్రవారం రాత్రికూడా ఇరువురి మద్య వివాదం చోటుచేసుకొని మంచపు కోడుతో ఖాదర్‌వలి సిలార్‌బి తలపై కొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ఖాదర్‌వలి మానసిక మనస్తత్వం సరిగా ఉండదని తరుచూ భార్యభర్తలు తగువులాడుకునేవారని స్థానికులు అంటున్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని గురజాల డిఎస్పీ శ్రీనివాసరావు, కారంపూడి సి.ఐ ఎ.శ్రీనివాసరావు, కారంపూడి ఎస్సై కె.అమీర్ సందర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలను దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి మాచర్లకు తరలించారు. ఈ విషయంపై శనివారం సాయంత్రం సి.ఐ ఎ.శ్రీనివాసరావు, ఎస్సై అమీర్ దుర్గి పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ముద్దాయి ఖాదర్‌వలిని ఆత్మకూరు మార్కెట్‌యార్డు సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

# ‘ఎన్‌కెఆర్21’ ఫెరోషియస్ పోస్టర్



నందమూరి కళ్యాణ్ రామ్ ఎన్‌కెఆర్21 మేకర్స్ ఆయన పుట్టిన రోజు సందర్భంగా బ్రాండ్ న్యూపోస్టర్‌ను లాంచ్ చేయడంతో స్పెషల్ ట్రీట్‌ను అందించారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్‌రామ్ ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. తన పిడికిలి ఫైర్‌తో కుర్చీపై కూర్చున్న కళ్యాణ్‌రామ్ తన చుట్టూ గుండాలని ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు పోస్టర్ పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేస్తోంది. స్టైలిష్ మేకోవర్ అయిన కళ్యాణ్ రామ్ వెరీ వైలెంట్‌గా కనిపిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఎన్‌కెఆర్21 చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కొన్ని డేర్ డెవిల్ స్టంట్స్ చేయనున్నారు. నందమూరి హీరో పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్‌ఆర్ట్స్ బ్యానర్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమా నిర్మిస్తున్నాను. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా డైనమిక్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవీపీగా పని చేస్తుండగా, అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ అందిస్తు న్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్,సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్‌ముప్పా, సునీల్ బలుసు సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్ బ్యానర్స్: అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా మార్కెటింగ్: ఫస్ట్‌షో తదితరులు.

# ‘కల్కి 2898 ఎడి’ గ్రేట్ సక్సెస్ ఇచ్చిన ఆడియన్‌కి థ్యాంక్స్

**విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్**

విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సైన్స్‌ఫిక్షన్ ఎపిక్ మాగ్నం ఓపెస్ ‘కల్కి 2898 ఎడి’ ఈ విజువల్ వండర్‌లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె లీడ్ రోల్స్‌లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత సి.అశ్వనీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మైథాలజీ - ఇన్స్‌స్పైర్డ్ సైన్స్‌ఫిక్షన్ విజువల్ వండర్ ‘కల్కి 2898 ఎడి’ జూన్ 27న గ్రాండ్‌గా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులని మహా అద్భుతంగా అలరించి, ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ని అందుకొని, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ శంకరపల్లిలోని కల్కిసెట్స్‌లో గ్రాండ్‌గా జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో ‘కల్కి 2898ఎడి’ విశేషాలని పంచుకున్నారు. మీడియా ఇంటరాక్షన్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడూ, అందరూ మూవీ చూస్తున్నందుకు ఎంకరేజ్ చేస్తున్నందుకు, ఇంత గొప్ప సక్సెస్‌ని ఇచ్చినందుకు మా టీం, వైజయంతీ మూవీస్ తరపున థాంక్స్. ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెగా భావిస్తున్నాను. ఎన్నో ప్రొడక్షన్స్, యాక్టర్స్, రైటర్స్, అప్ కమింగ్ డైరెక్టర్స్‌కి ఒక డోర్ ఓపెన్ అయ్యింది. అనంతరం ప్రశ్న జవాబుల సేషన్‌లో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు సమాధానం ఇచ్చారు. నాగ్ అశ్విన్ ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ఇండియాన్ సినిమాకి ఇచ్చినందుకు ముందుగా కంగ్రాంట్స్.థాంక్ యూ సో మచ్.

**భారతం, భాగవతంలోని ఇన్సిడెంట్స్‌లో కల్కిలో అడాప్ట్ చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

తెలుగు సినిమా అంటే మనకి గుర్తుకొచ్చేది మాయాబజార్. మాయాబజార్ మహాభారతానికి ఒక అడాప్టేషన్. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్స్ మహాభారతంలో ఎక్కడా లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. అక్కడి నుంచే ఇన్స్పిరేషన్ వచ్చింది.

**ఇందులో శంభల ప్రజల టార్గెట్ ఏమిటి?** కాంప్లెక్స్, వరల్డ్‌లో ఒక బ్యాలెన్స్ తీసేసింది. శంభల టార్గెట్ మళ్లీ వరల్డ్‌లో ఒక బ్యాలెన్స్ తీసుకురావడం.

**రెండు పార్ట్స్‌గా చేయాలనే ఆలోచన ఎప్పుడు వచ్చింది? పార్ట్2 కోసం ఎంత టైం వెయిట్ చేయాలి?** ముందుగా ఒక్క సినిమాగానే ఈ కథను తెరకెక్కించాలనుకున్నా. కొన్నిషెడ్యూల్స్ షూటింగ్ పూర్తయిన తర్వాత ఇంత పెద్ద స్టోరీని ఒక్క భాగంలో చెప్పడం ఛాలెంజ్‌గా అనిపించింది. అప్పుడే పార్ట్‌లుగా చూపించాలనుకున్నా.



**మూడో సినిమాకే ఇంత పెద్ద హెవీ సబ్జెక్ట్ తీసుకోవడం రిస్క్ అనిపించలేదా?** మా ప్రొడ్యూసర్స్ రిస్క్ తీసుకున్నారు. పార్ట్1లో ప్రభాస్ స్క్రీన్ టైం తక్కువుందనే అభిప్రాయాలు వచ్చాయి.

**పార్ట్ 2లో ఎలా వుండబోతుంది?** కల్కి మ్యాసివ్ సబ్జెక్ట్, వరల్డ్ బిల్డింగ్, చాలా క్యారెక్టర్స్ వుంటాయి. ఇవన్నీ చూపించాలి.

**ప్రభాస్‌ని క్లైమాక్స్‌లో కర్ణుడిగా రివిల్ చేశారు. పార్ట్ 2 నెగిటివ్‌గా చూపిస్తారా లేదా పాజిటివ్ గానా?** కర్ణుడి పాత్ర పాజిటివ్‌గానే వుంటుంది. ఇండియాలో ఎక్కడ చూసిన ఆ క్యారెక్టర్‌ని లవ్ చేస్తారు. ఆయనకి కథకి క్యారెక్టర్‌కి జస్టిస్ చేయాలనే వుంటుంది.

**కల్కి పిల్లల్ని ఎక్కువ ఆ కట్టుకునేలా రూపొందించారనే భావన కలుగుతుంది?** పిల్లలు మహాభారతం, మన ఒరిజినల్ హీరోస్‌కి సంబంధించిన విషయాలు తెలుసుకుంటారనే ఒక ఉద్దేశం అయితే వుంది. మనకి అద్భుతమైన స్టోరీలు ఉన్నాయి.

**ఈ సినిమా ప్రయాణంలో మీకు ఛాలెంజ్‌గా అనిపించిన అంశం ఏమిటి?** ఒక సినిమా నాలుగున్నరేళ్లు దాక పట్టుకొని ఉండాలంటే జడ్జ్మెంట్‌వుండాలి, 2019లో రాసిన సీన్ 2024లో ఎడిట్ చేస్తున్నప్పుడు అదేజడ్జెంట్ పెట్టుకోవడం కష్టమైన విషయం.

# స్ట్రీమింగ్‌కు ‘ఆరంభం’

మోహన్ భగత్ లీడ్ రోల్‌లో నటించిన మైండ్ బెండింగ్ టైమ్ ట్రావెల్ థ్రిల్లర్ ‘ఆరంభం’ అజయ్ నాగ్‌వి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. టైమ్ ట్రావెల్, డెజా పై అంశాలను అద్భుతంగా బ్లెండ్ చేసిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తోంది. భవానీ మీడియా ద్వారా అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ యూనిక్ ఎంటర్‌టైనర్ విడుదలైయింది. ‘ఆరంభం’ కథలోకి వస్తే, ఖైదీ నంబర్ 299 కాలా ఘటి జైలు నుండి ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పించుకుంటాడు. ఈ మిస్టీరియస్ ఎస్కేప్ అధికారులను అయోమయానికి గురి చేస్తుంది. ఈ కేసును ఛేదించడానికి ఇద్దరు డిటెక్టివ్‌లు వస్తారు. వారి పరిశోధనలో ఆశ్చర్యపరిచే అంశాలు వెలుగు లోకి వస్తాయి. టైమ్ ట్రావెల్, డెజావు కాన్సెప్ట్ బ్లెండ్ చేసి మైండ్ బెండింగ్ ఎలిమెంట్స్ థ్రిల్లర్ చేసే ఈ సినిమా ఆడియన్స్ మునుపెన్నడూ లేని అనుభూతిని ఇస్తోంది, అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మైండ్ బెండింగ్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌ని మిస్ అవ్వకండి.



తారాగణం: మోహన్‌భగత్, సుప్రీత్ సత్యనారాయణ, భూషణ్, రవీంద్రవిజయ్, లక్ష్మణ్‌మీసాల, బొడ్డేపల్లి అభిషేక్, సురభి ప్రభావతి, సిబ్బంది: దర్శకుడు: అజయ్ నాగ్‌వి, నిర్మాత: అభిషేక్ వి తిరుమలేష్, ప్రొడక్షన్ హౌస్: ఎవిటి ఎంటర్టైన్మెంట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వినయ్ రెడ్డి మామిడి, సీఈవో: ఉజ్వల్ బీఎం, డీవోపీ: దేవదీప్ గాంధీ కుందు, లైటింగ్ చీఫ్: రజత్ మన్వానీ, ఎడిటర్: ఆదిత్య తివారీ, ప్రీతం గాయత్రి, సంగీతదర్శకుడు: సింజిత్ యర్రమిల్లి, సౌండ్‌డిజైనర్, మాణిక్య ప్రభు సిఎస్, థీమ్ సాంగ్ కంపోజర్: బి ప్రదీప్ దత్తా, కాస్ట్యూమ్ డిజైనర్: హారికపొట్ట, విప్లవ్ నిషాదమ్(విప్లవ్ ఎడిట్ వర్క్స్) ప్రోమోలు, టీజర్ ట్రైలర్, డైలాగ్స్ : సందీప్ అంగడి, సాహిత్యం: స్వరూప్ గోలి, శ్రీకాంత్ అల్లపు, కిట్టు విస్సాప్రగడ, అభిజ్ఞరావు, మ్యూజిక్ సూపర్

# ‘డబుల్ ఇస్మార్ట్’ షూటింగ్ పూర్తి



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న ‘డబుల్ ఇస్మార్ట్’ ఆగస్ట్ 15న ఇండిపెండెన్స్ డే కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. మేకర్స్ మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ స్టెప్పా మార్‌తో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. ఇది ఆడియో ప్రమోషలకు చార్ట్‌బస్టర్ స్టార్ట్, మేకర్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను అందజేయడం ద్వారా పబ్లిసిటీ దూకుడు పెంచారు. ‘డబుల్ ఇస్మార్ట్’ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ - ఇండియన్ ప్రాజెక్ట్, మచ్ ఎవైటెడ్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీకౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సామ్ కె నాయుడు, జియాని గియాన్నెలి సినిమాటోగ్రఫర్స్ కాగా, మణిశర్మ మ్యూజిక్ అందించారు. నటీనటులు: రామ్‌పోతినేని, సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ, గెటప్‌శ్రీను, తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్ నిర్మాతలు: పూరి జగన్నాథ్ ఛార్మికౌర్ బ్యానర్: పూరి కనెక్ట్స్ సిఈవో: విష్ సంగీతం: మణిశర్మ సినిమాటోగ్రఫీ: సామ్‌కె నాయుడు, జియాని జియోన్నెలి స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్ పీఆర్వో: వంశీ - శేఖర్ మార్కెటింగ్: హ్యాష్ ట్యాగ్ మీడియా.




# జులై 12న ‘సారంగదరియ్యా’

రాజా రవీంద్ర ప్రధాన పాత్రల్లో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం ‘సారంగదరియ్యా’. ఈ సినిమాను జులై 12న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, లైజెండ్రీ సింగర్ కె.ఎస్ చిత్ర పాడిన ‘అందుకోవ్వా’, ‘నా కన్నుల్లే’, ‘ఈ జీవితమంట్లే’ అనే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో నిఖిల్ చేతులు మీదుగా విడుదల చేయించారు. ‘కులం అంటే రక్తం కాదు.. పుట్టుకతో రావడానికి మనం చేసే పనే కులం’, మందు, సిగరేట్, పేకాట, బెట్టింగ్‌ల కంటే పెద్ద వ్యసనం ఫెయిల్యూర్.. అది మనకు తెలియకుండానే మనం రాజీ పడి బతికేలా చేస్తుంది. నువ్వింతే.. ఇంతకు మించి ఏం చేయలేవని చెప్పి బాస్ అయి కూర్చుంటుంద్ధి.. ‘ఇక్కడ చెప్పిన పాఠాలకే పరీక్షలు పెడతాం.. కానీ జీవితం పరీక్షలు పెట్టి గుణపాఠాలు చెబుతుంద్ధి’ అనే డైలాగ్స్ సినిమాలోని కథ, పాత్రల లోతుని చూపిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే ఫ్యామిలీ ఎమోషన్స్, మిడిల్ క్లాస్ కష్టాలను చూపించినట్టుగా అనిపిస్తోంది. ఈ ట్రైలర్ రాజా రవీంద్ర నటనను చూస్తే అందరినీ కదిలించేలా ఉంది. ఓ మిడిల్ క్లాస్



ఫాదర్, గొప్ప ఉపాధ్యాయుడిగా కనిపించినట్టు అనిపిస్తోంది. ఈ ట్రైలర్‌లో బ్యాక్ గ్రౌండ్‌లో వినిపించే పాటలు, ఆర్ఆర్ చక్కగా ఉన్నాయి. వినయ్ కొట్టి రాసిన డైలాగ్స్ ఆలోంచింపజేసేలా ఉన్నాయి. జులై 12న ఈ చిత్రం థియేటర్లోకి రానుంది.

# ‘గల్లీ గ్యాంగ్ స్టార్స్’ 26న రిలీజ్

‘కృష్ణ’, ‘మంచి కాఫీ లాంటి కథ’ లాంటి షార్ట్ ఫిలిమ్స్‌లో నటించిన సంజయ్ శ్రీరాజ్‌ను హీరోగా పరిచయం చేస్తూ ప్రియ శ్రీనివాస్ హీరోయిన్‌గా పరిచయం చేస్తున్న సినిమా ‘గల్లీ గ్యాంగ్‌స్టార్స్’. ‘మే 16’ అనే ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మించిన సంస్థ ‘ఏబిడి ప్రొడక్షన్స్’ మరో అడుగు ముందుకు



వేస్తూ ‘గల్లీ గ్యాంగ్ స్టార్స్’ అనే సినిమాతో ప్రజల ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని పాటలు ‘ఆపిల్ మ్యూజిక్’ ‘స్పోటిఫై’ ‘అమెజాన్ మ్యూజిక్’ ‘స్పోటిఫై’ ‘ఆమెజాన్‌మ్యూజిక్’ ‘రిసోప్లేయర్’ ‘హంగమ్మ’ ‘జియో సావన్’ ‘గాన్న’ ‘యుట్యూబ్ మ్యూజిక్’ తదితర మాధ్యమాల్లో అందరిని అలరిస్తున్నాయి. ఈ చిత్రంలోని ‘భోలో శంకర్’ పాటకి విశేష ఆదరణ లభించింది. దర్శకులు ధర్మ మాట్లాడుతూ ‘గల్లి గ్యాంగ్ స్టార్స్’ అనే సినిమాని నెల్లూరులో షూట్ చెయ్యటం జరిగింది అని, ఈ సినిమా ఒక గల్లీలో నివసించే అనాధలు వాళ్ల ఎదుర్కొనే సంఘటనలు సమూహాం అని వివరించారు. ప్రొడ్యూసర్. డా. ఆరవేటి యశోవర్ధన్ మాట్లాడుతూ, ఈ సినిమా క్రైమ్ సినిమా క్రైమ్ డ్రామా చుట్టూ జరుగుతుంది. అని ఇందులోనాలుగు ముఖ్య పాత్రలు అనాధలు అని వాళ్ల జీవితాలు ఎలా ఎవరివల్ల మలుపు తిరుగుతుందో తెలుసుకోవాలి అంటే ఈ సినిమాచూడాలన్నారు.

# ‘పైలం పిలగా’ సోడు సోడు సాంగ్

టైటిల్‌తోనే అందరినీ ఆకర్షిస్తోన్న సెటెరికల్ ఫన్నీ ఎంటర్‌టైనర్ ‘పైలం పిలగా’. వ్యవసాయం చేస్తే కడుపు నిండుతుంది కానీ కోట్లు కూడబెట్టలేమని బలంగా నమ్మిన ఓ యువకుడికి అనుకోకుండా సొంతూళ్లోనే కోట్ల రూపాయల బిజినెస్ చేసుకునే అవకాశం దొరుకుతుంది. కానీ పద్మవ్యూహం లాంటి మన బ్యూరోక్రసీ వలలో చిక్కుకొని ఎలాంటి అవస్థలు పడ్డాడు? చివరకు ఏం చేసాడు? తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ హాస్యభరిత వ్యంగ చిత్రం ‘పైలం పిలగా’. ‘పిల్లా పిలగాడు’ వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ కల్వకోట, పుష్పా సినిమా ఫేమ్ పావని కరణం జంటగా నటించారు. నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్ వంటి టాలీవుడ్, బాలీవుడ్ అగ్రనటులతో సహా వందకుపైగా యాడ్ ఫిల్మ్స్‌కి దర్శకత్వం వహించిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో వస్తోన్న మొదటి చిత్రం పైలం పిలగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలోని సోడు సోడు నొక్కమే నీ సోకు అనే పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఎన్నో సెన్సెషనల్ సాంగ్స్ అందించిన యశ్వంత్ నాగ్, రామ్ మిర్యాల, ఆనంద్ గుర్రం కాంబినేషన్‌లో వస్తోన్న ఈ పాట గురించి డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లా డుతూ, మంచి సాహిత్యానికి మంచి ట్యూన్, మంచి ట్యూన్‌కి మంచి సాహిత్యం తోడైతే ఆ పాటలు ఎవర్‌గ్రీన్‌గా నిలిచిపోతాయి. అలాంటి మంచి పాటల్లో ఈ సోడు సోడు పాట కచ్చితంగా



ఉంటుందని ఆశిస్తున్నాను. పాటతో పాటు సినిమా కూడా విజయ వంతం కావాలని కోరుకుంటున్నా అని అన్నారు. ప్రొడ్యూసర్ రామకృష్ణ బొదుల మాట్లాడుతూ చిన్న సినిమాలు, కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు, ఫీల్ గుడ్ సినిమాలు కూడా పెద్ద సక్సెస్ అవుతాయని నిరూపించిన డైరెక్టర్ శేఖర్‌కమ్ముల. వారిని చూసి ఇన్స్పైర్‌అయి ఎంతో మంది కొత్త ప్రొడ్యూసర్స్ విజయాన్ని అందుకున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్ వచ్చిన మమ్మల్ని ప్రోత్సహిస్తున్న శేఖర్ కమ్ముల గారికి మా మొత్తం పైలం పిలగా టీం తరపున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అనితెలిపారు. హ్యాపీహార్స్ ఫిలిమ్స్ బ్యానర్‌పై రామకృష్ణ బొద్దుల, ఎస్‌కె శ్రీనివాస్ నిర్మించిన ఈ చిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు.

# ‘కుబేర’ ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్ విడుదల

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ శేఖర్ కమ్ముల మోస్ట్ ఎవైటెడ్ మెథలాజికల్ పాన్ ఇండియన్ మూవీ ‘కుబేర’ ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వుంది. మేకర్స్ ఇప్పటికే ఈ ఇద్దరి సూపర్‌స్టార్‌ల క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్‌లకు ట్రెమం డెస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న కీలక పాత్ర పోషిస్తోంది. మేకర్స్ రష్మిక ఫస్ట్‌లుక్, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌ని రిలీవ్ చేశారు. ఆమె ఎక్స్‌ట్రార్డినరీ, డిఫరెంట్ అవతార్‌లో కనిపించి ప్రేక్షకులలో హ్యాజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్‌లుక్ థ్రిల్లింగ్‌గా, ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఆకట్టుకునే విజువల్స్‌తో, శేఖర్ కమ్ముల ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సోషల్ డ్రామాలో డిఫరెంట్ క్యారెక్టర్‌ని డిజైన్ చేశారు. గ్లింప్స్ వీడియోలో డబ్బుని తవ్వి తీసున్న రష్మిక క్యారెక్టర్‌ని ప్రజెంట్ చేసి క్యురియాసిటీని పెంచారు. దేవి శ్రీ ప్రసాద్ రాకింగ్ మ్యూజిక్ కట్టిపడేసింది. శేఖర్ కమ్ముల కుబేర నేషనల్ అవార్డ్ విన్నింగ్ స్టార్‌కాస్ట్‌తో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియన్ చిత్రాలతో ఒకటి. జిమ్ సర్బ్ మరో ప్రముఖ పాత్రలో కనిపించనున్న ఈ హై బడ్జెట్ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలం లో జరుగుతున్నాయి. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్‌రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కుబేరపాన్ - ఇండియా మల్టీ లాంగ్వేజ్ మూవీ. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతుంది.



7-7pg5.qxd:7-7pg5.qxd 01/01/01 6:29 AM Page 1



# అయోధ్య తరహా ఓటమి బిజెపికి గుజరాత్‌లోనూ తథ్యం

## అహ్మదాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ




**అహ్మదాబాద్, జులై 6:** గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్య తరహా ఓటమి తప్పదని, ఈసారి ఎన్నికల్లో గుజరాత్‌లోని అధికారపక్షానికి అదే ఓటమి ఎదురవుతుందని ఇండియా కూటమి లోక్‌సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ హెచ్చరించారు. గుజరాత్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ పార్టీప్రతి కార్యకర్త కూడా రాష్ట్రంలో బిజెపిని ఓడించేందుకే పని చేస్తారని అన్నారు. సాహసికులయిన బబ్బర్‌షేర్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు ఈసారి బిజెపిని ఓడించి తీరుతారన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు బిజెపి అయోధ్యలో అంటే ఫైజాబాద్ నియోజకవర్గంలో చవిచూసిన ఓటమి ఇపుడు గుజరాత్‌లో కూడా తప్పదని రాహుల్ పేర్కొన్నారు. గుజరాత్‌ప్రజలు నిర్భయంగా ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడితే బిజెపి కచ్చితంగా ఓటమి పాలవుతుందని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్ విజయం సాధించి తీరుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి కార్యకర్తల దాడిపై ఆయన స్పందిస్తూ మా ఆఫీసులోకి దూసుకువచ్చి ధ్వంసంచేసి మాకు సవాల్ విసిరారని, ఇపుడు మేం చెపుతున్నాం ఆపార్టీకి గుజరాత్‌లో ఓటమి తప్పదని అన్నారు. వారి ఇదేవిధంగా మా కార్యాలయాలను ధ్వంసంచేస్తే మేం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసానతమని హెచ్చరించారు. అహ్మదాబాద్‌లోని పాల్డి ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై ఈ నెల ఒకటవ తేదీ విహెచ్‌పి, బఝరంగ్‌దళ్ కార్యకర్తలు గాంధీ పోస్టర్లను పాడుచేసారని వాచ్‌మాన్ గర్భిణీ కూతురిపైనా దాడిచేసారని రాహుల్ ఆరోపించారు. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే రాహుల్ అక్కడి సమావేశానికి రావడం జరిగింది. అంతకుముందే బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగాయి. పోలీసుల కథనం ప్రకారం రెండు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయని, ఐదుగురు పోలీసు సిబ్బంది తోపాటు ఒక అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కూడా గాయపడినట్లు తేలింది. మహాత్మాగాంధీ జన్మస్థలం గుజరాత్ అని కాంగ్రెస్ పార్టీ అహింసా విలువలకు కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ కార్యకర్తలు సంయమనంతో ఉండాలని రాహుల్ పిలుపునిచ్చారు. ఎవ్వరికీ భయపడవద్దని వారికి సరైన రీతిలో గుణపాఠం చెబుతామని రాహుల్ ధైర్యం చెప్పారు. అలాగే సమావేశంలో గుజరాత్ కాంగ్రెస్‌లో తలెత్తుతున్న కొన్ని లోపాలను ఎతినతచూపించారు. భవిష్యత్తులో ఇలాంటివి పున రావృతం కాకుండా చూసుకోవాలన్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో రెండురకాల నాయకులున్నారని, ఒకరు రేసుగుర్రాల్లా దూసుకుపోతుంటే మరోటి పెళ్లిళ్లకు వెళుతున్న గుర్రంలా ఉందని పేర్కొన్నారు. కొన్నిసార్లు కాంగ్రెస్‌పార్టీ ఈ పెళ్లిళ్ల గుర్రాలను కూడా రేసుగుర్రాల్లా మారుస్తుందని అయితే ఈరెండు గుర్రాలను సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారన్నారు. అయోధ్యలో బిజెపి ఓటమి అనివార్యం అయిందని, ప్రజలనుంచి భూమిని లాక్కున్నారని, వారి షాపులు, ఇళ్లు అన్నీ బుల్‌డోజర్‌తో నేలమట్టం చేసారని, ఇప్పటికీ వారికి పరిహారం చెల్లించ లేదని రాహుల్ ఆరోపించారు. అధ్వానీజీ ప్రారంభించిన ఈ ఉద్యమం అయోధ్యను కేంద్ర బిందువు చేసిందని, ఇపుడు ఇండియా కూటమి ఓడించిందని గాంధీ అన్నారు. బిజెపి యువజన విభాగం ఇచ్చిన ఫిర్యాదుపై ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసారు. వీరిని కలిసేందుకు రాహుల్‌గాంధీ వెళ్లాలనుకుంటే వెంటనే వాస్నా పోలీస్ స్టేషన్‌నుంచి వారిని సబర్మతి సెంట్రల్‌జైలుకు తరలించారు. ఐదుగురిని సీజెఎం బిజి రాథోడ్ ఎదుట హాజరుపరిచామని, పోలీస్ రిమాండ్ గడువు నేటితో ముగియడంతో మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచామని వెంటనే జైలుకు తరలించాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేడావాలా మాట్లాడుతూ రిమాండ్ సమయం సాయంత్రం నాలుగు వరకూ ఉంటే పోలీసులు హడావిడిగా కార్యకర్తలను తరలించారని అన్నారు. పార్టీ లీగల్‌సెల్ సబర్మతి సెంట్రల్‌జైలు అధికారులను సంప్రదించి అనుమతి కోరిందని అన్నారు. జైలులో కార్యకర్తలను కలవలేనిపక్షంలో రాహుల్ వారి కుటుంబాలను కలుస్తారని ఖేడావాలా తెలిపారు. పోలీసులు రెండుగ్రూపులపైనా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసారు.

ఒక ఎఫ్‌ఐఆర్‌లో 450 మంది బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదుచేస్తే మరోటి బిజెపి యూత్‌వింగ్‌చేసిన ఫిర్యాదుపై నమోదుచేసారు. ఈ ఎఫ్‌ఐఆర్‌తోనే ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టుచేసారు. రాహుల్ తన పర్యటనలో రాజ్‌కోట్ గేమింగ్ జోన్‌ప్రమాదంలో మృతుల కుటుంబాలను కూడా కలవాల్సి ఉంది, అలాగే వదోదరలో పడవమునిగిన సంఘటనలో బాధితులు, మోర్బి వంతెన కూలిన సంఘటనలో బాధితుల కుటుంబాలను కలుస్తారని పార్టీ కార్యవర్గం వెల్లడించింది.

### కోట్లలో ఆస్తులు.. ఆడి కారు.. విమానంలో చెక్కర్లు!

# గుజరాత్‌లో చిక్కిన అంతర్రాష్ట్ర దొంగ




**గాంధీనగర్, జులై 6:** కాలం కలిసొచ్చినంత సేపు.. మనం ఏం చేసినా చెల్లుతుంది. అదే కాలం కొద్దిగా కలిసి రాకుంటే.. ఎక్కడ పడాలో అక్కడే పడేటట్లు చేస్తుంది. అదే జరిగింది. రోహిత్ కనుబాయి సోలంకి విషయంలో. ఒక ఊరు, ఒక ప్రాంతం, ఒక రాష్ట్రమన్నట్లుగా కాకుండా.. చాలా రాష్ట్రాల్లో తన చోరకళను ప్రదర్శించాడు. అలా అతగాడు ఇటీవల గుజరాత్ పోలీసులకు చిక్కాడు. ఆ క్రమంలో 'అతడిని' ఖాకీలు తమదైన శైలిలో విచారణ చేశారు. దీంతో చోరకళలోని అతడి హస్తప్రావీణ్యాన్ని చూసి కనిపించని నాలుగో సింహం సైతం ఆశ్చర్యపోయింది. దీంతో అతడిని.. అతడిలోని టాలెంట్‌ను చూసి పోలీసులు సైతం ఈ సందర్భంగా ముక్కున వేలేసుకున్నారు.

పోలీసులు విచారణలో.. తనకు ముంబైలో విలాసవంతమైన ప్రాంతంలో ముంబ్రాలో ఒక ప్లాట్ ఉందని ఒప్పుకున్నాడు. దాని విలువ రూ. కోటి ఉంటుందని చెప్పాడు. అలాగే ఆడి కారు సైతం తనకుందన్నాడు. అయితే చోరీల కోసం విమానంలో ప్రయాణాలు చేస్తూ.. ఫైవ్‌స్టార్ హోటళ్లలో దిగేవాడినని విచారణలో సోలంకీ అంగీకరించాడు.

ఇక మొత్తం 19 చోరీ కేసుల్లో సోలంకి నిందితుడిగా ఉన్నాడు. వలసద్‌లో మూడు, సూరత్ లో ఒకటి, పోర్‌బందర్‌లో ఒకటి, సెల్వాల్‌లో ఒకటి, తెలంగాణలో రెండు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు, మధ్యప్రదేశ్‌లో రెండు, మహారాష్ట్రలో ఒకటి చొప్పున అతడిపై చోరీ కేసులు నమోదయ్యాయని పోలీసులు వివరించారు. ఇక మహా రాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో సైతం పలు చోరీలకు సోలంకి పాల్పడినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ముస్లిం మహిళతో వివాహం కోసం సోలంకి తన పేరును అర్హాన్‌గా మార్చు కున్నాడని పోలీసులు పేర్కొన్నారు. అయితే సోలంకికీ డ్రగ్స్ అలవాటు ఉందన్నారు. ముంబైలోని నైట్‌క్లబ్బులు, డ్యాన్స్ బార్లలో గడుపుతూ.. అతడు జీవితాన్ని ఖుషీ ఖుషీ చేసేవాడని గుజరాత్ పోలీసులు తెలిపారు. ఇక అతడి ఒక నెల ఖర్చు రూ. 1.50 లక్షలు ఉందని సోలంకి చెప్పాడని పోలీసులు వివరించారు. మొత్తం 64 కళల్లో చోర కళ కూడా ఉంది. ఆ కళకు.. వేష భాషలు, ప్రాంతాలతో పట్టింపు లేదని రోహిత్ కనుబాయి సోలంకి.. తన చర్యల ద్వారా రుజువు చేశాడనే విషయం స్పష్టమవుతుంది. వాపీలో రూ. లక్ష చోరీ జరిగింది. ఈ కేసులో అతడిని గుజరాత్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. అ క్రమంలో అతడు.. తన గత చరిత్రను పోలీసుల ముందు వివరించాడు.

# ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా మసౌద్ పెజెష్కియాన్

## సంస్కరణవాదికే పట్టం..



**టెహరాన్, జులై 6:** ఇబ్రహీం రైసీ (63) హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇరాన్‌లో కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేసేందుకు ఎన్నికలు నిర్వహించారు. వాటిలో మసౌద్ పెజెష్కియాన్ విజయం సాధించారు. పిడివాదిగా పేరు పొందిన సయీద్ జలిలితో పోటీపడి గెలుపొందారని ఆదేశ హోంమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ ఎన్నికల్లో 30 మిలియన్ల మంది ఓటు వేయగా పెజెష్కియాన్‌కు 16 మిలియన్లు.. జలిలికి 13మిలియన్ల ఓట్లు వచ్చాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. సంస్కరణవాదిగా పేరున్న మసౌద్.. హృద్రోగ నిపుణుడు. ఇరాన్‌ను ఆంక్షల చట్రం నుంచి బయటకు తీసుకురావడానికి పాశ్చాత్య దేశాలతో సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తానని తన ప్రచారంలో పేర్కొన్నారు. ఆయన అభ్యర్థిత్వానికి మాజీ అధ్యక్షులు హసన్ రౌహానీ, మహమ్మద్ ఖాటామి మద్దతు ఉంది. ఇదిలా ఉంటే.. జూన్ చివర్లో అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరిగింది. అయితే నాటి పోలింగ్‌లో దాదాపు 60 శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోకపోవడంతో జులై 5న రెండో బ్యాలెట్ (రన్ ఆఫ్ పోలింగ్)ను నిర్వహించారు. గత కొన్నేళ్లుగా ఇరాన్ ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాల నేపథ్యంలో ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈ ఓటింగ్ పట్ల ఆసక్తి చూపలేదు. ఇద్దరు అభ్యర్థులను, వ్యవస్థను తిరస్కరించడానికే వారు ఇలా చేశారని మునుపటి ఓటింగ్ గురించి రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలైన ఓట్లలో 50 శాతంపైగా వచ్చిన వారే విజేతఅవుతారని ఇరాన్ చట్టాలు చెబుతున్నాయి. అలా రానప్పుడు అగ్రస్థానంలో ఉన్న ఇద్దరు అభ్యర్థుల మధ్య వారంరోజుల తర్వాత రన్ ఆఫ్ పోలింగ్ నిర్వహించాలి. ఇలా 2005లో ఒకే ఒక్కసారి జరిగింది. ఇప్పుడు కూడా రన్ ఆఫ్ పోలింగే.



# తొక్కిసలాట బాధ్యులు తప్పించుకోలేరు..

## హత్రాస్ ఘటనపై భోలేబాబా

**న్యూఢిల్లీ, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన హత్రాస్ తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. దాంతో భోలేబాబా పేరు దేశమంతా మారుమోగిపోయింది. ఈ నేపథ్యంలో ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఆ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జులై2 ఘటనతో మేం చాలా వేదనకు గురయ్యాం. ఈ క్లిష్ట సమయంలో ఆ భగవంతుడు బాధను భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. తొక్కిసలాటకు బాధ్యులైన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని నేను నమ్ముతున్నాను. నాకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. మృతులు, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించాను అని మీడియా ముందు మాట్లాడారు. అలీగఢ్‌తో పాటు హాత్రస్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సత్సంగ్ పేరుతో బాబా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కొన్నిసార్లు లక్షల్లో జనం వస్తుంటారు. జులై 2న హాత్రస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు 80వేల మందికి ఏర్పాట్లు చేయగా రెండున్నర లక్షల మంది హాజరయ్యారు. సేవాదర్ ఆర్మీగా పిలిచే బృందం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఆ రోజు ముఖ్య సేవాదర్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్ పోలీసుల ముందు లొంగిపోయాడు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లో అతడే ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

# కొత్త ప్రధానికి బాధ్యతలు అప్పగించి సైకిల్‌పై సాధారణ పౌరుడిగా మాజీ ప్రధాని నిష్క్రమణం



**హేగ్, జులై 6:** నెదర్లాండ్స్ ప్రధానమంత్రిగా 14 ఏళ్లు సేవలందించిన మార్క్ రుట్టే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. అయితే కొతనత ప్రధానిగా ఎన్నికయిన డిక్‌షూఫ్‌కు అధికారికంగా బాధ్యతలు అప్పగించి రుట్టే సాధారణ పౌరుడిగా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లిపోయారు. అయితే ఇలా చేయడం ఆదేశ ఆచారంగా చెపుతున్నారు. ఎలాగైతే ఖాళీ చేతులతో ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి వచ్చారో అలాగే వెళ్లిపోవడం అక్కడ జరుగుతుందని స్థానికులు చెపుతున్నారు. అలా మాజీ ప్రధాని రుట్టే సైకిల్‌పై వెళ్లిన విడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విడియోలో ఆయన సైకిల్‌పై అధ్యక్ష భవననుంచి బయటకు వస్తున్న సమయంలో కొంతమంది రుట్టేను చప్పట్లు కొట్టి ప్రశంసిస్తున్న విడియోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అయితే రూట్టేకు సైకిల్ రైడ్‌చేయడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు కూడా సభలకు సైకిల్‌పై వచ్చి తన నిరాడంబరతను అంకిత భావాన్ని ప్రజలకు చాటిచెప్పారు. 14 ఏళ్లపాటు నెదర్లాండ్స్ ప్రధానిగా సేవలు అందించిన మార్క్ రుట్టే వచ్చే ఏడాది నాటో కొత్త సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట కేసులో ప్రధాన ముద్దాయిని అరెస్టు చేశాం

## జిల్లా ఎస్‌పి నిపుణ్ అగర్వాల్



**లక్నో, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ క్రమంలో హత్రాస్ జిల్లా ఎస్‌పి నిపుణ్ అగర్వాల్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. 'కేసులో ప్రధాన నిందితుడైన దేవ్ ప్రకాశ్ మధుకర్‌ను అదుపులోకి తీసుసుకున్నాం. అంతకుముందు అతనిపై లక్ష రూపాయల రివార్డు ప్రకటించాం. ఢిల్లీలోని నజఫ్‌గఢ్‌లో నిందితుడు పట్టుబడ్డాడు. అతడిని అరెస్టు చేసి హత్రాస్‌కు తీసుకువచ్చాం. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది. సత్సంగ్ కార్యక్ర మానికి విరాళాలు ఎక్కడి నుంచి వస్తున్నాయనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నాం. కేసును ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంట్ దృష్టికి కూడా తీసుకెళ్తాం. విరాళాల సేకరణలో అవకతవ కలుంటే వాళ్ల వదిలిపెట్టరు' అని ఎస్పీ నిపుణ్ అగర్వాల్ చెప్పారు. కేసుకు సంబంధించి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న ప్రధాన నిందితుడు దేవ్ ప్రకాశ్ మధుకర్.. నారాయణ్ సకార్ హరి అలియాస్ భోలేబాబాకు ప్రధాన సహాయకుడు. తొక్కిసలాటకు కారణమైన సత్సంగ్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసింది మధుకరే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, హత్రాస్ తొక్కిసలాటలో మొత్తం 121 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తుపాకితో కాల్చుకుని అగ్నివీర్ ఆత్మహత్య



**ఆగ్రా, జులై 6:** ఆగ్రాలోని తాజ్‌నగరిలో ఉన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కాంప్లెక్స్‌లో 22 ఏళ్ల అగ్నివీర్ తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం రాత్రి తన ఇన్సాస్ రైఫిల్‌తో కాల్చుకుని చనిపోయాడని కాంప్లెక్స్ అధికారులు వెల్లడించారు. అయితే ఆతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. యుపిలోని బల్లియా జిల్లాకు చెందిన శ్రీకాంత్ కుమార్ చౌదరిగా మృతుడిని గుర్తించారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు వెంటనే విచారణకు ఆదేశించారు. చౌదరి మరణానికి గల కారణాలను వెలికితీయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. తన స్వస్థలం నారాయణ్‌పూర్‌లో గురువారం అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను పూర్తి చేసారు. షాగంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ అమిత్‌కుమార్ మాన్ మాట్లాడుతూ కుటుంబసభ్యులు ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదుచేయలేదని దర్యాప్తు మాత్రం కొనసాగుతున్నట్లు తెలిపారు. 2022 డిసెంబరులో చౌదరి ఐఎఎఫ్‌లో చేరాడు. ఆగ్రాకు ఆరునెలలక్రితమే వచ్చాడు. ఈనెల 3వ తేదీ ఇంటికి వచ్చి పదిరోజుల తర్వాత మళ్లీ విధుల్లోకి వెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# బిభవ్‌కుమార్ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ, జులై 6:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహచరుడు బిభవ్‌కుమార్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. ఆయన జ్యుడిషియల్ కస్టడీని జులై 16వ తేదీ వరకూ ఢిల్లీ తీస్ హజారే కోర్టు శనివారం పొడిగించింది. ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతిమలివాల్‌పై దాడి కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసింది. దాంతో ఢిల్లీ పోలీసులు ఆయనను తీస్ హాజరీ కోర్టులో హాజరుపర్చారు. తదుపరి విచారణ కోసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరారు. దీంతో కోర్టు బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 16 వరకు పొడిగించింది. కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన తనపై బిభవ్ కుమార్ భౌతిక దాడికి పాల్పడ్డాడని స్వాతి మలివాల్ ఈ ఏడాది మే 16న పోలీసులకు ఫిర్యాదు చేసింది. మే 13న తనపై దాడి జరిగిందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. మే 18న పోలీసులు బిభవ్‌ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆయను ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారు. కాగా, స్వాతి మలివాల్‌పై తాను ఎలాంటి భౌతిక దాడికి పాల్పడలేదని, తనపై ఆమె తప్పుడు కేసుపెట్టారని బిభవ్ కుమార్ చెబుతున్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సహా ఆప్ నాయకులంతా కూడా బిభవ్ నిర్దోషి అని నమ్ముతున్నారు. స్వాతిమాలివాల్ బీజేపీ ట్రాప్‌లో పడి తప్పుడు కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. ఆ మేరకు మే 13న స్వాతిమలివాల్ కేజ్రీవాల్ నివాసం దగ్గర సిబ్బందికి వార్నింగ్ ఇస్తున్న దృశ్యాలను ఆప్ షేర్ చేసింది.

# పేపర్ లీక్ ఆరోపణలతో ప్రిన్సిపల్‌ను కుర్చీతో సహా బయటకు తోసేసిన సిబ్బంది



**లక్నో, జులై 6:** పేపర్ లీక్ కుంభకోణంలో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో ఒక ప్రిన్సిపల్‌ను సిబ్బంది అంతా కలిసి బయటకు తోసేశారు. ఆమెఫోన్ లాగేసుకుని, కుర్చీ నుంచి లేపి, బలవంతంగా బయటకు పంపారు. విద్యాసంస్థ ఛైర్మన్ కూడా సిబ్బందితో జతకలిశారు. ఫిబ్రవరిలో జరిగిన యుపిపిఎస్‌సి రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయా గరాజ్‌కు చెందిన బిషప్ జాన్సన్ గర్ల్స్ స్కూల్‌పై ఆరోపణలు వచ్చాయి. పరీక్ష ప్రారంభం కావడానికి ముందు పేపర్ లీక్ జరిగిందని అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఆ విద్యాసంస్థకు చెందిన ఉద్యోగి వినీత్ జస్వంత్‌ను అదుపులోకి తీసు కుంది. ఆ వ్యవహారంలో ప్రిన్సిపల్ పారుల్ పాత్ర కూడా ఉందని వెలుగులోకి వచ్చిందని యాజమాన్యం ఆరోపించింది. దాంతో ఆమె స్థానంలో కొత్త ప్రిన్సిపల్‌గా షిర్లే మాస్సేను నియమించింది. షిర్లే రావడం చూసి, పారుల్ ప్రిన్సిపల్ గదికి వెళ్లి గడియపెట్టుకున్నట్లు తెలుస్తోంది. తర్వాత మిగతా సిబ్బంది తలుపు తెరిచి, ఆ గది నుంచి ఆమెను బయటకు పంపారు. ఆ క్రమంలో ఆమె ఫోన్ బలవంతంగా తీసేసుకున్నారు. కుర్చీ నుంచి పైకి లేపేశారు. తర్వాత షిర్లే వచ్చి బాధ్యతలు చేపట్టగా సిబ్బంది అంతా కొత్త హెడ్‌కు అభినందనలు తెలిపారు. అయితే ఈ ఘటనపై పారుల్ పోలీస్ కేసు పెట్టారు. తనను లైంగికంగా వేధించారంటూ ఫిర్యాదు చేశారు. సిసిటివి దృశ్యాల్లో ఎక్కడా కూడా ఆమెను భౌతికంగా తాకినట్లుగా లేదని యాజమాన్యం వాదించింది. తమ విద్యాసంస్థ నుంచి ఆమె రూ.2.40 కోట్ల అక్రమ లబ్ధి పొందిందని ఆరోపించింది. మరోపక్క ఆమె చేసిన ఫిర్యాదుతో పోలీసులు పలువురు సిబ్బందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నారు. ఈ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవు తున్నాయి. ఒక విద్యాసంస్థలో ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తుల వ్యవహారశైలికి నెటిజన్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# 15వరకూ సిసోడియా కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,జులై 6:** ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ కేసులో జైలుపాలయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జ్యుడిషియల్‌కస్టడీని మరోసారి పొడిగించారు. సిసోడియా కస్టడీ నేటితో ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఆయన్ను హాజరుపరిచారు. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉన్నందున సిసోడియాకు మరికొన్ని జ్యుడిషియల్‌కస్టడీని పొడిగించాలని దర్యాప్తు అధికారులు కోర్టును కోరారు. దాంతో సిసోడియా కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో పదిరోజులు పొడిగించింది. ఈపొడిగింపుతో సిసోడియా ఈనెల 15వరకూ జ్యుడిషియల్ కస్టడీలోనే కొనసాగుతారు. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కూడా జైల్లో ఉంటూ విచారణ ఎదుర్కొంటున్నారు. అంతకుముందు సిసోడియా కస్టడీని ఈడీకేసులో కోర్టుజులై 25వరకూ పొడిగించింది. 2023 మార్చిలో సిబిఐ, ఈడీ అధికారులు సిసోడియాను అరెస్టు చేసారు. సిబిఐ తన దర్యాప్తును ముగించినరా కోర్టులో తప్పుడు ప్రకటనలు చేస్తోందని సిసోడియా న్యాయవాదులు ఆరోపించారు. దీనిపై సిబిఐ స్పందిస్తూ తమ నివేదికలను తప్పుగా చూపిస్తున్నారరని అన్నారు. కేసులో అందరు నిందితుల విచారణ పూర్తి చేసామని అయితే ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను మాత్రం చేయలేదని, ఇదే కేసులో ఆయన జులై 12 వరకూ తీహార్‌జైలులో ఉన్నారని ఆయన్ను కూడా విచారణ చేయాల్సి ఉందని వివరించింది.

# అగ్నివీరుల వయోపరిమితిని పెంచాలి: కేంద్రాన్ని కోరిన సైన్యం



**న్యూఢిల్లీ, జులై 6:** అగ్నిపథ్‌లో చేరేవారి వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని, నాలుగేళ్ల తర్వాత కనీసం 50శాతం మంది అగ్నివీర్‌లను కొనసాగించాలని కేంద్రాన్ని సైన్యం కోరనున్నట్లు తెలుస్తోంది. సైనికుల నియామకం కోసం అగ్నిపథ్ పథకం రెండు సంవత్సరాల క్రితం అమల్లోకి వచ్చింది. అయితే ప్రతిపక్షాలు, ఆర్మీ అభ్యర్థులు దీనిని వ్యతిరేకించారు. అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దుచేసి, పాత పద్ధతిలోనే సైన్యం నియామకం చేపట్టాలని దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. నిరసనల మధ్య రెండేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. 17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువతీయువకులు మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రం పేర్కొంది. నాలుగేళ్లు ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకున్న అగ్నివీర్‌లకు ఎటువంటి ఆర్థిక సాయం, పెన్షన్ సౌకర్యాలు ఉండవు. వారిలో 25 శాతం మందిని మరో 15 సంవత్సరాల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. అగ్నివీర్‌లుగా నియమించిన వారిలో కేవలం 25 శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరికొంత మందిని కూడా తిరిగి సర్వీస్‌లో చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తి మొత్తంలో ఉపయోగించుకోవాలి అని నేవీ విశ్రాంత అధికారి కెబిసింగ్ తెలిపారు. ఇటీవల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్‌లోని నౌషేరాలో జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో మరణించిన అగ్నివీర్ తండ్రికి ఎటువంటి పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. అగ్నివీర్ తండ్రి వీడియోను విడుదల చేశారు. అగ్నివీరులకు అమరవీరుల హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. అయితే సైన్యం దీనిపై వివరణ ఇచ్చింది. పరిహారంలో కొంత భాగాన్ని అగ్నివీర్ అజయ్‌కుమార్ బంధువులకు చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని త్వరలో పంపిణీ చేస్తామని పేర్కొంది.

# బీహార్‌లో పిడుగుల వర్షం.. 24 గంటల్లో 9 మంది మృతి



**పాట్నా,జులై 6:** ఓ వైపు వరుస వంతెనలు కుప్పకూలుతుండటం బీహార్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతుండగా మరోవైపు గత 24 గంటల్లో పిడుగుపాటుకు 9 మంది దుర్మరణం పాలయ్యారు. ఆరు జిల్లాలో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు.

ఆరు జిల్లాల్లో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. జెహ్నాబాద్, మాథేపుర, ఈస్ట్ చంప రాన్, రోహ్టాస్, శరణ్, సుపౌల్ జిల్లాల్లో పిడు గుల భీభత్సం సంభవించినట్టు చెప్పారు. జహానాబాద్ జిల్లాలో ముగ్గురు, మదేపుర జిల్లాలో ఇద్దరు, ఈస్ట్ చంపారస్, రోహ్‌తాస్, సరాన్,సుపౌల్ జిల్లాలలో నుంచి ఒక్కొర్కరు చొప్పున పిడుగుపాట్లకు బలయ్యారు. ఘటనపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు. ప్రజలు విపత్తు నిర్వహణ విభాగం అధికారుల సూచనలు పాటించాలి సీఎం సూచించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

7-7Pg6exHMNWJQE.qxd:7-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:26 AM Page 1



# టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి



శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నేతలు

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిత విప్లవంలో, వ్యవసాయాన్ని ఆధునీకరిం చటంలో జగ్జీవన్‌రామ్ అందించిన సహకారం అనితర సాధ్యం అని అన్నారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు మహాసభలకు పునాది వేసి ఎన్నో ఉద్యమాలు నడిపారని అన్నారు. ప్రజల కోసం బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహాను భావుడు జగ్జీవన్‌రా మ్ అని ప్రస్తు తించ ారు. వెనుకబడిన, అణగారని వర్గాలవారి అభ్యున్నతికికృషి చేసిన అవిశ్రాంత శ్రామికు డుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. మచ్చలేని నిస్వార్థ నాయకునిగా నిలిచిన జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. టిడిపి నాయకులు ఎస్ రామకృష్ణ, విజయకుమార్, బొండా జగన్నాథం, అఖిల్, రాజశేఖర్, షేక్ లాల్ వజీర్, హసన్ బాషా, సైదావలి పాల్గొన్నారు.

# అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన జగన్‌రెడ్డి

## - మీడియా సమావేశంలో మాజీ మంత్రి పీతల సుజాత



**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** పచ్చకామెర్ల వ్యక్తికి లోకమంతా పచ్చగా కన్పించినట్టు ..అన్నట్టుగా జగన్‌రెడ్డి, ఆయన నీలి మీడియా తీరు ఉందని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఐదేళ్ల రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అరాచకాలు, అత్యాచారాలు, గంజాయి, డ్రగ్స్‌కు ఎపిని కేరాఫ్‌గా మార్చారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నెల కూడా గడవకముందే అపుడే హామీలన్నా అమలు చేయాలంటూ పెడబొబ్బలు పెట్టటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో సుజాత మీడియాతో మాట్లాడారు. మాట తప్పడం , మడమ తిప్పటం జగన్‌రెడ్డికి మాత్రమే తెలుసు అని అన్నారు. మా నాయకుడు చంద్రబాబు మా ఇస్తే తప్పరు అని కచ్చితంగా ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తారని అన్నారు. ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. ప్రజలు ఛీకొట్టినా జగన్‌కు బుద్ధి రాపోవటం శోచనీయమని పేర్కొన్నారు. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు తీసుకుని నెలకూడా కాకుండానే జగన్ తన నీలిమీడియాలో తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు. వైకాపా, ఆ పార్టీ పత్రిక దిగజారుడు తనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో అన్నివిధాలుగా ప్రజలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ప్రజలకు వైఎస్సార్సీ కల్పించిన ఇబ్బందులను చంద్రబాబు తొలగిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు పెట్టారని చెప్పారు. దాదాపు రూ.65 లక్షల మందికి రూ.4,408 కోట్లు అట్టహాసంగా రికార్డుస్థాయిలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయటం జరిగిందని అన్నారు.. పెంచి వెయ్యితో కలిపి రూ.7వేల పింఛన్ ఇంటి వద్దే అందించారని గుర్తుచేశారు. ఇవి మీ కంటికి కన్పించటం లేదా? అంటూ నిలదీశారు. వాలంటీర్లు లేకుంటే పింఛన్ల పంపిణీ చేయలేని మీరు 60 మంది అవ్వతాతలను చంపిన మీరు తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు. ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి మీకు లేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పామని, కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు.

**వైఎస్సార్సీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది:** వైఎస్సార్సీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సుజాత అన్నారు. అరాచకాలు, హత్యలు, గంజాయి, మాదక ద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేరాఫ్‌గా మార్చారని అన్నారు. దమ్ము, ధైర్యంతో ప్రజలను జగన్‌రెడ్డి కలవలేరన్నారు. ప్రజల్లోకి వెళ్లాలంటే జగన్‌రెడ్డికి పరదాలు కావాలని అన్నారు.

# డా. బాబూ జగజ్జీవన్‌రాంకు భారతరత్న ఇవ్వాలి: ఎంఆర్‌పిఎస్



**విజయవాడ, జూలై 6, ప్రభాత'వార్త' :** దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నేత డా బాబూ జగజ్జీవన్‌రాంకు భారతరత్న ఇవ్వాలంటూ ఎంఆర్‌పిఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పెరెల్లి ఎలిషా మాదిగ డిమాండ్ చేశారు. డా బాబూ జగజ్జీవన్‌రాం 38వ వర్ధంతి సందర్భంగా విజయవాడ జింఖానాగ్రౌండ్స్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం పెరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ 32 సంవత్సరాల పాటు వివిధ శాఖలకు కేంద్రమంత్రిగా, 2 సంవత్సరాలు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన డా బాబూ జగజ్జీవన్‌రాం విద్యార్థి దశ నుండే స్వతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ నేతృత్వంలో పాల్గొని జైలుకు కూడా వెళ్ళారని, అతి పిన్న వయస్సు కలిగిన మంత్రిగా బేబీ మినిస్టర్ అని పిలువబడ్డారన్నారు. నేపాల్, బీహార్ భూకంపం సమయంలో అక్కడ ఎన్నో సేవలందించారని, కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను కార్మికుల శ్రేయస్సు కోసం ప్రవేశ పెట్టారని, వ్యవసాయ ఆహార శాఖ మంత్రిగా హరిత విప్లవం ప్రారంభించి ఆహారధాన్యాల అధిక దిగుబడికి కృషి చేశారని కొనియాడారు. కేంద్ర రక్షణ మంత్రిగా డా బాబూ జగజ్జీవన్ రాం 1971లో ఇండియా పాకిస్థాన్ యుద్ధంలో భారత సైన్యానికి తన నైపుణ్యంతో దిశా నిర్దేశం చేశారని ప్రస్తుతించారు. 1997 ఎమర్జన్సీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఫర్ డెమోక్రస్ పార్టీని స్థాపించిన మహనీయునికి భారతరత్న ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్రాధ్యక్షులు మందా కృష్ణ నాయకత్వంలో డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఎంఆర్‌పిఎస్ నేతలు కె వెంకటేశ్వరరావు మాదిగ, డిటోని మాదిగ పాల్గొన్నారు.

# విద్యార్థులు బాల్యం నుండే ధ్యానం, సానుకూల ధోరణి అలవర్చుకోవాలి

## ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కుమారి వాణి



సభలో ప్రసంగిస్తున్న ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ

**జగ్గయ్యపేట, జూలై 6, ప్రభాతవార్త:** సమకాలీన సమాజంలో విద్యార్థులు బాల్యం నుండే ధ్యానం సానుకూల ధోరణి అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కుమారి వాణి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన యోగా మెడి టేషన్, పాజిటివ్ థింకింగ్ అవ గాహన సదస్సులో కుమారి వాణి పాల్గొని ప్రసం గించారు. నెగిటివ్ ఎమోషన్స్‌ను తగ్గించుకుని పాజిటివ్ ఎనర్జీని పెంపొందించుకునే విధానాల గురించి ఆమె సోదాహరంగా వివరించారు. మానవ స్వాభావిక గుణాలను అనుసరిస్తున్నామా, విద్యా దదాతి వినయం అన్నట్లు సబ్జెక్ట స్కిల్స్, లెర్నింగ్ స్కిల్స్, హ్యూమన్ వాల్యూస్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని ఆమె సూచిం చారు. మనసు ఆత్మశక్తిల పాజిటివ్ ఆలోచనల వలన ఆత్మనిగ్రహ శక్తి పెరుగుతుందని, శాంతిని కోరేవారు తప్పకుండా కోపాన్ని విడివడాలని, ప్రశాంత స్థితిలోనే సత్ఫలితాలు వస్తాయని వివరించారు. పగ, ఈర్ష, కోపం పతనానికి దారి తీస్తాయన్నారు. విద్యాభివృద్ధికి నిత్యం కనీసం ఐదు నిముషాలపాటైనా యోగాను ఆచరించాలన్నారు. కాగా సమావేశంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె హనుమంతరావు, ఎస్‌డి మౌలాలీ, కె శంకరరావు, శేషగిరిరావు, పిడి సునీత, బాదే నాగేశ్వరరావు, 8 నుండి 10వ తరగతుల విద్యార్థినులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఒఎస్డీపై కేసు నమోదు, డాక్యుమెంటుల దగ్ధం ఘటనలో ఆయన పాత్రపై అనుమానం

**విజయవాడ.జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** పోల్యూషన్ కంట్రోలు బోర్డు(పీసీబీ) రికార్డుల దగ్ధం కేసులో ఆ బోర్డు ఓఎస్డీ రామారావుపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఇటీవల విజయవాడ–అవనిగడ్డ కరకట్టపై పెనమలూరు నియోజకవర్గ పరిధిలో యనమలకుదురు సమీపంలో పీసీబీకి చెందిన రికార్డులను ధ్వంసంచేసారు.ఈ ఘటనపై పోలీసులు 328,316,31(పీడీపీపీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.ఘటన జరిగిన రోజునే పీసీబీ ఉద్యోగులు నాగరాజు,రూపేంద్రల మీద పోలీసులు కేసు నమోదు చేసారు.ఇప్పుడు ఓఎస్డీ రామారావుపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసారు.గతంలో నమోదు చేసిన 106 సెక్షనును మార్చి కొత్తగా అదనపు సెక్షన్లను కలిపి ముగ్గురిపై కేసు నమోదు చేసారు.పీసీబీ. ఫోరెన్సిక్ శాఖల సహకారంతో ఫైల్స్‌లో ఏముందనే అంశంపై నివేదిక సిద్ధం చేస్తున్నారు.ఇక ఫైల్స్ దహనం కేసును ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి విచారణ చేపట్టింది. ముఖ్యంగా ఈ అంశంపై ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనంతో ఉన్నారు.కేసు విషయంలో నిర్లక్ష్యం వద్దని ఆయన పోలీసులను హెచ్చరించారు.ఈ క్రమంలో ఈ కేసుపై డీజీపీ ద్వారకా తిరుమలరావు ఎప్పటికప్పుడు పోలీసుల నుంచి సమాచారం తీసుకుంటున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లల్లో కొన్ని కాలుష్యనియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో ఓపెన్ డాక్యుమెంట్స్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటిని ఎందుకు దగ్గం చేయాలనుకున్నారు. కాలిపోయిన వాటిలో ముఖ్యమైన డాక్యుమెంట్లు ఉన్నాయా ? అనే దిశలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ బోనాలు నిర్వహణకురూ. 20 కోట్లు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఆషాడ మాస బోనాల దశాబ్ది ఉత్సవాలను ఆర్భాటంగా, అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బేగంపేట హరిత టూరిజం ప్లాజాలో బోనాల దశాబ్ది ఉత్సవాలు–2024 ఏర్పాట్లకు సంబంధించిన చెక్కులను దేవాలయాల కమిటీలకు పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యేటా జరిగే బోనాల జాతరను గత సంవత్సరం కంటే ఈ యేడాది మరింత ఆర్భాటంగా,అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బోనాలు, దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం 20కోట్లు నిధులు కేటాయించిందన్నారు. ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఈ నెల 15 డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి (ఎంసీహెచ్ఆర్‌డి)లో రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశంతో మరో మూడు సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల7 నుంచి ఆగస్టు 4 వరకు నిర్వహించే బోనాలు ఏ దేవాలయంలో ఏ రోజు నిర్వహిస్తారు అనే వివరాలతో కూడిన కరపత్రాన్ని వాట్సప్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ నెల 7న గోల్కొండ శ్రీజగదాంబ మహంకాళీ దేవాలయంలో బోనాలు, తొట్టెల రథం ఊరేగింపు, మెట్ల పూజ, సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 8న బల్కంపేట శ్రీఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో ఎదుర్కోలు ఉత్సవం, శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాయలయంలో ఘటోత్సవం, 10న బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో చండీహోమం, రథోత్సవం, 11న గోల్కొండ జగదాంబ మహంకాళీ ఆలయంలో బోనాలు, శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 12, 13న సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 14న గోల్కొండ మహంకాళీ దేవాలయంలో బోనాలు, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాలయంలో, 15 నుంచి 17వరకు శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాల యంలో ఘటోత్సవం, 18న గోల్కొండ జగదాంబ మహంకాళీ ఆలయంలో బోనాలు చండీహోమం, పూర్ణాహుతి, ఉజ్జయినీ మహాకాళీ దేవాలయం, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 19న లాల్‌దర్వాజా శ్రీసింహవాహిని మహంకాళీ దేవాలయం, ఉప్పుగూడ శ్రీమహంకాళీ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయం హరిబౌలి శ్రీఅక్కన్న మాదన్న దేవాలయం, శాలిబండ, మిరాలంమండి శ్రీమహంకాళేశ్వర దేవాలయం, గౌలిపుర శ్రీమహంకాళీ దేవాలయం, శ్రీభారత మాత కోట మైసమ్మ దేవాలయం, హైదరాబాద్, మురాద్ మహల్ శ్రీనల్ల పోచమ్మ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయాలు ఉన్నాయి.

# చీనీ తోటలను పరిశీలించిన శాస్త్ర వేత్తల బృందం

## - మర్తాడులో రైతులతో భేటి - డ్వామా హాల్‌లో అధికారులతో సమాలోచనలు



ఉద్యాన వన శాఖ అధికారులతో శాస్త్ర వేత్తల బృందం సమాలోచనలు

**అనంతపురం, జులై 6 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రస్థాయి శాస్త్ర వేత్తల బృందం శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించింది. చీనీ రైతులు చీనీ పంట సాగులోనూ, చీనీ మొక్కల ఎంపికలోనూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాస్త్ర వేత్తల బృందం పరిశీలిం చడంతో పాటు రైతులతో చర్చా ఘోష్టి నిర్వహించింది. అధికారులతో కూడా ఆ బృందం సమాలోచన చేసింది. అనంతపురం శివారులోని రేకుల కుంటలో పండ్ల తోటల పరిశోధన కేంద్రం ప్రిన్సిల్ సైంటిస్ట్ డా.సుబ్రహ్మణ్యం నేతృత్వంలో వివిధ రాష్ట్రాలకు చెందిన శాస్త్ర వేత్త బృందం పర్యటించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యాన వన శాఖ జిల్లా అధికారులు ఫిరోజ్‌ఖాన్, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి తదితర ఉద్యాన వన శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉద్యాన వన శాఖ పరిశోధన కేంద్రాల సైంటిస్టులు, మాజీ సైంటిస్టులు ఈ బృందంలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం మర్తాడు తదితర గ్రామాల్లో చీనీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. అదే సమయంలో అనంతపురంలోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సమావేశ భవనంలో ఉద్యాన వన శాఖ అధికారులతో శాస్త్రవేత్తల బృందం సమాలోచనలు చేశారు. అధికారుల అభిప్రాయాలను తీసుకుని చీనీ రైతులకు తగిన సూచనలను, సలహాలను శాస్త్రవేత్తల తెలియజేశారు. చీనీ తోటలకు వేరుకుళ్ళ రావడానికి అధిక నీరు ఇవ్వడం, డ్రిపర్ల వద్ద మోతాదుకు మించి ఎరువులు వేయడమే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు సమావేశంలో అభిప్రాయ పడ్డారు. అదే విధంగా నమ్మకం ఉన్న నర్సరీల వద్ద మాత్రమే మొక్కలు తెచ్చుకుని నాటాలని శాస్త్ర వేత్తలు రైతులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని నిమ్మ పరిశోధన కేంద్రం సలహాలు పాటించాలని నిమ్మ పరిశోధన కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారని శాస్త్ర వేత్తలు తెలియజేశారు. చీనీ రైతులు వేరుకుళ్ళ, తొలుచు పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజేశ్వర్ సింగ్, ఢిల్లీలోని ఐసిఏఆర్ మాది అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ వాస్కా సింగ్ దిల్లోన్, బెంగుళూరులోని ఐసిఏఆర్ సాయిల్ సైన్స్ మాజీ హెడ్ గణేష్ మూర్తి, న్యూ ఢిల్లీలోని ఏఎస్ఆర్‌బి మాజీ సభ్యుడు పీకే చక్రవర్తి, సోలాపూర్‌లోని ఐసిఏఆర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్‌రామకృష్ణ పాల్, నాగపూర్‌చెందిన ప్రిన్సిపాల్ సంఐటిస్ట్ డాక్టర్ఏకె దాస్, అనంతపురంలోని రేగులకుంట హార్టికల్చర్ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, తిరుపతి, కడప ప్రాంతానికి చెందిన సీనియర్ సైంటిస్టులు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కేటి వెంకటరమణ ఈ బృందంలో ఉన్నారు.

# దుర్గమ్మకు ఆషాఢమాసం మొదటి సారె

## - వెల్లువలా తరలివచ్చిన భక్తబృందాలు



**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు మొదటి ఆషాడం సారెను దుర్గమ్మ ఆలయ సిబ్బంది, వైదిక సిబ్బంది తమ కుటుంబసభ్యులతో కలిసి శనివారం అందించారు. కనకదుర్గానగర్ నుండి ఊరేగింపుగా వారంతా సారెను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ దుర్గమ్మ ఆలయానికి తీసుకురాగా అక్కడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయమర్యాదలతో స్వాగతంపలికారు. అనంతరం వారు అమ్మవారి దర్శనం చేసుకుని తదుపరి మహామండపం 6వఅంతస్థు కు చేరుకుని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆశీర్వచనమందించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, కార్యనిర్వహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, అన్ని విభాగాల సిబ్బందిపాల్గొన్నారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రఆర్థికశాఖకార్యదర్శి:** దుర్గమ్మను శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ లు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

**- శ్రీ సహస్ర విద్యల పరిమళం దుర్గమ్మ అనుగ్రహమే:** మానసిక భయాందోళనలనుండి పరమ వాత్సల్యంతో కాపాడే వారాహీదేవికి దేశమంతటా నవరాత్రోత్సవాలకు తెరలేచిన పవిత్రవేళలో ప్రముఖ రచయిత శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ అపూర్వ రచనా సంకలనం, మంత్రపేటి ను దుర్గమ్మ సన్నిధిలో ఆవిష్కరించడం దశమహావిద్యల అనుగ్రహమని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు అన్నారు. దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై శనివారం మంత్రపేటిక గ్రంథాన్ని ఇఒ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ హయగ్రీవ భగవానుని ద్వారా ఈ జాతికి అంకితం చేసిన లలితా విద్యతో పాటు భీష్మ పితామహుని వల్ల ప్రపంచానికి అందిన విష్ణు సహస్ర నామం విద్య, ఈ మంత్ర వైభవంలో పరమశక్తి సంపన్నంగా వందకు పైగా వేదాది విద్యల స్తోత్ర పుష్పాలుగా పరిమళిస్తున్నాయన్నారు. తరతరాల వారసత్వాన్ని పురాణపండ శ్రీనివాస్ సంప్రదాయ విలువలతో కొత్తపుంతలు తొక్కిస్తూ నిస్వార్థ యజ్ఞ భావనతో ప్రయాణించడానికి వెనుక దుర్గమ్మ అనుగ్రహం పుష్కలంగా వుందని, ఈ వారాహి నవరాత్రుల్లో విశేషార్చనలు చేసుకునే ముత్తయిదువలకు ఈ పవిత్ర గ్రంథాని ఉచితంగా దేవస్థానం సమర్పిస్తుందన్నారు.


**- దుర్గమ్మకు శివస్వామి ఆషాడం సారె:** దుర్గమ్మకు తాళ్లాయపాలెం నుండి శ్రీశ్రీ శివ స్వామిజీ ఆషాడం సారె ను శనివారం అందించారు. ఆయన ఆషాడం సారెను తీసుకుని ఆలయానికి రాగానే ఇఒ కెఎస్ రామారావు స్వాగతం పలికి మేళతాళాలు, మంత్రపఠనాలతో శ్రీ అమ్మవారి సన్నిధికి ఆషాడం సారెను తోడ్కొని వెళ్ళారు. శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్న శివస్వామిజి భక్తులకు దుర్గమ్మ అనుగ్రహం, ఆషాడమాసం విశిష్టత అంశాలపై అనుగ్రహ భాషణం చేశారు. శ్రీ శివ స్వామికి ఇఒ కెఎస్‌రామారావు ప్రసాదాలు అందించారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం విజయవాడలో వాక్‌థాన్



**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** "డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్" పేరుతో విజయవాడ నగరంలో వాక్‌థాన్ నిర్వహించారు.ఒక సామాజిక ఆధ్యాత్మిక సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నగర ప్రధాన కూడలి నుంచి ప్రారంభించారు.హోంమంత్రి వంగలపూడి అనిత ఈ వాక్‌థాన్‌ను ప్రారంభించారు.ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు.ఆయన స్వయంగా వాక్‌థాన్ పాల్గొన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత,మత్తుపదార్థాలు వద్దు. సమాజం పట్ల పూజనీయతే ముఖ్యం,జీవన గమ్యాలను చేరడమే మన లక్ష్యం, మాదక ద్రవ్యాలను సేవించడానికి కాదు,గంజాయి,మత్తు పదార్థాలను సంకెళ్ళతో బందిద్దాం,మత్తుకు బానిసలు కాకుండా నిలుద్దాం, మత్తుకు దూరంగా ఉండు, సంతోషంతో జీవించు వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను యువత ఈ సందర్భంగా ప్రదర్శించారు.నగరంలోని వివిధ కళాశాలనుంచి విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛందంగా వచ్చిన యువతీ.యువకులతో వాక్‌థాన్ నగర వీధుల్లో ఆకర్షనీయంగా నిలిచింది.రాష్ట్రంలో గంజాయి.మాదక ద్రవ్యాల విక్రయ.రవాణాదారులను అత్యంత కఠినంగా అణచివేస్తామని హోంమంత్రి అనిత.,ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఈ సందర్భంగా ప్రకటించారు.ప్రతి పౌరుడు మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడాన్ని బాధ్యతగా భావించాలన్నారు. డ్రగ్స్ వాడకం దారులు. విక్రయాలను గుర్తిస్తే సంబంధిత కాల్ ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.సమాచారం అందించిన వారి పేరు పూర్తి గోప్యంగా ఉంచాలన్నారు.మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి,పలువురు స్వామిజీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నామ్ హైవే పనులు వెంటనే పూర్తిచేయాలి : మంత్రి గొట్టిపాటి రవికుమార్



మునిసిపల్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకి నగర పంచాయతీలో మునిసిపల్, పలుశాఖల అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత స్వాతంత్ర్యసమరమోధుడు , దళితనేత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. పట్టణంలో మంచినీటి సౌకర్యం కోసం అంతర్గత సిమెంట్‌రోడ్డు, ఎడా పెడా పగలగొట్టి పనులు పూర్తిచేయకుండా అసంతపూర్తిగా వదిలివేయటం బాధ్యతారాహిత్యమని వెంటనే పనులు పూర్తిచేయాలని అన్నారు. అంతేకాక పలుచోట్ల రోడ్లు, డ్రైనేజీ కాలువల మధ్యలోవిద్యుత్ స్తంభాలు ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సింగరకొండ వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాలు త్వరగా పూరినతచేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే టిడ్కో ఇళ్లకు విద్యుత్, మంచినీరు అందేలా వెంటనే ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత శాఖఅధికారులను ఆదేశించారు. నామ్ హైవే రోడ్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని డ్రైనేజీ కాలువలు సక్రమంగా నిర్మించాలని, గోపాలపురం,ఏల్చూరు గ్రామాల పరిధిలో రోడ్డు విస్తరణ లేకపోవటంతో ఎదురుఎదురుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులకు నష్టపరిహారం చెల్లించి యుద్ధప్రాతిపదికన నామ్ హైవే పనులు పూర్తిచేయాలని అన్నారు. పట్టణంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాహనాల రాకపోకలకు వీలుగా పోలీసు అధికారులు సమన్వయం చేసుకుని సిగ్నల్ లైట్‌లను ఏర్పాటుచేయలని నామ్ హైవే అధికారిని ఆదేశించారు. అదేవిధంగా అగ్నిమాపక కేంద్రానికి స్థలం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజాపతినిధులు సమన్వయం చేసుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధి పథంలో నడిపేలా సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు.

## విద్యుత్ వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం

### ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూస్తామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇవి వాహనాల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్ర అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేస్తామని అన్నారు. శనివారం గోల్డ్‌స్టోన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈటో ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల సంస్థ ప్రతినిధులకు హామి ఇచ్చారు. యేటా పదివేల యూనిట్ల తయారీ సామర్థ్యంతో ఈటో ఆటో ఎలక్ట్రిక్ సంస్థ జడ్చర్ల వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమను మరింత విస్తరించాలని మంత్రి సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతు న్నందున విదేశీ పెట్టుబడులను తీసుకురావాలని మంత్రి సూచించారు. దీనికి ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా సహకరిస్తా మన్నారు. మహిళా ఆటోడ్రైవర్లను ప్రోత్సహించేందుకు ఈటో సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని శ్రీధర్‌బాబు ప్రశంసించారు. హైదరాబాద్ జిల్లా కేంద్రంలో మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు సొంతంగా ఉపాధి పొందేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వానికి తగిన సూచనలు చేస్తే ప్రోత్సాహకాలపై విధాన నిర్ణయం ప్రకటిస్తామన్నారు.

## ఘనంగా డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

### దేశ సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తుడు:ఎంపి డా.కె.లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** దేశ సమైక్యత కోసంనప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశ భక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని రాజ్యసభ సభ్యులు, బిజెపి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాయలంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ ఏపి, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటి అవ్వడంపై మంచిపరిణామం అన్నారు. రెండు రాష్ట్రాల సిఎంలు విభజన సమస్యలను సానుకూల వాతావరణంలో పరిష్కరించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోడి కట్టుబడి ఉనా్రన్నారు. టిటిడి పవిత్రతను కాపాడాలన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు, మహోన్నత దేశ భక్తులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకుంటూ బిజెపి దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఆర్టికల్ 370రద్దు తరువాత ప్రధాని మోడి తొలిసారిగా కశ్మీర్‌లో దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేశారన్నారు. భారతీయ జనతాపార్టీ కేవలం మతపరమైన రిజర్వేషన్లు వ్యతిరేకిస్తుందన్నారు. డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా పర్యావరణాన్ని పరిరక్షించుకుని, భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేలా బిజెపికి చెందిన ప్రతి కార్యకర్త తమ తల్లిపేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొంటున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొండాదేవయ్యపటేల్, రాజు, వెంకన్న తదితరులు

## మున్నూరుకాపులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపు నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ కోరారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24శాతం జనాభా ఉన్న మున్నూరుకాపులకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి వర్గ విస్తరణలో రెండు మంత్రిపదవులను తమ సామాజిక వర్గానికి కేటాయించాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మున్నూరుకాపు కార్పొరేషన్‌కు 2వేలకోట్లు కేటాయించాలన్నారు. అంతేకాకుండా కోకాపేట్ ఆత్మగౌరవ భవనానికి మరో 20కోట్లు మంజూరు చేయాలన్నారు. మున్నూరుకాపు బాలబాలికల కోసం ప్రతిజిల్లా కేంద్రంలో రెండెకరాల భూమి, భవన నిర్మాణం కోసం 3కోట్లు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈమేరకు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, శ్రీధర్‌బాబు, సీతక్కలను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రాజు, కార్యదర్శి వాసాల వెంకన్న, గ్రేటర్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలకు 87 శాతం హాజరు

### 16 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈ నెల 16 వరకు కొనసాగనున్నాయి. మొదటి రోజు పరీక్షలకి 87.17 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు పరీక్షలకి 7416 మందికి కేటాయించగా వారిలో 6465 మంది హాజరయ్యారు. కేటాయించిన వారిలో 87.17 శాతం మంది పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, రెండో సెషన్ మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు.. మూడో సెషన్ సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు మూడు సెషన్‌లలో నిర్వహిస్తారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీపడితే ఊరుకోం

### తెలుగు రాష్ట్రాల సిఎంల భేటీని స్వాగతిస్తున్నాం

### బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడితే ఊరుకోమని బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. విభజన పరిష్కారం కోసంనరెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటిని స్వాగతిస్తున్నామన్నారు. విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్రం సానుకూలంగా ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడితే చూసు ఊరుకోమన్నారు.

ఎమ్మెల్యే దానం సభ్య త్వాన్ని రద్దు చేయకపోతే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం పోతుందని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో పిటిషన్ తీసుకోకుండా స్పీకర్ వ్యవహరిస్తు న్నాడన్నారు. అసెంబ్లీ కార్యాలయానికి ఎన్ని సార్లు వెళ్లినా కనిపించడం లేదన్నారు. స్పీకర్‌కు రిజిస్ట్రర్ పోస్టులో పంపిస్తే, ఆ లేఖలు తిరిగి వస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే హైకోర్టు కేసులు ఉందని, అవసరం అయితే సుప్రింకోర్టును ఆశ్రయిస్తామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్ల వైఫల్యం చెందిందన్నారు. సర్కారు పెద్దలు, వివిధ టాక్సుల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడితే వాస్తవాలతో సహా బయటా ఎట్టామని, ప్రధానంగా సివిల్ సప్లై శాఖలో జరిగిన అవినీతిపై కేంద్రానికి నివేదిక ఇచ్చినట్లు త్వరలోనే విచారణ జరుగుతుందన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలు నిర్వహించేందుకు వెనకాడుతుందన్నారు. పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధ అన్నారు. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి తమది ప్రజాపాలన అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ప్రతీకలైన పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు.

ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలో ఏడు నెలలుగా పంచాయతీలకు నిధులు లేవు, పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు అన్నారు. గత్యంతరం లేక వారు కుటుంబం జీవనం కోసం కూలీ పనులకు వెళ్తున్నారన్నారు. దీంతో గ్రామాలలో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలలో పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. ఔట్‌సోర్సింగ్ గ్రామ కార్యదర్శులకు ఆరు నెలలుగా జీతాలు లేవు అన్నారు. బి టాక్సు ఇస్తలేరని సర్పంచ్‌ల బిల్లులు ఆపుతున్నారా అంటూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.

గ్రామపంచాయతీలలో సర్కారు రూ.3లక్షల నుంచి రూ.కోటి రూపాయల వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. పదిశాతం కమిషన్ ఇవ్వడం లేదనే కారణంగా బిల్లులు ఆపారా అంటూ ప్రశ్నించారు. సర్కారు పెద్దలకు ఆర్ టాక్సు, బి టాక్సు మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజల మీద లేదన్నారు. మంత్రులకు వందల కోట్లు ఇవ్వడానికి నిధులు ఉంటాయే తప్పితే కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి చేతులు రావడం లేదా అన్నారు.

మరోవైపు సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## జ్ఞానపీఠమంత కవి ఆచార్య కొలకలూరి

### 'సాహితీ సప్తాహం'లో డా. కోయి కోటేశ్వరరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 6, ప్రభాతవార్త:** జ్ఞానపీఠమంత కవి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని సిటీ కళాశాల ఆంధ్రాచార్యులు, శాఖాధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన ఐదవ రోజు ఆచార్య ఇనాక్ 'సాహిత్య విమర్శనం'పై కోయికోటేశ్వరరావు కీలక ప్రసంగం చేశారు. ఆచార్య ఇనాక్ సాహిత్యం బహుముఖీన సాహిత్యం అని, ప్రతి ఒక్కరు ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలన్నారు. ఏ తెలుగు కవికి దక్కని అరుదైన గౌరవం ఆచార్య ఇనాక్‌కు దక్కడం గర్వకారణమని, ఆయన రచించిన ముని వాహనుడు, తలలేనినోడు రచనలు చరిత్రలో ఉన్నంతకాలం నిలిచి ఉంటాయన్నారు. ఆచార్య ఇనాక్‌ను సత్కరించడమంటే తెలుగు సాహిత్యాన్ని గౌరవించడమేనని అన్నారు. పద్మశ్రీ, మూర్తిదేవి, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవడంతో పాటు ఇంకా రచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విమలసాహితీ సమితి అధినేత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జల్ది విద్యాధరరావు, ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న సిటీ కళాశాల ఆంధ్రాచార్యులు, శాఖాధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, చిత్రంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, కళావిఎస్.జనార్దనమూర్తి, జల్ది విద్యాధరరావు

## విదేశీ ఉద్యోగాల పేరిట నకిలీ వీసాలు, తప్పుడు పత్రాలు తయారుచేసే సంస్థలపై జాగ్రత్త

### నిరుద్యోగులకు సిసిఎస్ డిసిపి శ్వేత హెచ్చరిక

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** అమెరికా సహ పలు విదేశాలో ఉన్నత ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడతామని భావించే నిరుద్యోగుల విషయంలో నగరానికి చెందిన పలు కన్సల్టెన్సీ సంస్థలు అనేక అక్రమాలకు పాల్పడుతున్నాయని, ఈ విషయంలో నిరుద్యోగులు మరింత జాగ్రత్తగా వుండాలని సిసిఎస్ డిసిపి (సిట్ అండ్ క్రైం) శ్వేత కోరారు. ఇప్పటికే అనేక మంది నిరుద్యోగులు కోట్లాది రూపాయలను పోగొట్టుకోవడంతో పాటు విలువైన తమ సమయాన్ని వృధా చేసుకున్నారని, ఈ తరహా ఘటనలపై అనేక కేసులను నమోదు చేసుకున్న సిటీ పోలీసులు పలువురు నిందితులను అరెస్టు చేశారని ఆమె తెలిపారు. ఈ మేరకు శనివారం డిసిపి శ్వేత ఒక ప్రకట న విడుదల చేశారు. నగరంలో పలు కన్సల్టన్సీలు నిరుద్యోగులను మోసం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. విదేశాల్లో జాబ్ వీసాలు ఇప్పిస్తామ ని, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మిస్తూ మంచి నైపుణ్యం కలిగిన యువకులను నియమించుకుంటున్న కన్సల్టన్సీలు నిరుద్యోగులను తెలివిగా మోసం చేస్తున్నాయని ఆమె తెలిపారు.

ఈ క్రమంలోనే నకిలీ జాబ్ ఆఫర్ లెటర్లతో పాటు స్కాలర్ షిప్ లెటర్లు, స్పాన్సర్‌షిప్ లెటర్లు తయారు చేసుకుంటూ నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయ లను దండుకుంటున్నాయని డిసిపి శ్వేత తెలిపారు. ఇందుకోసం డిజిటల్ అడ్వర్‌టైజ్‌మెంట్ ప్లాట్‌ఫార ంలను వాడుకుంటున్నాయని, విదేశాల్లో తమకు కార్యాలయాలు వున్నాయని నమ్మిస్తున్నాయని ఆమె వెల్లడించారు. ఇలాంటి ఓ గోల్‌మాల్ సంస్థ రియాన్ వీసాస్ అండ్ ఇమ్మిగ్రేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగం చేసిన మాదాసు కుమార్ ఉదంతాన్ని డిసిపి ఉదహరించారు. యుకె, మాల్టా, కెనడా దేశాలలో జాబ్ వీసాలు ఇప్పిస్తానని వంద మందిని నమ్మించి 7.60 కోట్ల రూపాయలను వసూలు చేసి, వారిని నిండా ముంచాడని తెలిపారు. వారికి నకిలీ పత్రాలు ఇచ్చి విదేశాలకు పం పాడని, వారు ఇవి నిజమని నమ్మి ఆయా దేశాలకు వెళ్లి తాము మోసపో యామని తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారని డిసిపి తెలిపారు. దీనిపై రియాస్ వీసాస్ సంస్థపై కేసు నమోదు చేసి మాదాసు కుమార్ సహా ఇతరులను అరెస్టు చే శామని ఆమె తెలిపారు. ఇలాంటిదే సోమాజిగూడ లో గల హెక్సన్ మైగ్రేషన్ కన్సల్టన్సీ, హిమాయత్‌నగర్‌లోని కెరీర్ సొల్యూషన్స్, రే సెవెన్ ఎడ్యుకేషన్ అండ్ ఇమిగ్రేషన్, హోస్ట్ స్టోన్ కెరీర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ వీసా హెల్ప్ ప్రైవేట్ లిమిటెడ్, సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలపైనా కేసులు న మోదు చేశామని, ఈ రెండు కంపెనీలు కూడా అనేక మందిని మోసం చేశాయని, వీటి ప్రతినిధులను కూడా అరెస్టు చేశామని ఆమె తెలిపారు. విదేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లాలనుకునే వారు అన్ని విషయాలను ముందుగానే తెలుసుకోవాలని, కన్సల్టన్సీలను గుడ్డిగా నమ్మవద్దని ఆమె కోరారు. కన్సల్టన్సీలు ఇచ్చే హామీలు, లేఖలు, జాబ్ లెటర్లు, వీసాలు ఇలా అన్నింటిని ఒకటికి పదిమార్లు పరిశీలన చేసుకున్నాకే డబ్బులు చెల్లించాలని, ఆయా దేశాలకు వెళ్లాలని ఆమె కోరారు.

## నేటి నుంచి గోల్కొండ బోనాలు జాతర

### ఆగస్టు 4 దాకా ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** నగరంలోని గోల్కొండ కోటలో గల ప్రసిద్ధ జగదాంబ అమ్మవారి బోనాల వేడుకలు ఆదివారం నుంచి మొదలుకానున్నాయి. ఈ సందర్భంగా గోల్కొండ పరిధిలో గల పలు మార్గాలలో ఆదివారం నుంచి వచ్చే ఆగస్టు నెల నాలుగవ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. గోల్కొండ కోటలో అమ్మవారి దేవాలయంలో మొదటి పూజ ఆదివారం జ రగనుండగా రెండవ పూజ ఈ నెల 11వ తేదీన, మూడవ పూజ ఈనె 14వ తేదీన, నాలుగవ పూజ ఇదే నెల 18వ తేదీన, ఐదవ పూజ ఇదే నెల 21వ తేదీన, ఆర వ పూజ ఈనెల 25వ తేదీన, ఏడవ పూజ ఈనెల 28వ తేదీన ఎనిమిదవ పూజ ఆగస్టు ఒకటవ తేదీన, తొమ్మిదవ పూజ ఆగస్టు నాలుగవ తేదీన జరగనున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాందేవ్‌గూడ నుంచి మక్కయ్ దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు, లంగర్ హౌజ్ నుంచి ఫతే దర్వాజ మీదుగా గోల్కొండ కో ట వరకు, షేక్‌పేట్ నాలా నుంచి బంజారా దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు గల మార్గాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు భక్తుల రద్దీ ఎక్కువగా వుంటాయని, ఈ నేపథ్యంలో ఆ సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమయంలో ఈ మార్గాలలో ప్రయాణించే సాధారణ వాహనదారులు వేరే మార్గాలను ఎంచుకోవాలని ఆయన కోరారు.

#### భక్తులు, సందర్శకుల కోసం పార్కింగ్ కేంద్రాలు

ఇదిలావుండగా గోల్కొండ కోటలో గల జగదాంబ అమ్మవారి బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులు, సందర్శకుల కోసం సిటీ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి వివరాలు ఇలావున్నాయి. రాందేవ్‌గూడ నుంచి మక్కయ్ దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎఓసి కేంద్రం (మిలటరీ గ్రౌండ్) వద్ద నిలపాల్సి వుంటుంది. లంగర్ హౌజ్ నుంచి ఫతే దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు వచ్చే భక్తులు తమ వాహనాలను రా ందేవ్‌గూడ వద్ద గల ఎఓసి కేంద్రం (మిలటరీ గ్రౌండ్) వద్ద నిలపాల్సి వుంటుంది.

ఈ మార్గంలో వచ్చే టూ, త్రి వీలర్లను అనుమతిస్తారు. షేక్‌పేట్ నాలా నుంచి బంజారా దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు భక్తులు తమ టూ వీలర్లను వాహనాలను ఇదే ప్రాంతంలోని గోల్ఫ్ కోర్టులో, త్రి, ఫోర్ వీలర్లను డెక్కన్ పార్క్‌లో నిల పాల్సి వుంటుంది. కాగా భక్తులతో పాటు వేడు కలు చూసేందుకు వచ్చే వారు తమ వాహనాలను పోలీసులు సూచించిన ప్రాంతాలలోనే నిలపాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ కోరారు. ఇష్టానుసారం వాహనాలను పార్కింగ్ చేసి వాహనదారులతో పాటు భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన కోరారు. ట్రాఫిక్‌కు సంబంధించి సమస్యలు తలెత్తితే 9010203626 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## నారాయణలో అధ్యాపకులుగా ఐఐటీయన్లు





**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** విద్యా రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులకి అనుగుణంగా రేపటితరం విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించేందుకు నారాయణ విద్యా సంస్థలు నడుంకట్టింది. విద్యార్థులకి అర్థవంతంగా విశ్లేషణాత్మకంగా బోధించే ఉపాధ్యాయులను, అధ్యాపకుల కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రఖ్యాత విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీల్లో బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ పూర్తి చేసిన 180 మంది ప్రతిభావంతులైన అభ్యర్థులను క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎంపిక చేసింది నారాయణ. నారాయణాస్ నవతరం పేరు మీద ప్రత్యేకంగా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను చేపట్టింది. విద్యార్థులను తమ లక్ష్యాల వైపు నడిపించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమైనది.

అలాగే ప్రతి అంశంపై విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక మరియు జీవితకాల అభ్యాసాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైంది. వివిధదశల్లో వివిధ ప్రక్రియల ద్వారా రేపటితరం అధ్యాపకులను తయారు చేయడం నారాయణలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతోంది. అన్ని ఎంట్రన్స్‌లలో అత్యంత కీలకమైన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు బయాలజీ సబ్జెక్టులకి సంబంధించిన 180కి పైగా ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులను నారాయణ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా నియమించుకుంది. ప్రతిభావంతులైన నవతరం అభ్యర్థులను ప్రోత్సహించేందుకు నారాయణ విద్యా సంస్థ చొరవ తీసుకుందని నారాయణ విద్యా సంస్థ సీఈవో పునీత్ కొత్తప పేర్కొన్నారు. వీరి కోసం ప్రత్యేకంగా ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్టు తెలిపారు. ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అభ్యర్థుల్లో సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు మరియు స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం పెంపొందిస్తాయి అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అలాగే నారాయణ విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విజన్‌కి ఈ కార్యక్రమం అద్దంపడుతోందన్నారు. రాబోయే కాలంలోని అవసరాలను ముందే గుర్తించి నేటి నుంచే వనరులను సమకూర్చుకోవడం నారాయణ ముందు చూపుకు నిదర్శనమన్నారు. మరో డైరక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు తప్పనిసరిగా కలిగి ఉండవలసిన ముఖ్య లక్షణాలను గురించి వివరించారు. నారాయణ పని వాతావరణంలో ఉండే వివిధ అంతర్భాగాలను గురించి తెలిపారు. అలాగే జైపూర్‌లోని కోచింగ్ సెంటర్‌ల చీఫ్ అకడమిక్ ఆఫీసర్ ఆశిష్ అరోరా మాట్లాడుతూ రాబోయే తరాలను విజయంవైపు నడిపించాల్సిన బాధ్యత సెలక్ట్ అయిన అభ్యర్థులపై ఉందన్నారు. చీఫ్ అకడమిక్ హెడ్ ప్రమీల మాట్లాడుతూ 180 మంది ట్రైనీలను నియమించుకున్నందుకు హెచ్‌ఆర్ బృందాన్ని అభినందించారు. అలాగే నారాయణ గ్రూప్ విజయాల గురించి ప్రసంగించారు. వేదవతి సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ మరియు సైకాలజీ గురించి ప్రసంగించారు. హెచ్‌ఆర్ విభాగాధిపతి రమేష్ హెచ్‌ఆర్ విధానాలపై విలువైన సమాచారాన్ని పంచుకున్నారు. రాబోయే 90 రోజుల్లో ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులను తరగతి గది శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వబోతున్నట్టు ఈ ట్రైనింగ్‌లో నారాయణ రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లకు అనుగుణంగా బోధన, మైక్రోషెడ్యూల్ రూపకల్పన, స్టడీ మెటీరియల్ తయారు చేయడం, ప్రశ్నాపత్రాల రూపకల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు సమర్థవంతమైన శిక్షణ అందించే అధ్యాపకుడిగా మార్చడమే నారాయణ విద్యా సంస్థల ధ్యేయమన్నారు. అనంతరం నారాయణ బ్రాంచీల్లో క్లాస్‌రూమ్ శిక్షణపై అవగాహన కల్పించడానికి 6 నెలలపాటు బ్రాంచీలకు పంపుతామని తెలిపారు. ఇది నారాయణలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుద్యోగుల డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డి చర్చించాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** నిరుద్యోగ డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిమాండ్ల పరిష్కారానికి నిరుద్యగులు చేస్తున్న ఉద్యమాన్ని వక్రీకరించి ఎదురుదాడి దిగడం సమంజసం కాదన్నారు. ప్రజాసమస్యలపై ఉద్యమం చేసే హక్కు ప్రతిరాజకీయ పార్టీకి, ప్రజాసంఘానికి ఉందని, రాజకీయ పార్టీలు -ప్రజాసంఘాలు ప్రజలన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాడికి ఉన్నాయని తప్పా ప్రభుత్వానికి బాకా కట్టడానికి కాదన్నారు. ముఖ్యంగా గ్రూప్1 సర్వీస్ కింద 503 పోస్టులను ప్రకటించారని కానీ డైరెక్ట్ రిక్రూట్‌కోటా పోస్టులు కరెక్ట్‌గా లెక్కిస్తే 1600వరకు పోస్టులు ఉంటాయన్నారు. అలాగే గ్రూప్2లో 2200లకుపైగా పోస్టులకు ఖాళీగా ఉంటే కేవలం 783 పోస్టులనే భర్తీచేస్తున్నట్లు ప్రకటించారన్నారు. అలాగే గ్రూప్3లో 3వేలకు పైగా ఖాళీలు ఉంటే 1389 ప్రకటించారన్నారు. అంతేకాకుండా గ్రూప్4లో 25వేలకు పైగా ఉన్న ఖాళీలల్లో కేవలం 8500 పోస్టులను ప్రకటించారన్నారు. అలాగే పిఆర్‌సి రిపోర్టు ప్రకారం టీచర్‌పోస్టులు 25వేల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కావున నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లు న్యాయమైనవని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులు, నిరుద్యోగులతో చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, అంజి, గొరిగె మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ, రేగుల మధుసూధన్ రావు, అనంతయ్య, రాజేందర్, సతీష్‌కుమార్, బలరామ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుంది

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం శుభసూచకం అన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చ జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఇరు రాష్ట్రాల్లో సిఎంలు మాట్లాడుతుంటే దీనికి రాజకీయంగా ఉపయోగించుకుని బురద జల్లాలని బిఆర్ఎస్ చూస్తున్నారన్నారు. కెసిఆర్, ఆయన పరివారానికి మనసున పట్టడం లేదన్నారు. కెసిఆర్, జగన్ పదేళ్ల స్వార్థ రాజకీయాలు కోసం సమస్యల పరిష్కారం కోసం చర్చ చేయలేదన్నారు. సిఎంగా కెసిఆర్‌గా ఉన్నప్పుడే ఏడు మండలాలు ఆంధ్రలో కలిపారు కదా అన్నారు. హంతకులే సంతాపం తెలిపినట్లు చేస్తున్నారన్నారు. పార్టీలు వేరు, ప్రభుత్వాలు వేరు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేస్తుందన్నారు. ఇరు రాష్ట్రాల సిఎంల భేటిని వివాదం చేయాలని చూస్తున్నారన్నారు.

## విద్యుత్ కోసం రూ.60 వేల కోట్ల పెట్టుబడి

### థర్మల్ విద్యుత్ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ వెల్లడి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగంలోని థర్మల్ పవర్ కంపెనీ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ విద్యుత్ కోసం దాదాపు 50 నుండి 60 వేల కోట్ల రూపాయల వరకూ పెట్టుబడి పెట్ట నుంది. ఇందులో సోలార్ పవర్ నిమిత్తం 20 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు నిర్ణయించింది. ఈ మొత్తాన్ని వచ్చే ఆరేళ్లలో అంటే 2030 సంవత్సరం నాటికి పెట్టుబడి పెట్టనుంది. ఈ మొత్తంతో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ 4 వేల మెగావాట్ల సోలర్ కెపాసిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఈ మేరకు ఒక ప్రకటనలో వెల్లడించింది. మొత్తంగా థర్మల్, పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, సోలార్ కరెంటు ఉత్పత్తికి 2030 నాటికి 50 వేల కోట్ల రూపాయల నుండి 60 వేల కోట్ల రూపాయల వరకూ నిధులు వ్యయం చేయనుంది. థర్మల్, గ్రీన్ ఎనర్జీ కెపాసిటీని అదనంగా 10 వేల మెగావాట్లు పెంచుకోవాలని ఆలోచన చేస్తోంది.

7-7pg10.qxd:7-7pg10.qxd 01/01/01 6:41 AM Page 1



# టి20లో జింబాబ్వే విజయం




## 13 పరుగుల తేడాతో తొలి మ్యాచ్ కైవసం
## స్వల్ప ఛేదనలో టీమిండియా ఘోర విఫలం

**న్యూ ఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన తొలి టీ 20 సిరీస్‌లో టీమిండియా ఘోరంగా విఫలమైంది. జింబాబ్వే నిర్దేశించిన స్వల్ప 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో భారత యువ టీమ్ చేతులెత్తేసింది. శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన వారంతా అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. దీంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 13 పరుగుల తేడాతో టీమిండియాపై ఘన విజయం సాధించింది. టీ 20, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో తొలి మ్యాచ్ శనివారం ప్రారంభమైంది. బౌలింగ్‌లో జింబాబ్వేను కట్టడి చేసినా, బ్యాటింగ్‌లో మాత్రం టీమిండియా వైఫల్యం చెందింది. యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ 4/13తో కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయగా, అతిథ్య జింబాబ్వే జట్టు 115 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత 116 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియా కెప్టెన్ శుభమన్ గిల్ 29 బంతుల్లో 31 పరుగులు, 5 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత వరుసగా అందరూ పేలవ ప్రదర్శనతో విఫలమయ్యారు. అభిషేక్ శర్మ 4 బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయకుండా తొలుత ఔటయ్యాడు. ఇక రుతురాజ్ గైక్వాడ్ 9 బంతుల్లో 7 పరుగులు, రియాన్ పరాగ్ 3 బంతుల్లో 2 పరుగులు, రింకూ సింగ్ 2 బంతుల్లోనే ఒక్క పరుగు కూడా చేయలేకపోయాడు. అలాగే జురెల్ 14 బంతుల్లో 6 పరుగులు, రవి బిష్ణోయ్ 8 బంతుల్లో 9 పరుగులు, అవేష్ ఖాన్ 12 బంతుల్లో 16 పరుగులు, ముఖేష్ కుమార్ 3బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయలేదు. ఖలీల్ అహ్మద్ కూడా అదే దారిలో 1 బంతికి ఔటయ్యాడు. చివర్లో వాషింగ్టన్ సుందర్ 27 పరుగులతో రాణించడంతో నిర్ణీత 19.5 ఓవర్లలో జింబాబ్వే బౌలర్లలో సికిందర్ రాజా, బెండాయ్ చటారా తలో 3 వికెట్లు పడగొట్టగా, బ్రియాన్ బెన్నెట్, వెల్లింగ్‌టన్ తలో ఒక వికెట్ తీశారు. కాగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అతిథ్య జింబాబ్వే 90 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆదిలోనే ముఖేశ్ కుమార్ షాకిచ్చాడు. ఓపెనర్ ఇన్నోసెంట్ కియాను ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికాడు. రెండో ఓవర్ నుంచే తడబడిన జింబాబ్వే టాపార్డర్‌ను బిష్ణోయ్ డగౌట్ పంపి ఒత్తిడిలో నెట్టాడు. ఇక వాషింగ్టన్ సుందర్ 2/11 సైతం ఓ దెబ్బ వేయడంతో జింబాబ్వే ప్రధాన ఆటగాళ్లంతా చేతులెత్తేశారు. 23 పరుగులు చేసిన డియాన్ మైర్స్ సుందర్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔట్ కాగా, ఆ తర్వాత బంతికే మసక్జా స్టంపౌటయ్యాడు. జింబాబ్వే వరస క్రమంలో రెండు వికెట్లు కోల్పోయింది. 12వ ఓవర్ వేసిన ఆవేష్ ఖాన్ బౌలింగ్‌లో ఐదో బంతికి సికిందర్ రాజా ఔట్ కాగా, 6వ బంతికి క్యాంప్‌బెల్ రనౌటయ్యాడు. 21 పరుగులు చేసిన మాధవరే రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. క్రీజులోకి మైర్స్ వచ్చిన 10 ఓవర్లు ముగిసే సరికి జింబాబ్వే 3 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. 40 పరుగుల వద్ద జింబాబ్వే రెండో వికెట్ పడిపోయింది. 13 ఓవర్లు ముగిసే సరికి జింబాబ్వే 5 వికెట్లు నష్టానికి 77 పరుగులు చేసింది. ఒక దశలో 90 పరుగులకే ఆలౌట్ అయ్యేలా నిలిచిన జట్టును క్లైవ్ మదండే 29 పరుగులతో నాటౌట్‌గా ఆదుకున్నాడు. ఆఖరివరకు మెరుపు బ్యాటింగ్‌తో జింబాబ్వేకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. దీంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది.




## సెలక్టర్లకు కనిపించని స్టార్ మిస్సింగ్స్

**న్యూ ఢిల్లీ:** టీమిండియాలోని పలువురు స్టార్ ప్లేయర్లను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్టర్లు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024, టీమిండియాకు కొందరు కీలక ఆటగాళ్లను సెలక్టర్లు పక్కనపెట్టారు. ఆ తర్వాత శనివారం నుండి ప్రారంభమైన జింబాబ్వే టూర్‌కు భారత జట్టులోని చాలా మంది స్టార్లను క్రికెట్‌కు దూరం పెట్టారు. తదుపరి ఈ ఆటగాళ్లకు ఇక టీ 20 సిరీస్‌ల్లోనూ ఛాన్స్ ఉంటుందా లేదా అనేది అనుమానమే అవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత టీ 20 సిరీస్‌లో భారత జట్టుకు తిరిగి వచ్చే అవకాశాలు అతి తక్కువగా ఉన్న 5 గురు ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి. భారత జట్టు అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ కెఎల్ రాహుల్ దేశం కోసం మూడు ఫార్మాట్లలో రెగ్యులర్ భాగమయ్యాడు. అయితే టీ 20 వరల్డ్‌కప్‌జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ప్రపంచ కప్‌తో పాటు, జింబాబ్వే పర్యటనకు కూడా రాహుల్‌ను ఎంపిక చేయ లేదు. సెలక్టర్లు నిరంతరం నిర్లక్ష్యం చేయడంతో ఇక అతడు భారత జట్టు కోసం టీ 20 సిరీస్‌లు ఆడటం కష్టమేనని అంచనా వేస్తున్నారు. టీమిండియాకు నమ్మకమైన మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ శ్రేయస్ అయ్యర్ కొన్ని నెలలుగా భారత జట్టుకు దూరమయ్యాడు. అయ్యర్ టీ 20 ప్రపంచ కప్ జట్టులో పోటీదారుగా పరిగణించినా అతనిని ఎంపిక చేయలేదు. అయ్యర్ టీ 20 ఫార్మాట్లలోకి పునరాగమనంపై ఆశలు బాగా తగ్గాయి. కాగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ చాలా ఏళ్లుగా భారత జట్టుకు దూరంగా ఉంటున్నారు. అతను చివరి సారిగా 2015లో జింబాబ్వే పర్యటనలో టీ 20 అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అయితే అప్పటి నుండి అతడు టీమిండియాలోకి తిరిగి తీసుకోలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2024లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో ఆడిన సందీప్ అందులో మంచి ప్రదర్శన చేశాడు. ఆ తర్వాత టీ 20 వరల్డ్ కప్‌లో స్థానం దొరుకుతుందని ఆశించినా అది నెరవేర లేదు. తదుపరి జింబాబ్వే టూరుకు అయినా ఎంపిక చేస్తారని భావించినా అది జరగలేదు. ఇక భారత్ టీ 20 సిరీస్‌ల్లోకి సందీప్ తిరిగిసస్థానం ఆశ కనుచూపు మేర కనిపించడం లేదు. ఇక భారత మిస్టరీ స్పిన్నర్, రైట్ హ్యాండ్ బౌలర్, ఆల్ రౌండర్ వరుణ చక్రవర్తి కూడా చాలా కాలంగా భారత జట్టుకు దూరంగా ఉంటున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిరంతరం బంతితో మ్యాజిక్‌ను ప్రదర్శించిన వరుణ్, ప్రపంచ కప్‌లోనూ పక్కనపెట్టారు. జింబాబ్వే టూరుకు కూడా ఎంపిక చేయలేదు. ఈ పరిస్థితుల్లో అతను టీ 20 సిరీస్‌ల్లో భారత్‌కు ఆడే అవకాశం కనిపించడం లేదు. ఇక గత కొంత కాలంగా ఇషాన్ కిషన్‌కు భారత జట్టులో చోటు దక్కడం లేదు టీ 20 వరల్డ్ కప్‌కు కూడా ఎంపిక కాలేదు. ఇషాన్ ప్రతిభ చూపుంటే కనీసం జింబాబ్వేతో టీ 20 సిరీస్‌లో ఆడతాడని అంచనా వేసినా సెలక్టర్లు అతడిని పట్టించుకోలేదు. సెలక్టర్లు పక్కన పెట్టడంతో ఇషాన్ తిరిగి టీ 20 ఫార్మాట్ లోకి వచ్చే అవకాశాలు అరుదుగా ఉన్నాయని భావిస్తున్నారు.

## వింబుల్డన్‌లో ఎట్టకేలకు ప్రిక్వార్టర్స్‌కు అల్కరాజ్

**న్యూ ఢిల్లీ:** డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఓటమి అంచుల నుండి గట్టెక్కి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు. లండన్‌లో జరుగుతున్న పురుషుల సింగిల్స్ మూడో రౌండ్ దాటేందుకు ప్రస్తుత ఫ్రెంచ్ ఓపెన్ ఛాంప్ అష్టకష్టాలు పడ్డాడు. ఐదు సెట్ల పాటు సాగిన సుదీర్ఘ పోరాటంలో ఎట్టకేలకు కార్లోస్ అల్కరాజ్ 5-7, 6-2, 4-6,7-6 (7/2), 6-2తో అమెరికాకు చెందిన ఫ్రాన్సెస్ టియాఫర్ పై చెమటోడ్చి గెలిచాడు. ఈ మ్యాచ్‌లో 29వ సీడ్ టియాఫర్ స్పెయిన్ స్టార్‌కు చుక్కలు చూపించాడు. దాదాపు ఓడించినంత పని చేశాడు. అల్కరాజ్ 1-2 సెట్లతో వెనుకబడిన దశలో నాలుగో సెట్ హోరాహోరీగా సాగింది. స్కోరు 6-6 వద్ద సమయం కాగా, ట్రైబేక్ నిర్వహించారు. ఇందులో పుంజుకున్న అతడు తర్వాత ఆఖరి ఐదో సెట్‌ను సులువగా గెలుచుకుని ఊపిరి పీల్చుకున్నాడు.

# యూరో కప్ నుండి పోర్చుగల్ ఔట్



**న్యూ ఢిల్లీ:** యూరో కప్-2024 ఫుట్‌బాల్ టోర్నీలో మాజీ ఛాంపియన్, పోర్చుగల్‌కు చేదు అనుభవం ఎదురైంది. కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ చేతిలో ఓటమిపాలయింది. తద్వారా రిక్తహస్తాలతో టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. ఈ క్రమంలో ప్రతిష్టాత్మక యూరో కప్ టోర్నీలో పోర్చుగల్ లెజెండరీ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రోనాల్డో శకం ముగిసినట్లయింది. కాగా జర్మనీ వేదికగా జరుగుతున్న యూరో కప్-2024 ఎడిషన్‌లో స్లోవేనియాను ఓడించి క్వార్టర్స్‌లో అడుగుపెట్టిన పోర్చుగల్ తాజాగా ఫ్రాన్స్‌తో తలపడింది. 120 నిముషాల పాటు సాగిన ఈ కీలక మ్యాచ్‌లో పోర్చుగల్, ఫ్రాన్స్ జట్లు ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి.

ఈ నేపథ్యంలో పెనాల్టి షూటౌట్‌లో బాగంగా ఫ్రాన్స్ 5-3తో పోర్చుగల్‌పై పై చేయి సాధించింది. ఈ క్రమంలో కెలియన్ ఎంబాపే బృందం సెమీస్‌కు దూసుకెళ్లింది. మరోవైపు భారీ అంచనాలతో టోర్నీలో అడుగుపెట్టిన పోర్చుగల్ ఇంటిబాట పట్టింది. కాగా 39 ఏళ్ల రోనాల్డోకు జాతీయ జట్టు తరపున ఇదే చివరి మ్యాచ్ కానుంది. ఇందుకు సంబంధించి ఈ పోర్చుగల్ ఆటగాడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చాడు. ఇక ఆరోసారి యూరో కప్‌లో భాగమ ఐన రోనాల్డో ఈ టోర్నీలో రికార్డు స్థాయిలో 14 గోల్స్ సాధించాడు. అయితే ఈ సారి మాత్రం షూటౌట్‌లో మినహా గోల్స్ స్కోర్ చేయలేకపోయాడు. ఇక అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలో క్రిస్టియానో రోనాల్డ్ అత్యదిక గోల్ఫ్ వీరుడిగా కొనసాగుతున్నాడు. పోర్చుగల్ తరపున అతడు 130 గోల్స్ కొట్లాడు. మరోవైపు అర్జెంటీనా దిగ్గజం లియోనల్ మెస్సీ108 గోల్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మెస్సీ ఖాతాలో వరల్డ్ కప్ ఉండగా, రోనాల్డోకు మాత్రం ఆ లోటు అలాగే ఉండిపోయింది. కాగా యూరో కప్-2024లో ఫ్రాన్స్ సెమీ ఫైనల్లో స్పెయిన్‌తో తలపడనుంది.

## సూపర్ బెట్ క్లాసిక్‌లో ప్రజ్ఞానంద ఓటమి




**న్యూ ఢిల్లీ:** సూపర్ బెట్ క్లాసిక్ కాంపిటేషన్‌లో ప్రపంచ నెంబరు 2 చెస్ ప్లేయర్ ఫాబియానో కరువానా గెలుపొందాడు. రోమానియాలో శనివారం జరిగిన ఈ కాంపిటేషన్‌లో కరువానా ఆఖరి రోజు ప్లేఆఫ్స్‌లో 3-0 తేడాతో నెగ్గాడు. అయితే ఆఖరి రౌండ్ తర్వాత కరువానా, అలీరెజా, ఆర్ ప్రజ్ఞానంద, డీ గుకేశ్ ఈ నలుగురు ఆటగాళ్లు 5 పాయింట్లతో టాప్‌లో ఉన్నారు. దీంతో ఫలితం కోసం టై బ్రేకర్ ఆడాల్సి వచ్చింది. రౌండ్ రాబిన్ పద్దతిలో కరువానా 3 ర్యాపిడ్ గేమ్‌లు నెగ్గి ఛాంపియన్‌గా నిలిచి 68500 డాలర్ల (57,18,177రూపాయలు) ప్రైజ్‌మనీ దక్కించుకున్నాడు.

# టెక్కీలు జాబ్స్ కోల్పోవడానికి ఏఐ కారణం కాదు!

## ఇన్ఫోసిస్ చైర్మన్

**ముంబై, జులై 6:** చాలా కాలంగా దేశీయ ఐటి రంగంలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. దీనికి అసలు కారణం ఏఐ వినియోగం పెరుగుదలే కారణంగానే ప్రచారం జరుగుతోంది. మరోపక్క టెక్ కంపెనీలు సైలెంట్‌గా ఉద్యోగులను తొలగించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం ఐటి పరిశ్రమలో పెద్ద గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. వాస్తవానికి అందరిలో ఉన్న భయంతో ఏఐ సాంకేతికత కారణంగా అనేక మంది టెక్కీలు ఉద్యోగాలను కోల్పోతారని భావిస్తున్నారు. అయితే ఐటి రంగంలో ఉద్యోగుల సంఖ్య తగ్గడానికి వాస్తవంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణం కాదని ఇన్ఫోసిస్ చైర్మన్ నందర్ నీలేకని అన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎకనామిక్ రీసెర్చ్ అండ్ ఇన్ఫోసిస్ చైర్మన్‌గా పనిచేస్తున్న నందన్ నీలేకని ఈ విషయంపై స్పందించారు. టెక్కీలు ఉద్యోగాలు కోల్పోవడానికి ఏఐ ఒక్కటే కారణం కాదని అన్నారు. ఐటి రంగంలో ఉద్యోగ అవకాశాల తగ్గింపుకు ప్రధాన కారణం గత కొన్నిసంవత్సరాలుగా కార్పొరేట్ కంపెనీల విచక్షణ వ్యయం తగ్గుముఖం పట్టిందన్నారు. దీనికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకిఎలాంటి సంబంధం లేదని నీలేకని స్పష్టం చేసింది. అయితే కొత్త టెక్నాలజీ వల్ల ఉద్యోగ నష్టాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొన్ని ఉద్యోగాలు పోతాయని, దీర్ఘకాలంలో చూస్తే అవి కొత్త ఉద్యోగాల సృష్టికి దారి తీస్తుందని అన్నారు. అయితే ప్రస్తుతం ఏఐపై ఉన్న కొన్ని అనుమానాలు నిజమేనని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన మార్గంలో సేవలు అందించవచ్చని తెలిపారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో దేశం చాలా లాభపడిందని పేర్కొన్న నందన్ నీలేకని ఆధార్, యుపిఐ మన జీవన విధానాన్ని మార్చాయన్నారు. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా సానుకూల మార్పులు తీసుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మైక్రోసాఫ్ట్‌లో మరోసారి లేఆఫ్స్..


**ముంబై, జులై 6:** దాదాపు మూడేళ్లుగా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే దిగ్గజ సంస్థలు కూడా ఎప్పుడు లేఆఫ్స్ ప్రకటిస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఒక్కసారితో సరిపెట్టకుండా పలు రౌండ్స్‌లో ఉద్యోగాల కోతను నిర్వహిస్తున్నాయి. తాజాగా ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ మైక్రోసాఫ్ట్ సిబ్బందికి బ్యాడ్ న్యూస్ చెప్పింది. తన వర్క్‌ఫోర్స్‌ను క్రమబద్ధీకరించడానికి కొనసాగుతున్న ప్రయత్నంలో భాగంగా మైక్రోసాఫ్ట్ మరో రౌండ్ తొలగింపులను ప్రారంభించింది. బాధిత ఉద్యోగుల కచ్చితమైన సంఖ్య తెలియనప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని వివిధ టీమ్స్ ప్రభావితం అయినట్లు తెలుస్తోంది. తొలగించబడిన వారు లింక్డ్ఇన్‌లో పోస్టులు పెడుతున్నట్లు నివేదించింది. శ్రామిక శక్తి సర్దుబాట్లు అనేవి వ్యాపార నిర్వహణలో అవసరమైన, క్రమమైన భాగమని మైక్రోసాఫ్ట్ ప్రతినిధి వివరించారు. ఉద్యోగుల తొలగింపులు ఉన్నప్పటికీ, కంపెనీ భవిష్యత్ వృద్ధితో పాటు కస్టమర్‌లు, భాగస్వాములకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తామని తెలిపారు. అందుకు అనుగుణంగా అవసరమైన చోట్ల పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ యేడాది పలు రౌండ్ల లేఆఫ్స్ ప్రకటించింది. జనవరిలో తన గేమింగ్ విభాగం నుంచి దాదాపు 2వేల మందికి ఉద్వాసన పలికింది. గత నెలలో అజూర్ క్లౌడ్ యూనిట్, హోలోలెన్స్ మిక్స్డ్- రియాలిటీ టీమ్‌తో సహా వివిధ విభాగాలలో సుమారు వెయ్యి ఉద్యోగాల్లో కోత విధించింది. కంపెనీ చరిత్రలో అతిపెద్ద కొనుగోలు అయిన యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను 69 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసిన అనంతరం ఈ తొలగింపులు జరిగినట్లు తెలుస్తోంది.




## వాణిజ్యం

**ముంబై, జులై 6:** దేశంలోని బ్యాంకింగ్ రంగాన్ని రిజర్వ్ బ్యాంకు కనిపెట్టుకుని ఉంటుంది. ఎందుకంటే బ్యాంకింగ్ రంగం నేరుగా ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ క్రమంలో నిబంధనలు పాటించని కంపెనీలపై కఠినంగా వ్యవహరించిన తీరు మనం ఎల్లప్పుడూ గమనిస్తూనే ఉన్నాం. వివరాల్లోకి వెళితే, తాజాగా ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పెనాల్టీ విధిస్తున్నట్లు ప్రకటించింది.

## పిఎన్‌బికి ఆర్‌బిఐ పెనాల్టీ..




నిబంధనలు పాటించనందుకు గాను రూ1.31 కోట్ల భారీ జరిమానాను విధించింది. రాయితీలు, రీఫండ్‌లు, రీయింబర్స్‌మెంట్‌ల ద్వారా ప్రభుత్వం నుంచి స్వీకరించదగిన మొత్తాలకు వ్యతిరేకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్‌లకు బ్యాంకు వర్కింగ్ కేపిటల్ డిమాండ్ రుణాలను మంజూరు చేసినందుకు గాను పెనాల్టీ విధించబడిందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. అంతేకాకుండా కొన్ని ఖాతాల్లో వ్యాపార సంబంధాల సమయంలో పొందిన కస్టమర్ల గుర్తింపు, వారి చిరునామాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంలో కూడా ప్రభుత్వ బ్యాంకు విఫలమైందని రిజర్వ్ బ్యాంకు తన ప్రకటనలో స్పష్టంచేసింది. సెంట్రల్ బ్యాంకు ఆర్‌బిఐ మార్చి 31, 2022 నాటికిబ్యాంకు ఆర్థికస్థితికి సంబంధించిన పర్యవేక్షక మూల్యాంకనం కోసం చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ క్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆర్‌బిఐ ఆదేశాలను, దానికి సంబంధించిన సంబంధిత కరస్పాండెన్స్‌లను పాటించడం లేదని పర్యవేక్షక నిర్ధారణల ఆధారంగా నోటీసు పంపబడింది.

**ముంబై, జులై 6:** బలహీనమైన బేస్ డిమాండ్, ద్రవ్యోల్బణం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ వ్యవసాయ-ఉత్పత్తి వృద్ధి కారణంగా ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్‌ఎంసిజి) స్టాక్‌లు 2024లో ఇప్పటి వరకు రాణించలేదు. గ్రామీణ డిమాండ్‌లో పునరుద్ధరణ, వాల్యూమ్, మార్జిన్ ప్రింట్‌లో కనిపించే గ్రీన్ షూట్‌లతో ఎఫ్‌ఎంసిజి రంగం ఇప్పుడు క్రమంగా పుంజుకునే మార్గం

## ఎఫ్‌ఎంసిజి సంస్థలపై నిపుణుల సలహాలు..


లో ఉందని డి-స్ట్రీట్ నిపుణులు, బ్రోకరేజీలు అంచనా వేస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో చాలా కంపెనీలకు వినియోగదారు ప్రధాన వస్తువుల వృద్ధిపథం మెరుగుపడిందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. 'అధిక అమ్మకాలు, రాబడి పెరుగుదల డిఫెన్సివ్ స్టాక్‌లకు కొనుగోలు అవకాశాలను పెంచుతాయి. ఇది బద్దలుకొట్టే అంచన ఉన్నాయి. నిపుణులు సానుకూల దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా ఎఫ్‌ఎంసిజి రంగం భవిష్యత్తు వృద్ధికి అవకాశం ఉంది' అని చెప్పారు. స్టాక్‌ల స్వల్పకాలిక కదలికలను అంచనా వేయడం కష్టంగా ఉన్నప్పటికీ, ఎఫ్‌ఎంసిజి ప్యాక్, మొత్తంగా, మధ్యస్థం నుంచి దీర్ఘకాలిక ప్రాతిపదికన ట్రాక్షన్‌ను పొందే అవకాశం కనిపిస్తోంది. సాధారణ రుతుపవనాల అంచనాలు గ్రామీణ డిమాండ్‌కు సహాయపడతాయి. ఇది రంగానికి వెన్నెముకగా ఉంటుంది అని నిపుణులు అన్నారు. దేశీయ మార్కెట్లలో తయారు చేసిన లేదా దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలపై ఆధారపడిన రంగానికి వస్తువుల ధరలపై ద్రవ్యోల్బణం చూపిందని వివరించారు. గత మూడు నెలల్లో, ద్రవ్యోల్బణం తగ్గుదలతో గృహ, వ్యక్తిగత సంరక్షణ కేటగిరీలు, ఎంపిక చేసిన ఆహారం, పానీయాల కేటగిరీలు, ఎంపిక చేసిన ఆహారం, పానీయాల కేటగిరీలలో ఎఫ్‌ఎంసిజి సీనియర్ తెలిపారు.



**ముంబై, జులై 6:** కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అతి త్వరలో ఈ ఆర్థిక యేడాదికిగాను పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు నిబంధనలు మారుస్తూ ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రావిడెండ్ ఫండ్ నుంచి ఎన్‌పిఎస్ వరకు కీలక రూల్స్ ఛేంజ్ చేసింది. కాగా ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్‌పై తాజాగా దృష్టిపెడుతున్నట్లు ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. దశాబ్దం పాటు స్తబ్దుగా ఉన్న చేసింది. సామాజిక భద్రత కోడ్ 2020 ప్రకారం లక్షలాది మంది అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫారమ్, వ్యవసాయ కార్మికులను ప్రావిడెంట్ ఫండ్ కిందకు చేర్చాలని కార్మికసంఘాలు పిలుపునిచ్చాయి. ఈ ప్రయత్నంలో భాగంగా రాబోయే బడ్జెట్‌లో

## ప్రావిడెండ్ ఫండ్‌లో కీలక మార్పులు..

ప్రావిడెండ్ పరిమితిని పెంచేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 15 వేలుగా ఉన్న ఈ లిమిట్‌ను 25వేలకు పెంచవచ్చని కూడా నివేదికలు వెలువడుతున్నాయి. ఈ సవరణతో సామాజిక భద్రత పథకం పరిధిని విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం చివరిగా 2014లో ఉద్యోగుల భవిష్యనిధి కింద విరాళాల పరిమితిని సవరించింది. 1 సెప్టెంబర్, 2015 నుంచి పిఎఫ్ మొత్తాన్ని 6వేల500 నుంచి 15వేలకి పెంచింది. కాగా ఇప్పటివరకు దాదాపు 9 సార్లు ఈవిధంగా లిమిట్‌కి మార్పులు సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలమ్మను గత నెలలో కలిసిన తర్వాత 10కేంద్ర కార్మిక సంఘాలు ప్రకటన విడుదల చేశాయి.




**న్యూఢిల్లీ, జులై 6:** 2024లో ఇప్పటికే రెండు త్రైమాసికాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో క్రెడిట్ కార్డుల చెల్లింపు విషంలో జులై 1 నుంచి కీలక నిబంధనలు అమల్లోకి వచ్చాయి. జులై 1 నుంచి హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్‌బ్యాంకు

## క్రెడిట్ కార్డుల ఖాతాదారులకు అలర్ట్..

వంటి ప్రధాన బ్యాంకుల క్రెడిట్ కార్డులు ఉన్న కస్టమర్‌లు ఇకపై తమ క్రెడిట్ కార్డ్ బిల్లులను సెటిల్ చేయడానికి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఉపయోగించలేరు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌తో ఈ యాప్‌ల అనుసంధానం లేకపోవడం వల్ల ఆర్‌బిఐ ఈ తాజా నియమాలను అమల్లోకి తీసుకొచ్చింది. కస్టమర్‌లు తమ క్రెడిట్‌కార్డుబిల్లు చెల్లింపులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లేదా నేరుగా బ్యాంకులు సొంత ప్లాట్ ఫారమ్‌ల ద్వారా చేయాల్సి ఉంటుంది. ఇది భారతదేశంలో ప్రాసెస్ చేసిన క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. క్రెడ్, ఫోన్‌పే, బిల్‌డెస్క్ వంటి ఫిన్‌టెక్ వ్యాపారాలు ఈ నిర్ణయంగా గణనీయంగా పడిపోయే అవకాశంఉందని నిపుణులు చెబుతున్నారు. 20 మిలియన్ క్రెడిట్ కార్డులను కలిగి ఉన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, 14 మిలియన్లను కలిగిఉన్న యాక్సిస్ బ్యాంకు ఇంకా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌ని ప్రారంభించలేదు. అందువల్ల క్రెడ్, ఫోన్ పే వంటి నాన్-కంప్లైంట్ రుణదాతలు ఇకపై వారికి లేదా ఏదైనా ఇతర బిబిపిఎస్ సభ్యుల ప్లాట్‌ఫారమ్‌కు కార్డు బకాయిలను నిర్వహించడానికి అనుమతి ఉండదు. లావాదేవీ వాల్యూమ్‌లలో గణనీయమైన క్షీణత గురించి ఫిన్‌టెక్‌లు ఆందోళన చెందుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లకు వారి నెల వారీ బిల్లులను చెల్లించడానికి మూడు ఎంపికలు ఉన్నాయి. ఆటో-డెబిట్‌చ నెట్‌బ్యాంకింగ్, థర్డ్ పార్టీ అప్లికేషన్లు, థర్డ్ పార్టీ దరఖాస్తు ప్రక్రియ జూన్ 30న ముగుస్తుంది. ఈ సమయంలో మొదటి రెండు ఆపరేషన్ మోడ్‌లు కొనసాగుతాయి. బిబిపిఎస్ వెబ్‌సైట్ ప్రకారం కేటగిరీ క్రెడిట్ కార్డు కింద భారత్ బిల్ చెల్లింపులపై ప్రత్యక్షంగా ఉన్న బ్యాంకులుగా ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, కెనరాబ్యాంకు, ఫెడరల్‌బ్యాంకు, ఐసిఐసిఐ, ఐడిబిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, సరస్వత్ బ్యాంకు ప్రారంభించలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14